నిఖార్సయిన వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

బుధవారం 02-10-2024 పేజీలు : 10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 155 రూ॥ 6.00


# హైడ్రాను ఆపితే హైదరాబాద్‌కు అదోగతే!

ఎక్స్‌క్లూజివ్ exclusive






చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888







## సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం భవిష్యత్తుకు ఆశాకిరణం

- ఇప్పుడు అడ్డుకుంటే భవిష్యత్తు తరాలకు తీరని ద్రోహం.
- భవిష్యత్తులో మంచి గాలి రాదు.
- మంచినీటి గండం తొలగిపోదు.
- పర్యావరణం ప్రమాదకరంగా మారుతుంది.
- పొల్యూషన్‌కు సొల్యూషన్ లేకుండా పోతుంది.
- హైదరాబాద్ అంటేనే భయపడాల్సి వస్తుంది.
- ఒకప్పుడు హైదరాబాద్ లో సొంత ఇల్లు సోషల్ స్టేటస్.
- ఇప్పుడు పొల్యూషన్‌కు కేరాఫ్ అడ్రస్.
- ఎండాకాలంలో గొంతు తడవదు.
- వానాకాలం వరదలోస్తే చుట్టూ నీరున్నా మంచి నీటి చుక్క అందదు.
- కాలమేదైనా హైదరాబాద్ లో ఎల్లకాలం కష్టకాలమే!
- అందుకే సీఎం రేవంత్ హైడ్రా తెచ్చింది.
- హైడ్రాను అడ్డుకుంటే అందరికీ నష్టమే!
- అక్రమమని తెలిసినా కొనుక్కున్నారు.
- సంపాదించిన సొమ్ము అక్రమంగా అమ్ముకున్న వారికి కట్టబెట్టారు.
- హైదరాబాద్ లో ఇల్లు కోసం చూశారు..రియల్ వ్యాపార మోసాలు చూసుకోలేకపోయారు.
- చెరువులు లేకనే వరదలు కాలనీలు ముంచెత్తుతున్నాయి.
- చెరువులోనే కట్టిన అపార్టుమెంట్లు ఎలా సురక్షితం?
- ఎన్నటికైనా మునిగిపోవడు ఖాయం.
- తెలిసి తెలిసి కొనుక్కోవడమే ఖర్మ.
- కొంత మంది స్వార్థం కోసం హైదరాబాద్ క్షేమం త్యాగం చేయాలనడం మూర్ఖత్వం.
- అందరి కోసం ఆలోచించినప్పుడు కొందరికి నష్టం జరగడం తథ్యం.
- విల్లాలు కూల్చినప్పుడు చప్పట్లు కొట్టారు.





- మీ ఇంటి మీదకు వచ్చేసరికి శాపనార్థాలు పెడుతున్నారు.
- మురికి కూపంగా మారిన మూసీ ప్రక్షాళన ఎప్పటికైనా జరగాల్సిందే!
- రేవంత్ హయాంలో జరుగుతున్నందుకు ప్రజలు సంతోషించాల్సిందే!
- ఎప్పుడూ ఎప్పుడూ అని ఎదురుచూసిన వాళ్లకు ఇప్పుడెందుకు నొప్పి.
- తనదాకా వస్తే గాని తాము చేసిన తప్పేంటో తెలియదు మరి.
- ప్రజల ఆరోగ్యం ప్రభుత్వ కర్తవ్యం.
- మూసి పరివాహక ప్రాంతాల ప్రజలను కాపాడడం ప్రభుత్వం బాధ్యత.
- అందుకే మంచి వాతావరణంలోకి ప్రజలను తరలిస్తున్నారు.
- పేదల జీవితాలతో వెలుగులు నింపుతున్నారు.
- అది అర్థం కాక కొందరు, రాజకీయం కోసం పార్టీలు రెచ్చగొడుతున్నాయి.
- హైదరాబాద్ బ్రాండ్ పేరుతో కొత్త నాటకానికి తెరతీస్తున్నారు.

హైదరాబాద్,నేటిధాత్రి:

హైడ్రాను ఆపితే హైదరాబాద్‌కు అధోగతే. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం భవిష్యత్తు హైదరాబాద్‌కు ఆశాకిరణం లాంటిది. ఎవరో ఒకరు ఎప్పుడో ఒకప్పుడు తీసుకోవాల్సిన నిర్ణయమే ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్నది. ఇప్పుడు దానిని అడ్డుకోవడం అంటే హైదరాబాద్ భవిష్యత్తును అంధకారం చేయడమే అవుతుంది. అడ్డుకోవాలని చూసేవారు వారి స్వార్థ రాజకీయాల కోసం భవిష్యత్తు తరాల జీవితాలను ఫణంగా పెట్టడమే అవుతుంది. రేపటి తరానికి తీరని ద్రోహం చేసినట్లే అని చెప్పకతప్పదు. ఇప్పటికే హైదరాబాద్ వాసుల జీవితం ఆగమ్య గోచరంగా మారుతోంది. నగర జీవితం అంటేనే నరకప్రాయమైపోయింది. అడుగు తీసి అడుగు వేయలేని దుస్థితి నెలకొన్నది. నగరంలో నానాటికీ పెరిగిపోతున్న ట్రాఫిక్ మూలంగా పడుతున్న కష్టాలు అన్నీ ఇన్నీ కావు. ఇంట్లో నుంచి పని మీద బైటకు వెళ్లిన వ్యక్తి ఎప్పుడు ఇంటికి చేరుకుంటాడన్న విషయం ఎవరూ చెప్పలేని పరిస్ధితి. అడుగడుగునా నలు మూలలా పెరిగిన హైదరాబాద్ అంతా అస్థవ్యస్తంగా తయారైంది. దానికి ఒక రూపును కల్పించాల్సిన అవసరం వుంది. అటు ట్రాఫిక్ ఇటు పొల్యూషన్‌లో ప్రజలు ఇప్పటికే నరకం అనుభవిస్తున్నారు. వాన కాలం వచ్చిందంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతుకుతున్నారు. ఎక్కడి నుంచి వరద ఎటు వైపు వస్తుందో అర్ధంకాని పరిస్తితుల్లో బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారు. భారీ వర్షం కురిసిందంటే చాలు గతంలో చుక్క కూడా కనిపించని కాలనీలు కూడా నిండా మునిగిపోతున్నాయి. అందుకు కారణం ఏమిటో అందరికీ తెలుసు. ఒకప్పుడు హైదరాబాద్‌ను చెరువుల నగరంగా గొప్పగా చెప్పుకునేవారు. హైదరాబాద్ చుట్టూ అందమైన సరస్సులతో అలరాలుతూ వుండేది. కాని ఇప్పుడు చూద్దామన్నా కుంట కనిపించడం లేదు. చెరువుల జాడ లేదు. దాంతో వర్షాలకు నీరు కాలనీలను ముంచెత్తుతోంది. పెరుగుతున్న నగరంలో ఏటా వలసలు వస్తున్న జనంతో మరింత నిండిపోతోంది. బతుకుదెరువు కోసం వచ్చేవారు కొందరైతే, హైదరాబాద్‌లో ఇల్లు వుండడం అన్నది సోషల్ స్టేటస్‌గా మారి చేరుతున్నవారు కొందరు. పైగా దేశంలోని ఇతర రాష్ట్రాల నుంచి కూడా పెద్దఎత్తున ఉపాధికోసం వస్తున్నారు. ఐటి రంగ విస్తరణతో ఎంతో మంది యువత వచ్చి చేరుతున్నారు. ఉద్యోగాలు చేస్తున్నారు. నివాసాల కోసం ఇల్లు కొనుక్కుంటున్నారు. కిరాయిల కోసం పెద్దఎత్తున ఖర్చు చేస్తున్నారు. దాంతో నగరం నలుదిశగా విస్తరించింది. దీనికి తోడు రియల్ వ్యాపారం విస్తరించడంతో నగరానికి దూరంగా వున్న పల్లెలు ఖాళీ అవుతున్నాయి. నగరానికి దగ్గరగా వున్న పల్లెలు మాయమైపోతున్నాయి. నగరంలో కలిసిపోయాయి. ఒకప్పుడు నగరానికి సమీపంలో వున్నప్పటికీ గ్రామాలుగానే వుండేవి. పచ్చటి పల్లె ప్రకృతి వుండేది. కాని ఆ పల్లెలు నగరాలైపోయి, ప్రకృతి విధ్వంసమైపోయింది. సాగు లేకుండాపోయింది. చెరువులు ఆనవాలు కూడా లేకుండా పోయి కాంక్రీట్ జంగిల్ గా మారింది. ఎక్కడ చూసినా హైదరాబాద్‌కు నలువైపులా ముప్పై కిలోమీటర్ల వరకు జనమే జనం.. కిక్కిరిసిపోతున్న జనసంచారం. ఇలాంటి పరిస్ధితుల మూలంగా భవిష్యత్తు హైదరాబాద్ జీవనం నరకానికి మార్గమైపోతుందని చెప్పడంలో సందేహంలేదు. నగరంలో ఇప్పటికే స్వచ్ఛమైన గాలి దొరకడం లేదు. నగరంలో పెరుగుతున్న జనభాకు తోడు వాహనాల నుంచి వెలువడుతున్న వాయువుల వల్ల మొత్తం పర్యావరణమే దెబ్బతింటోంది. అంతే కాకుండా హైదరాబాద్‌కు మంచినీటి గండం తీవ్రతరమయ్యే పరిస్ధితులు ఎదురుకానున్నాయి. ఒకప్పుడు హైదరాబాద్‌లోని జంట జలాశయాలు నగరానికి సరిపడ, సమృద్ధికరమైన స్వచ్ఛమైన మంటినీటిని అందించేవి. ఇప్పుడు ఆ పరిస్ధితులు లేవు. హైదరాబాద్‌కు మంచినీరు అందించే అందమైన జంట జలాశాయాలను మురికూపాలుగా మార్చారు. వాటిని తాగు నీటి అవసరాలకు పనికి రాకుండా చేశారు. ఆ జలాశయాల చుట్టూ ఎలాంటి నిర్మాణాలు చేపట్టద్దన్న కఠినమైన నిబంధనలున్నా, వాటినే ఆక్రమించి నిర్మాణాలు చేశారు. నగరం పరిసర ప్రాంతాల మురుగును ఆ జలాశయాలలో కలిసి విధంగా ప్రకృతి విధ్వంసానికి పూనుకున్నారు. ఒకప్పుడు గండిపేట నీళ్లు తాగిన వాళ్లు ఎంతో ఆరోగ్యంగా వుండేవారు. మంజీర నీళ్లు కూడా అంతే స్వచ్ఛంగా వుండేవి. వాటిని నిర్లక్ష్యం చేసి, కృష్ణా, గోదావరి జలాలంటూ కాంట్రాక్టర్ల ప్రజా నిధులు ఖర్చు చేశారు. జంట జలాశయాల నీళ్లు అందకుండా చేశారు. ఇలా సాగిన విధ్వంసం ప్రకృతిని చెరబట్టేదాక వచ్చింది. రియల్ వ్యాపారానికి రెక్కలు తొడిగి చెరువులు, కుంటలు మాయం చేశారు. వాటిలో బహుళ అంతస్థుల నిర్మాణాలు చేపట్టారు. చెరువుల్లో చేరాల్సిన నీటిని సమాజం మీదకు వదిలేశారు. చుక్క నీరు భూమిలోకి ఇంకకుండా చేసి మంచి నీటికష్టం కొని తెచ్చుకున్నారు. ఇదే కొనసాగితే హైదరాబాద్ పరిసర ప్రాంతం ఎండాకాలంలో ఎడారిగానూ, వానా కాలంలో నగరాన్ని ముంచెత్తే వరదల్లో కొట్టుకుపోవాల్సిన పరిస్ధితులు ఎదురౌతాయి. అందుకే హైదరాబాద్‌కు పూర్వ వైభవం తేవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంకల్పించారు. ఆ సంకల్పానికి హైడ్రా పేరుతో రూపకల్పన చేశారు. ఒక వ్యవస్ధను ఏర్పాటు చేసి, విధ్వంసమైన చెరువుల రక్షణ, వాటికి పునరుజ్జీవం తీసుకొస్తున్నారు. అందుకే ఆక్రమణల గుర్తింపు వేగవంతం చేశారు. మరో వైపు ప్రభుత్వ భూములను ఆక్రమించి, కబ్జాలకు పాల్పడిన వారి తాట తీస్తున్నారు. హైడ్రా దూకుడుతో ఆక్రమణదారుల గుండెల్లో బుల్డోజర్లు పరుగెడుతున్నాయి. అయితే దీన్ని కూడా రాజకీయం చేయడానికి ప్రతిపక్షాలు ప్రయత్నంచేస్తూనే వున్నాయి. ప్రజలను రెచ్చగొడుతున్నాయి. ఒక గొప్ప కార్యక్రమం చేపట్టినప్పుడు ప్రభుత్వానికి తోడుగా, ప్రజలకు బాసటగా నిలవాల్సిన ప్రతిపక్షాలు ఒక గొప్ప కార్యాక్రమాన్ని కూడా రాజకీయం చేయాలని చూడడం విడ్డూరం.

మూసీనది పరిసర ప్రాంతాల ప్రజలు ఎప్పుడూ ఏదో ఒక అనారోగ్యం పాలౌతుంటారు. అలాంటి వారిని సురక్షిత ప్రాంతాలలో నివాసాలు ఏర్పాటు చేసి తరలించడం తప్పని అనడం ప్రతిపక్షాల విజ్ఞతకే వదిలేయాలి. మూసీ నది అనేది ఒక దట్టమైన అటవీ ప్రాంతాలైన కొండ కోనల్లో నుంచి జాలువారే మంచి నీటి ప్రవాహం. దాన్ని నగరానికి రాకముందే కలుషితం చేసి, దాని పరిసర ప్రాంతాలకు సైతం స్వచ్ఛమైన వాతావరణం అందకుండాపోతోంది. అందువల్ల నగరంలో విస్తరించి వున్న మూసీనది పరీవాహక ప్రాంతాల ప్రజలకు ప్రత్యామ్నాయ నివాసాలు కల్పిస్తున్నారు. మూసీ నది పరివాణంలో ఇరుకు జీవితాలను నుంచి విముక్తి కల్పిస్తున్నారు. ముప్పై నలభై గజాల స్ధలాలలో రేకుల షెడ్డుల్లో మూసీ నది దుర్గంధాలు, అందులో నుంచి వచ్చే విషపురుగుల మధ్య జీవితాలను గడపడం కన్నా, మంచి సురక్షితమైన ప్రాంతాలలో జీవితాలు గడపడం ఎంతో మంచిది. ప్రజలకోసం రేవంత్ ప్రభుత్వం ఇంత గొప్పగా ఆలోచన చేసి సాగిస్తున్న ప్రకృతి యజ్ఞాన్ని అడ్డుకోవడం అవివేకమే అవుతుంది. మూసీ నదీ పరివాణమంతా శుద్ధిచేసి, మూసీలోకి మురుగునీరు చేరకుండా జాగ్రత్తలు తీసుకొని, చుట్టూ నది పొడవునా రిటైలింగ్ వాల్ ఏర్పాటు చేస్తే థేమ్సనది ఒడ్డున వున్న లండన్ నగరంలా తయారుచేయడం పెద్ద పని కాదు. గత ప్రభుత్వాలు ఇలాంటి ఆలోచన ఎప్పుడూ చేయలేదు. తెలంగాణ వచ్చిన తర్వాత గత ప్రభుత్వం మూసీ ప్రక్షాళన అంటూ నిధులు నీళ్లలో పోసింది.

కాని సాధించింది ఏమీ లేదు.

ఉమ్మడిపాలకుల కాలంలో జరిగిన విధ్వంసం, తెలంగాణ వచ్చిన తర్వాత కేసిఆర్ ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యం మూలంగా హైదరాబాద్ సహజమైన సోయగం మాయమైపోయింది. సరిగ్గా ఇరవై ఏళ్లక్రితం వరకు కూడా హైదరాబాద్ వాతావరణం ఎంతో ఆహ్లాదకరంగా వుండేది.


ఇరవై ఏళ్లలో హైదరాబాద్ రూపురేఖలు మారిపోయాయని అనుకుంటున్నాం కాని, విధ్వంసం జరిగి చెల్లా చెదురైంది. తన సహజమైన వాతావరణాన్ని కోల్పోయింది. అందుకే హైదరాబాద్‌కు పూర్వ వైభవం తెచ్చేందుకు ఎంతటి విపత్కరమైన పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు రేవంత్‌రెడ్డి సిద్దమయ్యారు. హైదరాబాద్‌కు పూర్వ కళ తెచ్చేందుకు కంకణం కట్టుకున్నాడు.



# నేటిధాత్రి ®
TELUGU DAILY
20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం



బుధవారం 02-10-2024 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 155 రూ॥ 6.00

# మహాత్మ మమ్ములను క్షమించు !

నేటిధాత్రి డెస్క్:
ఏటా గాంధీ జయంతి సందర్భంగా నివాళి అర్పించి మొక్కులు తీర్చుకుంటున్న నేతలు దేశ,రాష్ట్ర అభివృద్ధిలో మాత్రం గాంధీమార్గం అనుసరించడం లేదు. గాంధీ పేరు చెప్పి చేయాల్సిన దగుల్బాజీ పనులన్నీ చేస్తున్నారు. రౌడీలు రాజ్యమేలుతున్నారు. గాంధీ పాటించిన విలువల్లో ఇసుమంతయినా గ్రహించడం లేదు. అందుకే దేశం ఇన్నేళ్లయినా ముందుకు కదలడం లేదు. అధిక ధరలు, అక్రమాలు, అన్యాయాలు, అత్యాచారాలు పెరగిగి

10 లో

## నమ్మిన సిద్ధాంతం కోసం కట్టుబడ్డ గాంధీ

- ఆహార్యంతో పాటు..అనుసరణలో ప్రత్యేకత
- గాంధీ రాకతో మారిన ఉద్యమ స్వరూపం

10 లో

న్యూఢిల్లీ,నేటిధాత్రి:
గాంధీ చూపిన అహింసా మార్గంపై ప్రపంచ దేశాల్లో అనేక పరిశోధనలు సాగుతున్నాయి. ఆయన మార్గంలో పయనించేందుకు అనేకమంది ప్రయత్నిస్తున్నారు. అహింసా యుతంగా ఆయన చేసిన పోరాటం నేటికీ

## స్వదేశీ ఉద్యమం కోసం పరితపించిన గాంధీ

- గ్రామీణ వికాసానికి గాంధీ మార్గమే శరణ్యం
- వదేశీయులు సైతం గాంధీమార్గంపై ఆసక్తి

న్యూఢిల్లీ,నేటిధాత్రి:
స్వదేశీ ఉద్యమం ద్వారా మాత్రమే భారత్ ఒక బలమైన, స్వయంసమృద్ధ దేశంగా రూపొందగలదని ఆయన ఆనాడే ప్రవచించారు. ఈ నేపథ్యంలో నేడు భారత్ స్వదేశీ ఉద్యమ బాటలోనే ముందడుగు వేస్తోంది. దీంతో చిన్న పరిశ్రమల వికాసానికి ఒక అవకాశం లభించింది. ఫలితంగా మారుమూల ప్రాంతాల్లో గ్రామీణులు కూడా ఆర్థికంగా స్వావలంబన సాధించడానికి వీలు కలిగింది. స్వదేశీ

10 లో

## తెలంగాణ ఉద్యమంలో ముందున్న గాంధీ

- అహింసా విధానంలో రాష్ట్రం సాధన
- కేజ్రీవాల్ విజయం వెనకా గాంధీ మార్గమే

హైదరాబాద్,నేటిధాత్రి:
నేటి ఆధునిక సమాజంలో గాంధీ ఉద్యమ పంథాను ఎంచుకున్న కారణంగానే ప్రత్యేక తెలంగాణ సాధ్యం

10 లో

## స్వచ్ఛత స్వయం సమృద్ధితోనే గ్రామీణ వికాసం

- పల్లె ప్రణాళికతో గ్రామాల సమగ్ర అభివృద్ధి
- యువత ముందుకు నడిస్తేనే అది సాధ్యం

హైదరాబాద్,నేటిధాత్రి:
గ్రామాల అభివృద్ధికి దేశంలో ప్రతిపాదించిన గ్రామప్రణాళిక నమూనా లన్నీ కూడా గాంధీ స్ఫూర్తితోనే తీసుకున్నవని

10 లో

# మూసీ ప్రక్షాళన పేరుతో లూటీ



- మండిపడ్డ బిఆర్ఎస్ నేత కేటీఆర్
- ఎమ్మెల్యేలతో కలసి అంబర్‌పేటలో పర్యటన
- బాధితులకు భరోసా ఇచ్చిన బీఆర్ఎస్ నేతలు

హైదరాబాద్,నేటిధాత్రి:
మూసీ ప్రక్షాళన పేరుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న సర్వే, కూల్చివేతలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. హైదరాబాద్‌లో లక్షలాది మందికి నిద్రలేకుండా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎప్పుడు ఇండ్లు కూల్చుతరోనని ప్రజలు ఆవేదనలో ఉన్నారని చెప్పారు. అంబర్‌పేట నియోజకవర్గంలోని గోల్నాక పరిధి తులసీరామ్ నగర్‌లో మూసీ ప్రాంత వాసులను మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, మహమూద్ అలీ, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, సుధీర్ రెడ్డితో కలిసి కేటీఆర్ పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ..
హైదరాబాద్‌లో బీఆర్ఎస్‌కు ఓట్లు వేసిన వారిపై సీఎం పగపట్టారన్నారు. గరీబోళ్లంతా కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఉన్నరని, వాళ్ల బతుకులను ఆగం చేయాలని చూస్తున్నాడని విమర్శించారు. మూసీమే లూటో.. దిల్లీ మే బాంటో అనేది కాంగ్రెస్ నినాదమని విమర్శించారు. మీ ఇండ్ల మీదకు బుల్డోజర్ వస్తే కంటె అడ్డుపెట్టాలన్నారు. రేవంత్ రెడ్డి కాదు.. ఆయన తాత వచ్చినా ఏమీ చేయలేరన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో సగం డబ్బులతో మూసీ ప్రక్షాళన చేపట్టారని ఆరోపించారు. మూసీ పరివాహక ప్రాంత వాసులను అడవిలోకి పంపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు కడతామంటూ కూల్చుతున్నారని చెప్పారు. పేదల ఇళ్లు కూల్చుతుంటే ఈ ప్రాంత ఎంపీ ఎక్కడికి వెళ్లారని ప్రశ్నించారు. కిషన్‌రెడ్డి, రేవంత్‌రెడ్డి ఇద్దరూ కూడపలుక్కున్నారా? అని అడిగారు. పేదలకు కష్టం వస్తే అండగా ఉండేవాడే దేవుడని అన్నారు. రేవంత్ రెడ్డి నీవు మొగోడివైతే నీవు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ బ్రోకర్లు విడగొట్టే ప్రయత్నం చేస్తారని, మన హక్కులను లాక్కునే హక్కు ఎవరికీ లేదన్నారు. మీకోసం బీఆర్ఎస్ తరపున కోర్టులో కొట్లాడుతామని భరోసానిచ్చారు.



- ఊరూవాడా ఇక సందడే సందడి
- తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు జీవన విధానానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ
- శరన్నవరాత్రికి సిద్ధమయిన అమ్మవారి ఆలయాలు

10 లో

# నేటినుంచే బతుకమ్మ సందడి

నిజామాబాద్,నేటిధాత్రి:
శరన్నవరాత్రులు, బతుకమ్మ పండుగ ఈ రెండు కలగలిపి రావడంతో తెలుగు రాష్ట్రాల్లో సందడి నెలకొననుంది. బెంగాల్లో దుర్గా నవరాత్రులు వైభవంగా చేస్తారు. ఎపిలో కూడా శరన్నవరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా సాగుతాయి. దీంతో అమ్మవారి ఆలయాలు ముస్తాబు అయ్యాయి. బాసర, ధర్మపురి, విజయవాడ, శ్రీశైలం ఆలయాల్లో ఉత్సవాలు వైభవంగా సాగుతాయి. బుధవారం అమావస్యతో పెతరమావాస్యగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు మొదలవుతాయి. అలాగే పెద్దలకు బియ్యం ఇవ్వడం తెలంగాణలో ఆనవాయితీ. ఇది అమావాస్యరోజు పెద్ద ఎత్తున చేపడతారు. ఇదే క్రమంలో తెలంగాణ పూల జాతర బతుకమ్మలకు కూడా ప్రత్యేకత ఉంది. తెలంగాణ ఆడబిడ్డలు

## కాంగ్రెస్‌కు ప్రజాక్షేత్రంలో భంగపాటు తప్పదు

### బీజేపీ దీక్షలో మండిపడ్డ ఎంపీ ఈటెల రాజేందర్

హైదరాబాద్,నేటిధాత్రి:
మాట వినని వాడు సైకో అవుతాడు.. ప్రజలను ఏడిపించి .. సంతోషించే వాడు శాడిస్ట్ అవుతాడని అంటూ ఎంపీ ఈటెల రాజేందర్ వ్యాఖ్యలు చేశారు. నగరంలోని ఇందిరాపార్క్ వద్ద 24 గంటలుగా బీజేఎల్పీ నేత మహేశ్వర రెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్ నిరంతర దీక్ష చేస్తున్నారు. ఈ సందర్భంగా మాల్కజ్‌గిరి ఎంపీ ఈటెల మాట్లాడుతూ.. కాంగ్రెస్ తాట తీసే శక్తి ప్రజలకు, రైతులకు ఉంటుందన్నారు. ప్రజాక్షేత్రంలో భంగపాటు తప్పదని హెచ్చరించారు.



మీ అంతరాత్మ సాక్షిగా ఏది అనిపిస్తే అది చెప్పండి. సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన చిలుక పలుకులు మాట్లాడితే మీ గౌరవం పోతుందని మంత్రి తుమ్మలను ఉద్దేశించి హితవుపలికారు. ప్రభుత్వం ఇస్తా అన్న 2 లక్షల రూపాయలు రైతుల అకౌంట్‌లో వేయాలని డిమాండ్ చేశారు. కోర్టు వ్యాఖ్యలతో అయినా రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్న. ప్రజలు నీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడం ఖాయం అంటూ ఎంపీ ఈటెల రాజేందర్ స్పష్టం చేశారు.








## హైదరాబాద్ నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ ని పరామర్శించిన నేటిధాత్రి ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ కట్టా రాఘువేంద్రరావు

హైదరాబాద్,నేటిధాత్రి :
హైదరాబాద్ నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ మాతృమూర్తి బొంతు కమలమ్మ మృతి చెందడంతో చర్లపల్లి లోని వారి నివాసానికి వెళ్లి కమలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నేటిధాత్రి అధినేత కట్టా రాఘువేంద్రరావు, నేటిధాత్రి మేనేజింగ్ డైరెక్టర్ కట్టా శివసుబ్రహ్మణ్యం, నేటిధాత్రి ఇంచార్జి తుంగపాటి భాస్కర్ మరియు కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ కంటెస్టెడ్ అభ్యర్థి వెలిశాల రాజేందర్ గారు పాల్గొన్నారు.

## మూసీ రివర్‌ఫ్రంట్ కార్పొరేషన్ ను తెచ్చిందే బీఆర్ఎస్

- మూసీలో అక్రమ కట్టడాలను గుర్తించాలని కేసీఆర్ ఆదేశించలేదా?
- మూసీ ప్రక్షాళనపై విపక్షాలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాయి
- మంత్రి శ్రీధర్‌బాబు కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్,నేటిధాత్రి:
మూసీ ప్రక్షాళన విషయమై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శలకు మంత్రి శ్రీధర్ బాబు గట్టి కౌంటర్ ఇచ్చారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ నేతల తీరును తప్పుబట్టారు. 'మూసీ ప్రక్షాళనపై విపక్షాలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాయి. మూసీ రివర్ ఫ్రంట్ కార్పొరేషన్ ను తెచ్చిందే బీఆర్ఎస్ సర్కారు. మూసీలో అక్రమ కట్టడాలను గుర్తించాలని గతంలో కేసీఆర్ ఆదేశించలేదా?. మూసీని కాలుష్య రహితంగా చేయాలని కేసీఆర్ చెప్పలేదా? గతంలో బీఆర్ఎస్ నేతలు చేసిన పనులను మరిచిపోయినట్లున్నారు. పేదలు, మధ్య తరగతి ప్రజల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం. 2021లో మూసీపై బీఆర్ఎస్ ప్రభుత్వం సమావేశాలు నిర్వహించింది. మూసీకి 50 మీటర్ల దూరంలో బఫర్ జోన్ ను నిర్ణయించారు. మాస్టర్ ప్లాన్ పూర్తి చేయాలని హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. బీఆర్ఎస్ హయాంలోనే మూసీ సరిహద్దులను ఫిక్స్ చేశారు. ఇప్పుడు మూసీ ప్రక్షాళన ఎందుకంటూ బీఆర్ఎస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. విశ్వనగరం అనే పేరులోనే కాక కార్యాచరణ చేపట్టాలని మా ప్రభుత్వం ఆలోచిస్తుంది' అంటూ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

## తెలంగాణలో రెండురోజుల పాటు వర్షాలు..

హైదరాబాద్,నేటిధాత్రి:
తెలంగాణలో రెండురోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని అంచనా వేసింది. కొమరిన్ ప్రాంతంలోనున్న ఉపరితల ఆవర్తనం ఉత్తర ఇంటీరియర్ కర్నాటక వరకు తమిళనాడు మీదుగా ఉన్న సగటు సముద్రమట్టానికి 0.9 ఇలోమీటర్ల వరకు విస్తరించి ఉందని పేర్కొంది. మంగళవారం పలు జిల్లాల్లో ఉ రుములు, మెరుపులతో కూడిన వర్షాలు కరుస్తాయని చెప్పింది. బుధవారం ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ,



నార్యాపేట, మహబూబాబాద్, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.


రిపోర్టర్లు కావలెను
గత"20 సంవత్సరముల"నుండి అత్యంత ప్రజాధరణ పొందుతున్న "నేటిధాత్రి" దినపత్రికలో పనిచేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల్లో
"స్టాఫ్ రిపోర్టర్లు"మరియు"మండల రిపోర్టర్లు" కావలెను
ఆసక్తి కలిగిన వారు సంప్రదించవలసిన నెంబర్లు: 9908658888 8297779999

నేటిధాత్రి
జిల్లాల అనుబంధం
02-10-2024 బుధవారం

## గ్రామీణ విద్యార్థికి డీఎస్సీలో జిల్లా స్థాయి నాలుగో ర్యాంక్



**జమ్మికుంట, నేటిధాత్రి :**
గ్రామీణ ప్రాంతానికి చెందిన ఓ విద్యార్థి డీఎస్సీ 2024 ఫలితాలలో గణిత విభాగంలో జిల్లా స్థాయిలో నాలుగో ర్యాంక్ సాధించాడు. ఇల్లందకుంట మండలంలోని చిన్న కోమటి పల్లి గ్రామానికి చెందిన చుక్క రామకృష్ణ ఇటీవల జరిగిన డీఎస్సీ లో గణిత విభాగంలో జిల్లా స్థాయి నాలుగో ర్యాంకు సాధించాడు. ప్రాథమిక విద్యను విద్యారణ్య ఆవాస విద్యాలయంలో చదివి, ఇంటర్ డిగ్రీ ని విస్డం మరియు వాణిజ్య డిగ్రీ కళాశాలలో పూర్తి చేశారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన నిరుపేద విద్యార్థి డీఎస్సీలో నాలుగో ర్యాంక్ సాధించడం పట్ల స్థానిక ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

## గోవిందా పూర్ లో స్వచ్ఛతాహి సేవ



**జమ్మికుంట, నేటిధాత్రి :**
పరిసరాల పరిశుభ్రంగా ఉన్నప్పుడే రోగాలను అరికట్టవచ్చని కోరపల్లి గ్రామ కార్యదర్శి తారక రామారావు తెలిపారు. జమ్మికుంట మండలం వెంకటేశ్వర పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గోవిందపురం గ్రామంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులతోపాటు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొని గ్రామంలోని పురవీధుల్లో శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాల శుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత పాటించాలని, ప్రతి మంగళవారం శుక్రవారం డ్రై డే పాటించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కొండ బిక్షపతి, గైకోడి నాగరాజు, దొగ్గల భాస్కర్ ,కారోబార్ సారయ్య, కొండ తిరుపతి ,లక్ష్మయ్య, సారథి తదితరులు పాల్గొన్నారు.

## కేకే మహేందర్ రెడ్డిని విమర్శించే స్థాయి
## బీఆర్ఎస్ పార్టీ నేతలకు లేదు



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:**
తంగళ్ళపల్లి మండల కేంద్రంలో స్థానిక ప్రెస్ క్లబ్‌లో మునిగల రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ నాలుగుసార్లు గెలిచిన కేటీఆర్ తన బాధ్యతను మర్చిపోతే ఎన్నికల్లో ఓడిన ప్రజల మధ్యలో ఉంటూ ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో కేటీఆర్ కు బాధ్యతలు గుర్తు చేశారని ప్రజల్లో కష్టసుఖాల్లో పాలుపంచుకొని సిరిసిల్ల అభివృద్ధికి కృషి చేస్తుంటే అధికారం కోల్పోయి దోచుకోవడానికి వీల్లేకుండా పోయిందని అందుకే నేతలకు నిద్ర పట్టడం లేదని ఎంపీ ఎమ్మెల్యే ఎన్నికల్లో గెలిచామని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా సత్తా చాటుతామని అలాగే గతంలో మీ ఆస్తులు ఎన్ని ఉన్నాయో ఇప్పుడు ఎన్ని ఉన్నాయో ప్రజలందరికీ తెలుసునని కేటీఆర్ మోచేతి నీళ్లు తాగి మాట్లాడటం సరికాదని సరైన సమయంలో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని మట్టి ఇసుక దందాలు చేస్తూ సహజ సంపాదన దోచుకుని ఎలా ఎదిగారో ప్రజలకు తెలుసునని అలాగే మీరు చేసిన అభివృద్ధితో మీరు రండి అభివృద్ధి పేరుతో అక్రమ బిల్లులతో మేము వస్తాం మీరు ఎక్కడికి రమ్మన్నా మీ సిద్ధమని అలాగే ప్రశ్నించేటప్పుడు అబంధాలు వేయరాదని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో లింగాల భూపతి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మచ్చ శ్రీనివాస్ కర్ణాకర్ కొత్త రవి గుగ్గిళ్ళ శ్రీకాంత్ మోర లక్ష్మీరాజు ఎగుర్ల ప్రశాంత్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు హమీద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ఫోన్సా పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:**
రామకృష్ణాపూర్ పట్టణంలో మంగళవారం ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఆల్ఫోన్సా పాఠశాలలో బతుకమ్మ సంబరాలను పురస్కరించుకొని తీరొక్క పువ్వులతో బతుకమ్మలను పేర్చారు. పాఠశాల ఆవరణలో విద్యార్థినిలు రంగురంగుల దుస్తులు ధరించి బతుకమ్మ,డీజే పాటలకు నృత్యాలు చేశారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిభంభించేలా నృత్యాలు చేస్తూ బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్ మిస్ట్రెస్ సిస్టర్ బెస్సి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ పండుగను అధికారికంగా నిర్వహిస్తున్న సందర్భంగా రాష్ట్ర సంప్రదాయాన్ని గౌరవిస్తూ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలను నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. కులమతాలకతీతంగా బతుకమ్మ వేడుకలను పాఠశాలలో నిర్వహించుకోవడం జరిగిందని,విద్యార్థులకు అన్ని పండుగల పైన అవగాహన కల్పించడమే తమ ముఖ్య ఉద్దేశమని అన్నారు.పట్టణ ప్రజలందరికీ ముందస్తుగా బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ జీనా రోస్,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అత్యాచార నిందితున్ని బహిరంగంగా ఎన్కౌంటర్ చేయాలి

➤కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు గొరిగే నరసింహ
➤కురుమ సంఘం ఆధ్వర్యంలో చేర్యాలలో భారీ రాస్తారోకో



**చేర్యాల, నేటిధాత్రి :**
కురుమ సామాజిక వర్గానికి చెందిన మైనర్ బాలికను అత్యాచారం చేసిన నిందితున్ని బహిరంగంగా ఎన్కౌంటర్ చేయాలని కురుమ యువ చైతన్య సమితి కేవైసీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గొరిగి నర్సింహా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువన్నపేట ఘటనకు నిరసనగా చేర్యాల మండల కేంద్రంలోని గాంధీ సెంటర్ వద్ద కురుమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం గంటపాటు భారీ రాస్తారోకో నిర్వహించారు. కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోవడంతో హుటాహుటిన పోలీసులు చేరుకొని ఆందోళనకారులను శాంతింపజేయండంతో తోపులాటల మధ్య ధర్నా విరమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం గురువన్నపేట గ్రామంలో కురుమ సామాజిక వర్గానికి చెందిన 7వ తరగతి చదువుతున్న మైనర్ బాలికపై అదే గ్రామానికి చెందిన 22 ఏళ్ల ముస్లిం యువకుడు అత్యాచారం చేయడం సభ్య సమాజం తలదించుకునేలా ఉందన్నారు. అభం శుభం తెలవని చిన్నారిపై లైంగిక దాడి చేయడం అత్యంత దారుణమన్నారు. ఈ కేసును నీరుగార్చకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా యుద్ధ ప్రాతిపదికన విచారణ చేపట్టి గతంలో శంషాబాద్ ఎయిర్ పోర్ట్, వరంగల్ జరిగిన యాసిడ్ దాడి నిందితులకు ఏ విధంగా వేశారో అదే తరహాలో ఈ నిందితున్ని బహిరంగంగా ఎన్కౌంటర్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేవైసీఎస్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి మీస పార్వతి– సత్యనారాయణ, కురుమ సంఘం రాష్ట్ర నాయకులు అందె బీరయ్య, జయ మల్లేశం, నియోజకవర్గ అధ్యక్షులు ఓరుగంటి శంకర్, కేవైసీఎస్ జిల్లా అధ్యక్షుడు గౌడ రాజ్ కుమార్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అందె నాని బాబు, కేవైసీఎస్ రాష్ట్ర నాయకుడు అందే అశోక్, ఒగ్గు మల్లేశం, ఒగ్గు రాజు, జంగిలి యాదగిరి, బైకని కమలాకర్, కామల్ల అనిల్ కుమార్, కురుమ సంఘం సీనియర్ జిల్లా నాయకుడు ఈరి భూమయ్య, బండారి సతీష్, దయ్యాల రాజు, మీస చిన్న సత్యనారాయణ, బండారి సిద్దయ్య, బండారి అంజయ్య, ఏగుర్ల మల్లేశం, ఏగుర్ల ఎల్లయ్య, శెట్టే కొమురయ్య, శిగుళ్ల బీరయ్య, బొప్పనపల్లి కర్ణకర్, మ్యాక యాదగిరి, కాలి దుర్గ ప్రసాద్, నంగి చంద్రం, సూర సంపత్, అందే బాబు, ఒగ్గు తిరుపతి, ముద్దల్ల యాదయ్య, ముద్దల్ల తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాతను అవమానపరచడం సరికాదు



**గంగాధర, నేటిధాత్రి :**
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ను సోషల్ మీడియాను వేదికగా చేసుకొని వాట్సప్ గ్రూపుల్లో అవమానపరుస్తూ సంక్షిప్త వార్తలను ప్రచారం చేయడం సరికాదని అంబేద్కర్ సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గంగాధర మండలంలోని గంగాధర సైనికులు అనే వాట్సాప్ గ్రూపులో అంబేద్కర్ ను అవమానపరిచే విధంగా సంక్షిప్త సమాచారం పంపించడం పై ఆ గ్రూపుకు చెందిన అడ్మిన్ దేశెట్టి శ్రీనివాస్ పై అంబేద్కర్ సంఘాల నాయకులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. బాధ్యుడైన దేశెట్టి శ్రీనివాస్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొనడం జరిగింది.

## ముందస్తు బతుకమ్మ వేడుకలు



**చందుర్తి, నేటిధాత్రి:**
చందుర్తి మండల కేంద్రంలోని నవత ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మంగళవారం ముందస్తు బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. బతుకమ్మకు సంబరాలలో భాగంగా విద్యార్థులు వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో అలరించారు. అనంతరం 'పోయిరా గౌరమ్మ పోయిరావమ్మా అంటూ' గౌరమ్మ పాటలతో బతుకమ్మను నీటిలో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పత్తిపాక నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలలో గొప్పదైన బతుకమ్మ వేడుకలు పాఠశాలలో నిర్వహించడం సంతోషకరమని అన్నారు. సాధారణంగా పూజలో దేవుళ్ళను పూజిస్తూ ఉంటారు కానీ పూలనే దేవుళ్ళుగా పూజించే గొప్ప సాంస్కృతి తెలంగాణ ప్రజలదని, పాఠశాలలో విద్యార్థులు బతుకమ్మలను తయారుచేసి వేడుకలు నిర్వహించడం వల్ల చిన్ననాటి నుండే పిల్లలకి మన పండగల పట్ల అవగాహన ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## పాడె మోసిన చిట్యాల బ్లాక్
## కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుదర్శన్ గౌడ్



**మొగులపల్లి, నేటిధాత్రి :**
ఆత్మీయ మిత్రులు..కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మల్సాని బాపూరావు, మల్సాని రాజేశ్వర్ రావుల తల్లి మల్సాని ప్రమీలమ్మ సోమవారం రాత్రి అనారోగ్యంతో మరణించింది. కాగా తన అనుచరుల ద్వారా విషయం తెలుసుకున్న చిట్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుదర్శన్ గౌడ్ మల్సాని ప్రమీలమ్మ భౌతిక కాయాన్ని సందర్శించి..పూలమాలలు వేసి ఆమెకు ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి..ఓదార్చారు. అనంతరం ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని, స్వర్గలోక ప్రాప్తిరస్తు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల మహేందర్ గౌడ్, మొగుళ్ళపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దుర్గం సురేష్ గౌడ్, ఆకినపల్లి మాజీ ఎంపీటీసీ రెంటాల రాజేశ్వరీ–సంపత్, కాంగ్రెస్ పార్టీ మొగుళ్లపల్లి మండల ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము, టౌన్ ప్రెసిడెంట్ క్యాతరాజు రమేష్, చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఓనపాకల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## చేర్యాల అంగడి బజార్ ఇంటి యజమానుల సంఘము ఎన్నికలు



**చేర్యాల, నేటిధాత్రి :**
చేర్యాల మున్సిపల్ పరిధిలో అంగడి బజార్ ఇంటి యజమానులు సర్వసభ్య సమావేశములో కార్యవర్గాన్ని ఏకగ్రీముగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులు: పుర్మ సంజీవరెడ్డి.అధ్యక్షులు: ఉప్పల నాగరాజు.కార్యదర్శిగా చారగొండ మల్లారెడ్డి. కోశాధికారిగా:బచ్చు రమేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేర్యాల అంగడి బజార్ ఇంటి యజమానులకు ఎటువంటి ఆపద వచ్చిన తాము ముందుండి పోరాడుతామని అన్నారు కాసుల శ్రీనివాస్ తేరాల శ్రీనివాస్ ఇప్ప కాయల శ్రీనివాస్ గాండ్ల రాజు ఔషర్ల బాలరాజు ఔషర్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత హి సేవను ప్రారంభించిన జిల్లా కలెక్టర్



**గణపురం, నేటిధాత్రి :**
గణపురం మండల చెల్పూర్ గ్రామంలో పరిశుభ్రత ఒక మహోన్నత కార్యక్రమమని ప్రతి ఒక్కరూ బాధ్యత పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాల్లో భాగంగా చెల్పూర్ గ్రామపంచాయతీ కార్యాలయం నుండి



జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల వరకు స్వచ్ఛతపై భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ స్వచ్ఛతా పరిశుభ్రత కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు స్వచ్ఛత హి సేవా కార్యక్రమాల ప్రధాన ఉద్దేశ్యం ప్రజలలో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించడం మరియు పరిశుభ్రమైన వాతావరణం సృష్టించడమేనని అన్నారు గ్రామీణ ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అవలంబించగలరని కలెక్టర్ పేర్కొన్నారు ర్యాలీ సమయంలో 'స్వచ్ఛత కోసం స్మార్ట్ కార్యాచరణ వంటి నినాదాలతో ప్రజలలో పరిశుభ్రత పట్ల చైతన్యం పెంపొందించడానికి ప్రతి ఒక్కరూ భాధ్యతగా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలు ప్రజలు పరిశుభ్రతపై మరింత శ్రద్ధ పెట్టేలా మారుతుందని ఇట్టి కార్యక్రమాలకు ప్రతి ఒక్కరి సహకారం అత్యంత అవసరమని ఆయన పిలుపునిచ్చారు ప్రతి కుటుంబం తప్పని సరిగా మరుగుదొడ్డి వినియోగించాలని తెలిపారు ఆరుబయట మల మూత్ర విసర్జన చేయడం సామూహిక నేరమని ఆయన పేర్కొన్నారు ఆరుబయట మల విసర్జన చేయడం వల్ల పరిసరాలు అపరిశుభ్రంగా తయారవుతయాలని తద్వారా అంటు వ్యాధులు ప్రబలుతాయని అన్నారు విద్యార్థులు పరిశుభ్రత పాటించే విధంగా తమ కుటుంబ సభ్యులకు తెలియచేయాలని సూచించారు. పచ్చదనం పరిశుభ్రత పాటించడం ప్రతి ఒక్కరి భాధ్యతగా తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ అవగాహన ర్యాలీలో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు గ్రామస్థులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ నారాయణరావు డిఆర్డిఓ అవినాష్ ఎంపీడీవో భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల చరిత్రను నేటి తరానికి పరిచయం చేయాలి


**బీజేపీ మండల అధ్యక్షులు రాకేష్**





**చందుర్తి, నేటిధాత్రి:**
భారత దేశ స్వాతంత్ర్యం కొరకు మరియు దేశ రక్షణ కొరకు తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా వదిలిన భారతదేశ వీరుల చరిత్రను నేటి తరానికి పరిచయం చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని బిజెపి మండల అధ్యక్షులు పోంచెట్టి రాకేష్ అన్నారు.మంగళవారం రోజున మండల కేంద్రానికి చెందిన బత్తుల ఉదయ్ మరియు ముడపల్లి గ్రామానికి చెందిన పుల్కాం మనోజ్ కు భగత్ సింగ్ జీవిత చరిత్ర అందజేశారు.చందుర్తి మండలంలో స్వాతంత్ర సమరయోధుల జీవితచరిత్ర లు సుమారు 300 పుస్తకాలు పంపిణీ చేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన చెప్పారు. భగత్ సింగ్, ఛత్రపతి శివాజీ,మహారానా ప్రతాప్, సుభాష్ చంద్రబోస్, అంబేత్కర్, అల్లూరి సీతారామరాజు, జాన్సీ లక్ష్మి భాయ్ తదితరులు చరిత్రలు నేటి తరానికి తెలియజేప్పాల్సిన అవసరం ఉందని అన్నారు.

## మంత్రిని కలిసిన మార్కెట్ కమిటీ చైర్మన్...



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:**
సిరిసిల్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా నియమితులైన వేముల స్వరూప తిరుపతిరెడ్డి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా పార్టీకి సేవలు చేస్తున్నామని వాటినీ గుర్తించిన కాంగ్రెస్.పార్టీ మాకు సరైన గుర్తింపు తెచ్చిన కాంగ్రెస్ పార్టీకి మార్కెట్ కమిటీ చైర్మన్గా డైరెక్టర్ గా మమ్మల్ని నియమించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు వీరి వెంట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరసింగం గౌడ్ డైరెక్టర్లు జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కామిని వనిత నలిని కాంత్ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## ప్రశాంతమైన వాతావరణంలో దేవి నవరాత్రులు నిర్వహించాలి



**జమ్మికుంట, నేటిధాత్రి:**
ప్రశాంతమైన వాతావరణంలో దేవీ నవరాత్రి ఉత్సవాలను నిర్వహించాలని పట్టణ సీఐ రవి ఉత్సవ కమిటీ సభ్యులకు తెలియజేశారు. మంగళవారం జమ్మికుంట పట్టణంలోని పోలీస్ స్టేషన్లో దేవీ నవరాత్రి ఉత్సవాలను నిర్వహించే ఉత్సవ కమిటీ సభ్యుల సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రవి మాట్లాడుతూ దేవీ నవరాత్రి ఉత్సవాలకు మహిళా భక్తులు ఎక్కువ సంఖ్యలో హాజరు అవుతారు కాబట్టి అన్ని రకాలైన ఏర్పాట్లను చేయాలని, దీనికి తోడు ఎలాంటి ఫైర్ యాక్సిడెంట్లు కాకుండా ముందస్తుగానే మంటపం ప్రాంతంలో అవసరమైన నీటిని, ఇసుకను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఉత్సవాల ఊరేగింపు సమయంలో డిజె సౌండ్ లు వాడకుండా భక్తిపరమైన పాటలతో ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు సహకరించాలని సిఐ కోరారు. మంటపాల వద్ద రాత్రి వేళలో ఒకరు ఇద్దరు ఉండడంతోపాటు అవసరమైన చర్యలు తీసుకోవాలని, తొమ్మిది రోజులపాటు నిర్వహించే దేవీ నవరాత్రులలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉత్సవ కమిటీ సభ్యులు అందుబాటులో ఉండి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

## జిల్లా పరిషత్ బాలికోన్నత
## పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే



**భద్రాచలం, నేటిధాత్రి :**
భద్రాచలం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలను సందర్శించిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు. మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకొని మంచి స్థాయికి రావాలని తెలిపారు. నేను కూడా ప్రభుత్వ స్కూల్లో చదువుకొని డాక్టర్ అయి ప్రజలకు సేవ చేస్తున్న అని తెలియజేశారు. ప్రజలందరి ఆశీసులతో ఇప్పుడు ఎమ్మెల్యే అయి మీ ముందుకు వచ్చాను. మీరందరూ కూడా చదువుకొని మంచి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులందరికీ విద్యతో పాటు టైంకి భోజనం సదుపాయాలన్ని అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భోగాల శ్రీనివాస్ రెడ్డి, భీమవరపు వెంకటరెడ్డి, శ్రీనివాస్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కళాశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు



**జమ్మికుంట, నేటిధాత్రి :**
జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ బి. రమేష్ అధ్యక్షతన ఎన్ ఎస్ ఎస్ మరియు ఉమెన్ ఎంపవర్మెంట్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలను నిర్వహించడం జరిగింది. కళాశాల విద్యార్థినిలు, అధ్యాపకురాలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చారు. ఆటపాటలతో ఆడారు.సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్. డాక్టర్ ఓదెలు కుమార్, అకాడమిక్ కోఆర్డినేటర్ రాజేంద్రం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు, ఎల్ రవీందర్, డాక్టర్ ఈ రవి, ఉమెన్ ఎంపవర్మెంట్ కన్వీనర్ డాక్టర్ శ్యామల, స్టాఫ్ సెక్రెటరీ డాక్టర్ గణేష్, డాక్టర్ మాధవి, ఉమా కిరణ్, రాజ్ కుమార్, కిరణ్ కుమార్,శ్రీనివాస్ రెడ్డి, సుష్మ, మమత, రవి ప్రకాష్, శ్రీనివాస్, అరుణ్ కుమార్, సాయి,విద్యార్థినీ విద్యార్థులు, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
02-10-2024 బుధవారం

# టీపీసీసీ అధ్యక్షుడుని కలిసిన ఆరెల్లి రవి గౌడ్



**నేటిధాత్రి, వరంగల్ తూర్పు :**
తెలంగాణ నూతన పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్ ని ఆదివారం హైదరాబాద్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో వరంగల్ తూర్పు నియోజకవర్గం ఉర్సు కరీమాబాద్ కు చెందిన వరంగల్ జిల్లా కాంగ్రెస్ నాయకులు ఆరెల్లి రవి గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో పార్టీ బలంగా ఉండడానికి చాలా విషయాలు మాట్లాడడం జరిగింది. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీలో తనకు సముచిత స్థానం కల్పిస్తానని టిపిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ మాట ఇవ్వడం జరిగిందని ఆరెల్లి రవి తెలిపారు.

# మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేసిన సిపిఎం నాయకులు



**పరకాల, నేటిధాత్రి :**
పట్టణంలోని మున్సిపల్ కమిషనర్ కి సిపిఎం పార్టీ నాయకులు కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. పరకాల పట్టణంలో ఉన్న సెంట్రల్ లైటింగ్ అంబేద్కర్ సెంటర్ నుండి వ్యవసాయ మార్కెట్ వరకు అలాగే పరకాల మొత్తం లోని మెయిన్ రోడ్ అలాగే వాడల్లో ఇంటి సమీపాల్లో వీధి దీపాలు వెలుగు గాక ప్రజలు,వాహనాదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వీధి దీపాలు మరమ్మత్తు పనులు చేపించి వెలుగు ఇచ్చేలా చూడాలని పట్టణంలో ఉన్న 22 వార్డుల సమస్యలు పరిష్కరించాలి రోడ్లు మరియు డ్రైనేజీలు లేక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.మున్సిపల్ కమిషనర్ పర్యటించి సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి బొచ్చు కళ్యాణ్ పట్టణ నాయకులు మడికొండ ప్రశాంత్,హేమంత్,ఈశ్వర్,సాయి తేజ,శివ,అరవింద్ పాల్గొన్నారు.

# వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి



## బీఆర్ఎస్ కార్యకర్తలు అందరూ ఐకమత్యంగా ఉండాలి

**శాయంపేట నేటిధాత్రి:**
భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి వరంగల్ రూరల్ జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ అండ్ బీఆర్ఎస్ పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్రజ్యోతి ఆదేశానుసారం క్షేత్రస్థాయిలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి వివిధ గ్రామాల్లో శాయంపేట మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో గోవింద పూర్ గ్రామకమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపే తానికి వివిధ గ్రామాల్లో పర్యటించి కొద్దినెలల్లో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని అన్ని గ్రామాల్లో పూర్తిస్థాయిలో అన్ని స్థానాలను గెలిపించుకోవాలనే ఉద్దేశంతో ప్రతి ఒక్క కార్యకర్త ఐక్యమత్యంతో కలిసికట్టుగా పనిచేసి మండలంలో బిఆర్ ఎస్ జెండా ఎగుర పిలుపుని చ్చారు.గోవిందపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా దాసి శ్రావణ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నుకో వడం జరిగింది ప్రధాన కార్యదర్శి నర్రా రాజు ఉపాధ్యక్షులుగా బొత్స మహేందర్ బైరి రాజు కుమార్ సంయుక్త కార్యదర్శిగా రాజేశ్వర రావు ప్రచార కార్యదర్శి కల్లూరు సతీష్ మరియు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందిఈ కార్యక్రమంలో మండల కమిటీ కోఆర్డినేట్ సభ్యులు మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ మారేపల్లి నందం మాజీ మండల పార్టీ అధ్యక్షుడు గుర్రం రవీందర్ మాజీ ఎంపీటీసీ ఘోరం మండల అధ్యక్షులు మేకల శ్రీను మాజీ ఎంపీటీసీ విష్ణువర్ధన్ రెడ్డి, గడిపే విజయ్ మాజీ సర్పంచ్ అరికిల్ల ప్రసాద్ బైరి శ్రీను, బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ మండల ముఖ్య నాయకులు మారేపల్లిమోహన్ కరుణ్ బాబు పాల్గొన్నారు.

# గౌతమి పాఠశాలలో బతుకమ్మ వేడుకలు

## వేడుకల్లో పాల్గొన్న కరస్పాండెంట్ మురళీధర్.



**నెక్కొండ, నేటిధాత్రి:**
మండల కేంద్రంలోని గౌతమి విద్యానికేతన్ పాఠశాలలో బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి బతుకమ్మలు పేర్చి తొమ్మిది రోజుల పాటు జరిగే బతుకమ్మ పండుగ విశిష్టతను తెలంగాణ సంస్కృతిని విద్యార్థులకు తెలియజేసేలా ఉపాధ్యాయులు సాంప్రదాయ పద్ధతులను నేర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కల్పన, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వేద స్కూల్లో ముందస్తు బతుకమ్మ సంబరాలు



**శాయంపేట, నేటిధాత్రి :**
శాయంపేట మండలం పెద్దకోడపాక గ్రామంలోని శ్రీవేద పాఠశాలలో మంగళవారం ముందస్తు బతుకమ్మ సంబరాలు విద్యార్థిని విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఉపాధ్యా యుల ఆధ్వర్యంలో విద్యా ర్థులు పాఠశాలలోని బతు కమ్మలను తయారుచేసి బతుకమ్మ ఆటపాటలతో కోలాటాలతో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ్ మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచుల ఆత్మ గౌరవ పండుగ బతుకమ్మ పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ప్రియాంక, వేద, కీర్తి రెడ్డి, సల్మా తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 2న అన్ని గ్రామాలలో గ్రామసభలు ఏర్పాటు చేయాలి

## ఎంపీడీఓ పెద్ది అంజనేయులు



**పరకాల, నేటిధాత్రి :**
మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు మరియు ఫీల్డ్ అసిస్టెంట్లతో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం 2025-26 ఆర్థిక సంవత్సరంలో భాగస్వామ్య ప్రణాళిక పద్ధతిలో ఉపాధి హామీ పనుల ఎంపిక మరియు లేబర్ బడ్జెట్ ఎలా తయారు చేయాలో వారికి అవగాహన కల్పించడం జరిగింది. ఈ సమావేశంలో ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు మాట్లాడుతూ పరకాల మండలంలోని 10 గ్రామపంచాయతీలలో రాబోవు ఆర్థిక సంవత్సరంలో 2 లక్షల 74 వేల 418 పని దినాలు,వాటికి సరిపోవు పనులను గుర్తించాలని మరియు కూలీల ఖర్చుకు గాను 8 కోట్ల 23 లక్షల 20వేల రూపాయలు సామాగ్రి ఖర్చుకు గాను 5 కోట్ల 48 లక్షల 80000 రూపాయలకు గాను లేబర్ బడ్జెట్ అంచనాలు తయారు చేయవలసిందిగా ఆదేశించడం జరిగింది. అక్టోబర్ 2 న అన్ని గ్రామాలలో లేబర్ బడ్జెట్ కొరకు ప్లానింగ్ ప్రాసెస్‌లో భాగంగా అన్ని గ్రామాలలో గ్రామసభలు ఏర్పాటు చేయాలని మరియు నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారము పరకాల మండలంలోని 10 గ్రామపంచాయతీలలో లేబర్ బడ్జెట్లో పనులు ఎంపిక చేసి గ్రామపంచాయతీ తీర్మానాలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ఇమ్మడిభాస్కర్,ఏపిఓ ఇందిర,టెక్నికల్ అసిస్టెంట్ సుమలత,పంచాయతీ కార్యదర్శులు ల,ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# "ఎంఈఓ" లకు వడుప్సా నేతల సన్మానం



**నేటిధాత్రి, వరంగల్ తూర్పు :**
ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన వరంగల్, ఖిలా వరంగల్ మండలంల ఎంఈఓ లు గంప అశోక్ కుమార్, వి. ప్రసాద్ లను వడుప్సా వరంగల్ డివిజన్ కమిటీ నేతలు వరంగల్ ఎంఈఓ కార్యాలయంలో సోమవారం పుష్ప గుచ్ఛం ఇచ్చి, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర సలహాదారు కె భూపాల్ రావు, వరంగల్ డివిజన్ అధ్యక్షులు బొల్ల%శీ% కనకయ్య, సెక్రటరీ విలియమ్స్, కోశాధికారి సుధీర్, డివిజన్ సలహాదారు విద్యాసాగర్, ఉపాధ్యక్షులు రాజు, జి సురేష్, జాయింట్ సెక్రటరీ నసీర్, కన్వీనర్ ఖలీల్, లీగల్ కన్వీనర్ ఉస్మాన్, అకాడమిక్ కన్వీనర్ అశోక్, కన్వీనర్ వెంకటేశ్వర్ రెడ్డి, టి.వెంకటేశ్వర్లు, సమీర్, లియాకత్ అలీ, మురళి, గౌస్ తదితరులు పాల్గొన్నారు,

# గాంధీ జయంతి సందర్భంగా నర్సంపేటలో నాన్ వెజ్ నిషేధం

## నోటీసులు జారీచేసిన మున్సిపల్ కమిషనర్.



**నర్సంపేట, నేటిధాత్రి :**
గాంధీ జయంతి వేడుకలను పురస్కరించుకొని నర్సంపేట పట్టణంలో నాన్ వెజ్ క్రయవిక్రయాలు, హొటల్ లలో వంటకాలను



నిషేధిస్తున్నట్లు సంబంధిత యాజమాన్యాలకు నోటీసులు జారీ చేసినట్లు నర్సంపేట మున్సిపాలిటీ కమిషనర్ ఈసంపల్లి జోనా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ జయంతి వేడుకల సందర్భంగా పట్టణంలో గల వివిధ రకాల మాంసం, చికెన్,మటన్,చేపలు విక్రయ దుకాణం యజమానులు, హొటల్ యాజమాన్యాలు నాన్ వెజ్ నిషేధించాలని తెలిపారు. ఆదేశాలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా కమిషనర్ హెచ్చరించారు.

# ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉచిత శిక్షణా కార్యక్ర మాలు

## స్టెప్ సమన్వయకర్త కందగట్ల గోపాల్

**శాయంపేట, నేటిధాత్రి:**
ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉచిత శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది ఎడ్యుకేటర్స్ పేరెంట్స్ (స్టెప్) ఆద్వర్యంలో అక్టోబర్ 4,5,6 మూడు రోజులపాటు ఉపాధ్యాయు లకు, విద్యార్థులకు ఉచిత వ్యక్తిత్వశిక్షణా తరగతులను నిర్వహిస్తున్నామని వరంగల్ విభాగం స్టెప్ సమన్వయకర్త కందకట్లగోపాల్ తెలిపారు. విద్యార్థులలో ఉన్న మానసిక ప్రవర్తనా లోపాలను సరిచేసి, వారిలో ఆత్మ విశ్వాసం నింపి తద్వారా వారిని మంచి పౌరులుగాతీర్చి దిద్దడానికి ప్రతీ ఉపాధ్యాయుడు వ్యక్తిత్వ వికాస మార్గదర్శకులుగా తీర్చిదిద్దడానికి ఈ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నా మని వీటిని గుంటూరు జిల్లాలోని తుళ్లూరు మండలంలో గల నెక్కల్లు గ్రామం లో ఉన్న ధ్యాన మందిరంలో 3రోజుల పాటు నిర్వహిస్తున్నామని తెలిపారు .ఇందులో పాల్గొనే ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఉచిత వసతి, భోజనం ఏర్పాటు చేయడంతో పాటు మెటీరియల్ మరియు సర్టిఫికెట్ ఇవ్వబడుతుంది. 3 రోజులకు సరిపడే దుస్తులు, బెడ్ షీట్స్ తీసుకొని రావాలి విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు కూడా రావచ్చని కోరుతున్నారు .ఈ శిక్షణా కార్యక్రమములో పాల్గొనే ఉపాధ్యాయులు, విద్యార్థులు కందకట్ల గోపాల్ ఫోన్ నంబర్ 9392213311 ఫోన్ చేసి తమ పేర్లను నమోదు చేసుకోగలరని కోరడం జరిగింది.



# హన్మకొండ జిల్లా కోర్టులో స్వచ్ భారత్ దివాస్

## పాల్గొన్న హన్మకొండ జిల్లా ఇన్చార్జి ప్రధాన న్యాయమూర్తి బి.అపర్ణా దేవి




**హన్మకొండ, నేటిధాత్రి (న్యాయ విభాగం):-**
హన్మకొండ జిల్లా కోర్టు ఆవరణలో మంగళవారం రోజున స్వచ్ భారత్ దివాస్ కార్యక్రమం హన్మకొండ జిల్లా న్యాయ సేవాదికార సంస్థ ఆధ్వర్యంలో జరిగింది. దీనికి జిల్లా ఇన్చార్జి ప్రధాన న్యాయమూర్తి అండ్ జిల్లా న్యాయ సేవాదికార సంస్థ చైర్మన్ బి.అపర్ణా దేవి గారు, మరియు జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి జె.ఉపేందర్ రావు మరియు ఇతర న్యాయమూర్తులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా ప్రజలందరు తమ పరిసరాలాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు.ఇట్టి కార్యక్రమంలో హన్మ కొండ జిల్లా బార్ అసోసియేషన్ ప్రతినిధులు, మరియు న్యాయవాదులు,కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు

## పండుగలు మత సామరస్యానికి, ఐక్యతకు నిదర్శనం : ప్రిన్సిపాల్ కాశిరెడ్డి ఆదిరెడ్డి



**భీమదేవరపల్లి, నేటిధాత్రి :**
దసరా సెలవులు బుధవారం నుంచి ప్రారంభం కానుండడంతో మంగళవారం మండలంలోని ముల్కనూర్ ఎస్.ఆర్.కే స్కూల్లో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, మహిళా ఉపాధ్యాయులు రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి ఆటపాటలతో అలరింపజేశారు. విద్యార్థులు రంగురంగుల దుస్తులతో ఆకట్టుకున్నారు. మహిళ ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థినిలు బతుకమ్మ ఆడారు. స్కూల్లో స్పీకర్ల సహాయంతో బతుకమ్మ పాటలు పెట్టుకొని ఉత్సాహంగా పండుగ జరుపుకున్నారు.
ఈ సంద ర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ కాశిరెడ్డి ఆదిరెడ్డి మాట్లాడుతూ, పండుగలు మతసామరస్యానికి, ఐక్యతకు నిదర్శనం అని అన్నారు. పంచభూతాలలో ప్రకృతిని కాపాడి, దైవంగా భావించే పండుగలలో బతుకమ్మ పండుగ ప్రముఖమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం కవిత, ఉమామహేశ్వరి, శృతి, ఎం. అశ్విని, భీమేశ్వరి, జి. అశ్విని, అస్మా, అభిలాష్, రామకృష్ణ, శోభ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్ఎఫ్ నూతన జిల్లా కన్వీనర్‌గా మచ్చ పవన్



**హనుమకొండ, నేటిధాత్రి :**
హనుమకొండ, జిల్లా కన్వీనర్ గా వేలం పెల్లి గ్రామానికి చెందిన మచ్చ పవన్ నూ ఎన్నుకున్నట్టు బహుజన స్టూడెంట్స్ యూనియన్ బి ఎస్ యు ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మంద సురేష్ ప్రకటించడం జరిగింది. కమిటీని ఉద్దేశించి సురేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అనేక హామీలు ఇచ్చి అమలు చేయకపోవడంలో విఫలమైందన్నారు. విద్యాశాఖకు మంత్రిని కేటాయించకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి కాలయాపన చేయడం సరికాదన్నారు రాష్ట్రంలో స్కూళ్లల్లో కాలేజీలలో ఫీజులు నియంత్రణ కమిటీని ఏర్పాటు చేసే విధంగా చొరవ తీసుకోవాలని కోరారు విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఐదు లక్షల విద్య అర్హత కార్డు అమలు చేయాలన్నారు.
ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు కమిటీని ఉద్దేశించి అనేక సమస్యలపై మంద సురేష్ మాట్లాడడం జరిగింది.

# గ్రామ మంచినీటి సహాయ కులకు శిక్షణ



**శాయంపేట, నేటిధాత్రి:**
శాయంపేట మండల కేంద్రంలో గల మిషన్ భగీరథ అధికారు లచే గ్రామ మంచినీటి సహాయ కులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటుచేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో భాగంగా మంగళవారం సింగిల్ ఫేస్ త్రీ ఫేస్ మోటార్లు, ప్యానెల్ బోర్లు గురించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం మొత్తం నాలుగు రోజులు ఏర్పాటు చేయడం జరిగింది రెండవ రోజు(3/10/24) వాటర్ క్వాలిటీ గురించి, మూడవ రోజు(04/10/24) చేతిపంప్స్ నిర్వహణ, నాలుగ వ రోజు (05/10/24)ప్లంబింగ్, పైప్లైన్ లీకేజీ నల్ల కనెక్షన్లు గురించి ట్రైనింగ్ ఇవ్వడం జరగుతుంది. ఈ కార్యక్రమం లో మిషన్ భగీరథ అధికారి డి ఈ ఈ మధు కుమార్, ఏ ఈ ఈ ఇంట్ల వెంకటేష్ ఏ ఈ ఈ గ్రిడ్ వహీద్ ముఖ్య అతిథిగా ఎంపీడీవో ఫణి చంద్ర, ఎం పి ఓ రంజిత్ పాల్గొన్నారు.

# బాలాజి పాఠశాలలో ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు



**నర్సంపేట, నేటిధాత్రి :**
నర్సంపేట పట్టణంలోని అక్షర ద స్కూల్ అలాగే బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ లో ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు నూతన వస్త్రాలు ధరించి తిరొక్క పులతో బతుకమ్మను అలకరించి కోలాటాలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాలాజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, సెక్రటరీ డాక్టర్ రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణా ఆడబిడ్డలు అత్యంత ఆసక్తిగా ఎదురు చూసే వేడుక బతుకమ్మ అని అన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల జీవన విధానానికి ప్రతీక బతుకమ్మ పండుగను తొమ్మిది రోజుల పాటుభక్తి శ్రద్ధలతో చేసుకుంటారన్నారు. ఈ నేపథ్యంలో రంగుల రంగుల పూలతో తెలంగాణా పల్లెలు కళ కళలాడుతాయని తెలిపారు. ఆడపడుచులు, యువకులు, పిల్లలు, పెద్దలు తమ ఆనందాన్ని చూపే కన్నుల పండుగగా తెలంగాణ ప్రజలకు ప్రకృతిని అరాధించే పెద్ద పండుగ ఈ బతుకమ్మ పండుగ అని చెప్పారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. జ్యోతి గౌడ్,అక్షర స్కూల్ ప్రిన్సిపాల్ భవాని, సెక్రటరీ డాక్టర్ రాజేశ్వర్ రెడ్డి,ఉపాధ్యాయ బృదం, విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**పర్వతగిరి, నేటిధాత్రి :**
వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామానికి చెందిన అలుగునూరి సమ్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ఆర్థిక సహాయంగా 50 కేజీల బియ్యం అందించి అనంతరం ఇదే గ్రామానికి చెందిన ఇల్లందుల అంకుష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ఆర్థిక సహాయంగా 50 కేజీల బియ్యం అందజేసిన వడ్లకొండ మాజీ సర్పంచ్ అమడగాని, రాజు యాదవ్, ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ ఉప్పలయ్య, బైరి ఎల్లయ్య, దాడి సదానందం, బైరి వెంకన్న మరియు కుటుంబ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కల్లెడ గ్రామం దళితవాడలో నీటి సమస్య

## గత వారం రోజుల నుండి నీళ్ల సమస్యలు పట్టించుకోని అధికారులు



**పర్వతగిరి, నేటిధాత్రి :**
వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని కల్లెడ గ్రామంలో గత ఏడు రోజుల నుండి వాటర్ రాక పోవడంతో అంబేద్కర్ దళిత ఎస్సీ కాలనీలో ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు గ్రామంలో ఉన్న బోరు ద్వారా నీటి సరఫరా చెయ్యక లేకపోవడంతో బిందెలతో పొలాల వద్దకు వెళ్లి తెచ్చుకున్న పరిస్థితి ఏర్పడింది అధికారులు గ్రామ పంచాయతీ సిబ్బంది కిఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకోకపోవడం తో వాటర్ ట్యాంక్‌ల ద్వారా ఎస్సీ కాలనీ ప్రజలు కొనుక్కునే పరిస్థితి ఏర్పడింది సిబ్బంది వృద్ధులు చాలా ఇబ్బందులు పడుతున్నారు ఇప్పటికైనా గ్రామంలో ఉన్న బోరు ద్వారా నేటి సరఫరా చేయాలని ఎస్సీ కాలనీ ప్రజలు కోరుతున్నారు పట్టించుకోని అధికారులపై ఉన్నంత అధికారులు చర్య తీసుకోవాలి లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనచేయాల్సిన అవసరం కూడా ఉంటుంది మూగజీవులు కూడా నీళ్లు లేక చాలా ఇబ్బంది పడుతున్నాయి కల్లెడ గ్రామ ప్రజలను తక్షణమే నీటి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

## జిల్లా పరిషత్ హై స్కూల్లో బతుకమ్మ సంబరాలు



**నేటిధాత్రి, కథలాపూర్ :**
తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా కథలాపూర్ జెడ్.పి. హెచ్.ఎస్ హైస్కూల్లో బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో పాఠశాలకు విచ్చేసి ఈ బతుకమ్మ పండగ ఆనందోత్సాహాల మధ్య చాలా ఘనంగా నిర్వహించారు ఈ పండుగను ఇలా పాఠశాలలో జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు అర్జున్, మరియు ఉపాధ్యాయులు శశిధర్ వెంకటేశం, దరందీప్, ఏడుకొండలు, అశోక్, రవీందర్, సుమన్, నీలిమ, లక్ష్మి, రాజ్యలక్ష్మి,ఉమా, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ వేణి పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు




**నస్పూర్, (మంచిర్యాల), నేటిధాత్రి:**
మంచిర్యాల జిల్లా నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీకృష్ణవేణి హై స్కూల్ లో మంగళవారం బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బత్తిని దేవన్న మాట్లాడుతూ మన తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడడానికి పూలను దైవంగా ఆరాధించే పండుగ బతుకమ్మ అమావాస్య రోజు నుండి తొమ్మిది రోజు ల పాటు ఎంతో ఉత్సాహంగా వేడుకలు జరుపుకుంటారు. మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మను అలంకరించి గౌరీదేవిని పూజించి ఆటపాటలతో సంబరాలు చేసుకున్నారు తంగేడు, గునుగు,బంతి, చామంతి, కట్ల, మొల్ల, సీత జడలు, రుద్రాక్ష, మందార, పారిజాతము, కమలము, తామర, గన్నేరు, వంటి రంగుల పూలచే అలంకరించి ఆటపాటలతో బతుకమ్మ ఆడుకుంటారు. చివరి రోజు సద్దుల బతుకమ్మ వీడ్కోలు పలికి సత్తులు వాయినం గా స్త్రీలు ఇచ్చి పుచ్చుకుంటారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని పరామర్శించిన వెలిచాల రాజేందర్ రావు



**సిరిసిల్ల /కరీంనగర్, (నేటిధాత్రి):**
తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి, కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తం రెడ్డి ఇటీవల మృతి చెందారు. ఈ నేపథ్యంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు హైదరాబాద్ లోని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇంటికి వెళ్లి పరామర్శించారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డితో పాటు వారి కుటుంబ సభ్యులతో రాజేందర్ రావు మాట్లాడారు. పురుషోత్తం రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. మంత్రి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించాలని వేడుకున్నారు. ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ తో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

## పైలెట్ ప్రాజెక్టు ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి



**భద్రాచలం, నేటిధాత్రి :**
కాంగ్రెస్ ప్రభుత్వం 119 నియోజవర్గలలో ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఫ్యామిలీ డిజిటల్ కార్డ్స్ పైలెట్ ప్రాజెక్టును రూపొందించిన ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క ఈ పైలెట్ ప్రాజెక్టు భాగంగా భద్రాచలం నియోజవర్గం నుండి మారుమూల ప్రాంతమైన పులి గుండాల గ్రామపంచాయతీ ఫ్యామిలీ డిజిటల్ కార్డ్స్ పైలెట్ ప్రాజెక్టుకు సెలెక్ట్ అవ్వడం చాలా సంతోషంగా ఉంది అన్ని మీ దుమ్ముగూడెం మండలకాంగ్రెస్ అధ్యక్షులు లంక శ్రీనివాసరావు(అబ్బులు )అన్నారు. ఈ కార్యక్రమాన్ని గ్రామస్తులందరూ అందుబాటు ఉండి సద్వినియోగం చేసుకోవాలని కోరడమైనది. ఇది రాష్ట్ర ప్రజలందరికీ మంచి శుభ సూచకమైనది కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ప్రజల నేస్తం కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ప్రజా పాలన మీ మండలకాంగ్రెస్ అధ్యక్షులు లంక శ్రీనివాసరావు(అబ్బులు).

## భవన నిర్మాణ సంఘము సమావేశం



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి :**
తంగళ్ళపల్లి మండలం నేరెళ్ల మరియు మదనపల్లి సుతారి కార్మిక సంఘ సమావేశాలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు ఆధ్వర్యంలో పలు సమస్యలపై చర్చించడం జరిగింది అలాగే మానేరు వాగు పక్కనే ఉన్నప్పటికీ ఇసుక లేక కార్మికులు పనికి దొరకగా పస్తులు పడుతున్నారని వెంటనే సంబంధిత అధికారులు ఇసుక పర్మిషన్లు విరివిగా ఇవ్వాలని తంబు సిస్టం రద్దుచేసి ఆన్లైన్ విధానాన్ని ప్రారంభించాలని కార్మికులకు పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేయాలని కార్మికులకు సహజ మరణంకు 5 లక్షల రూపాయలు యాక్సిడెంట్‌కు 10 లక్షల డెలివరీ 60 వేలు మ్యారేజ్‌కి లక్ష రూపాయలు ఇవ్వాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో బదనపల్లి సుతారి సంఘం అధ్యక్షులు కరుణాకర్ నేరెళ్ల సుతారి సంఘం అధ్యక్షులు లక్ష్మీ నరసయ్య బట్టు రాజు బాలయ్య రవి వెంకటేష్ బదనపల్లి నేరెళ్లభవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

## టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుని కలిసిన అభినందనలు తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి :**
తంగళ్ళపల్లి మండల కేంద్రం నుండి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నూతనంగా నియమితులైన టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు అలాగే మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రవీణ్‌ను జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా నియమించాలని కోరుతూ తన బయోడేటా పార్టీకి అందించినట్లు తెలుపుతూ పార్టీకి అందించిన సేవల కార్యక్రమాల పూర్తి వివరాలను వివరిస్తూ తన పేరును పరిశీలించాలని కోరడం జరిగిందని స్పందించిన అధ్యక్షులు కష్టకాలంలో పార్టీకి పనిచేసిన వారిని గుర్తించి వారికి ప్రభుత్వం వారికి తగిన గుర్తింపు ఇస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగ్ గౌడ్ డైరెక్టర్లు పొన్నాల పరశురాములు ఆరేపల్లి బాలు గుగ్గిల రాములు కాంగ్రెస్ పార్టీ మానవ హక్కుల యువజన విభాగం జిల్లా అధ్యక్షులు గుగ్గిళ్ల భరత్ గౌడ్ విక్కీ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా కిసాన్ మహాసభ జిల్లా కన్వీనర్‌గా రమణారెడ్డి ఎన్నిక



**భూపాలపల్లి, నేటిధాత్రి :**
ఆల్ ఇండియా కిసాన్ మహాసభ ఏఐకేఎం జిల్లా కన్వీనర్‌గా పులి రమణారెడ్డినీ టేకుమట్ల మండల కేంద్రంలో రైతుల సమస్యల పరిష్కారం కోసం. ఎఐకెఎం రైతు సంఘం భూపాలపల్లి జయశంకర్ జిల్లా కన్వీనర్‌గా పులి రమణారెడ్డిని నియమిస్తూ నియామక పత్రాన్ని అందించిన సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్ ఈ సందర్భంగా పులి రమణారెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను నియమించిన మల్లేష్ కి విప్లవ అభినందనలు తెలియజేస్తున్నాను. జిల్లా రైతన్న సమస్యల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలకువ్యతిరేకంగా పోరాటం చేస్తానని అన్నారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కసర వేణు కుమార్, చంద్రగిరి శంకర్ పాల్గొన్నారు.

## ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు



**గంగాధర, నేటిధాత్రి :**
మండలంలోని వివేకానంద, సురభి, నరేంద్ర పాఠశాలలు, గంగాధర ప్రభుత్వ పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మంగళవారం ముందస్తు సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మను అందంగా పేర్చారు. పాఠశాల, కళాశాల ఆవరణలో ఉపాధ్యాయులు విద్యార్థులు సంతోషంగా బతుకమ్మ ఆట ఆడారు. బతుకమ్మ పండుగ విశిష్ట గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. కార్యక్రమంలో పాఠశాలల యాజమాన్యం పర్రెం లక్ష్మారెడ్డి, గుడి అనంతరెడ్డి, నర్సింగారావు, చిప్ప వీరేశం, చిప్ప వీరనర్సయ్య , గంగాధర రాజేశం, గుజ్జుల గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడుగా వల్లాజి కుమారస్వామి



**భద్రాచలం, నేటిధాత్రి :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం పట్టణంలో అక్టోబర్ 1 నా నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. ఈ ఎన్నిక జిల్లా నాయకులు కొంగర శ్రీనివాసు, పట్టణ గౌరవాధ్యక్షులు ఎం. వెంకటేశ్వర్లు , ఏ . సత్యనారాయణ, ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణ నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడుగా వల్లాజి కుమారస్వామి నీ ఏకగ్రీవంగా ఎంపిక జరిగింది. ప్రధాన కార్యదర్శి సోమనపల్లి నాగేశ్వరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ వెలకంటి. రఘునాథ బాబు, ఉపాధ్యక్షులు ఆదిమూలం, శ్రీకాంత్, కోశాధికారి మల్యాల. శ్రీనివాసు , ఎలమందల ఉపేందర్, సహాయ కార్యదర్శి ఎలమందల ప్రవీణ్, ప్రచార కార్యదర్శి కొలిపాక సుబ్బారావు, కొండేటి రమేష్, సంయుక్త కార్యదర్శి కోంద్రు వెంకటేశ్వర్లు, మరియు కార్యవర్గ సభ్యులు పి.సత్యనారాయణ, వీరన్న, పెద్దిరాజు, అశోక్ తదితరులతో ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది.

## విద్యార్థులకు బహుమతుల అందజేసిన ప్రిన్సిపాల్



**పరకాల, నేటిధాత్రి :**
మంగళవారం కళాశాలలో ఇంటర్మీడియట్ ఫలితాల్లో తెలుగు సబ్జెక్టులో ఉత్తమ ఫలితాలు సాధించిన మొదటి సంవత్సరం విద్యార్థులు ఎన్. ప్రకృతి 94/100,బండి శాయిశివ 94/100, నిఖిత 94/100,రెండవ సంవత్సరంలో కె.పల్లవి 98/100 లు మార్కులు సాధించినందుకు గాను ప్రోత్సాహకంగా తెలుగు అధ్యాపకురాలు ఆకుల రమాదేవి, ప్రిన్సిపాల్ కె సంపత్ కుమార్ చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులను పంపిణి చేసారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కె సంపత్ కుమార్ విద్యార్థులను అభినందించి,ప్రత్యేక చొరవతో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు రావడానికి కృషి చేయడమే కాకుండా వారిని ప్రోత్సహించడం కోసం బహుమతులను అందజేస్తున్న కళాశాల తెలుగు అధ్యాపకురాలు ఆకుల రమాదేవి ని అభినందించారు. అనంతరం ప్రతి విద్యార్థికి ఇంటర్మీడియట్ దశ అనేది చాల కీలక మని,ఈ దశలో క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పరకాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె సంపత్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఆర్ మాధవి,మహిపాల్ రెడ్డి, సి హెచ్ కృష్ణ మోహన్, ఆర్ లత, కె భవాని,బి రాజు,బి సునిల్ కుమార్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**శ్రీరాంపూర్, (మంచిర్యాల), నేటిధాత్రి:**
స్వతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ యొక్క పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని కీర్తిశేషులు వానమమలై సత్యనారాయణ చార్యులు 1984 వ సం"లో మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ప్రాంతంలో స్థాపించబడిన శ్రీ భగత్ సింగ్ విద్యా మందిర్ లో చదువుకున్న (1998-99) పూర్వ విద్యార్థులు 25 సంవత్సరాల తర్వాత నస్పూర్ లోని సింగరేణి ఫంక్షన్ హాల్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని జరుపుకున్నారు. తొలుత తమతో చదువుకొని మరణించిన స్నేహితులను గుర్తు చేసుకుని వారి ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఆ పిమ్మట ఉపాధ్యాయులతో కలిసి ఆనందోత్సాహాల నడుమ గత జ్ఞాపకాలను, అనుభవాలను ఒకరితో ఒకరు పంచుకున్నారు. ప్రస్తుతం తాము చేస్తున్న వ్యాపారాలను, ఉద్యోగాలను పరిచయం చేసుకున్నారు. ఒకరినొకరు వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వయస్సును మరిచి విద్యార్థి దశలోకి వెళ్లి ఆటపాటలతో ఆనందంగా గడిపారు. అనంతరం తమకు పాఠాలు బోధించి, విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపకలను అందజేశారు. పిదప సహపంక్తి భోజనాలు చేశారు. 25 సంవత్సరాల తర్వాత కలిసి చదువుకున్న మిత్రులందరూ ఒకచోట కలుసుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మిత్రులతో కలిసి మరెన్నో కార్యక్రమాలు చేసుకుంటామని నిర్వాహాలు ఆశాభవం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు



**కొండపాక, నేటిధాత్రి :**
సిద్దిపేట జిల్లా కొండపాక మండలం దమ్మక్క పల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాల ప్రాధానోపాధ్యాయులు నర్ర రామచంద్రా రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు బతుకమ్మ సంబరాలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థులకు చదువుతోపాటు సాంస్కృతి సాంప్రదాయాలను నేర్పించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. విద్యార్థులు రంగురంగుల పూలను తీసుకువచ్చి తీరక్క బతుకమ్మలను పేర్చి పాట పాడుతూ ఆటలాడి సంబరాలు జరుపుకున్నారు. నేటి బాలల రేపటి భావి భారత పౌరులు కాబట్టి ప్రతి విషయాన్ని ప్రాథమిక దశ నుండే అలవర్చుకోవాలన్నారు. మట్టిని బొడ్డెమ్మగా వేసి, పూలను బతుకమ్మగా పేర్చి కొలుచుకునే గొప్ప సాంప్రదాయం భారతీయులుగా మనకే దక్కిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్క తల్లిదండ్రి పిల్లలకు మానవయ్య విలువలు అర్థమయ్యేలా పండుగల సంస్కృతిని వివరించాలని కోరారు. బతుకమ్మ పండుగ సమయాలలో సెలవుల వల్ల చిన్న పిల్లలను చెరువుల వద్దకు తీసుకెళ్లినప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.


## ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల సర్వేను పరిశీలించిన ఎంపీఓ



**జైపూర్, నేటిధాత్రి:**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని జైపూర్, వెంకటరావుపల్లి, నర్వ గ్రామ పంచాయతీలను మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు మంగళవారం ఎంపీవో శ్రీపతి బాబురావు సందర్శించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తు సర్వేను పరిశీలించారు. సర్వేను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఎల్ఆర్ఎస్ సర్వే పూర్తికాని ప్లాట్‌కి ఎలాంటి నిర్మాణ అనుమతులు ఇవ్వబడవని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీపతి బాబురావు, వివిధ గ్రామల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ డిగ్రీ అడ్మిషన్ల గడువు పెంపు

**చివరి తేదీ ఈ నెల 15 వరకు పొడిగింపు.**



**నర్సంపేట,నేటిధాత్రి :**
డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ డిగ్రీ (బీ.ఏ/ బీ.కాం/బీ.ఎస్సీ) కోర్సుల్లో 2024-25 విద్యా సంవత్సరం ప్రవేశాల గడువును ఈ నెల 15 వరకు పొడగించినట్లు నర్సంపేట ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మల్లం నవీన్, అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ వి.పూర్ణచందర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆయా కోర్సుల్లో స్టడీ సెంటర్లలో చేరడానికి విద్యార్హతలు, ఓపెన్ ఇంటర్, రెగ్యులర్ ఇంటర్, ఐ టి ఐ, డిప్లమా, వివరాలకు www.braouonline.in; www.braou.ac.inలో పొందొచ్చని వెల్లడించారు. ద్వితీయ, తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు కూడా ట్యూషన్ ఫీజును ఈ నెల 15 వరకు చెల్లించాలని, అంతకు ముందు చేరిన విద్యార్థులు సకాలంలో ఫీజు చెల్లించలేక పోయిన వారు కూడా ఈ తేదీలోపే ట్యూషన్ ఫీజును ఆన్ లైన్‌లో చెల్లించాలని తెలిపారు. పూర్తి సమాచారం కొరకు, ఆన్ లైన్‌లో నమోదు తదితర అంశాలపై సందేహాలుంటే సమీపంలోని అధ్యయన కేంద్రంలో సంప్రదించాలని లేదా హెల్ప్ డెస్క్ నంబర్లు: 9949371969 టోల్‌ఫ్రీ నెం. 7382929577/9133297849లో సంప్రదించొచ్చని వారు సూచించారు.

## ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు



**ఇబ్రహీంపట్నం, నేటిధాత్రి :**
మండలంలోని వర్ష కొండ గ్రామంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ వేడుకల్లో భాగంగా విద్యార్థిని విద్యార్థులు వివిధ రకాల గుణగ పువ్వులతో అందంగా బతుకమ్మను అలంకరించారు అనంతరం డీజే చప్పట్లతో విద్యార్థి విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు ఆడి పాడారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రసాద్ సెకండరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి రాజేందర్, మరియు ఉపాధ్యాయులు, జి శ్రీనివాసరావు, డి శివకృష్ణ, టి ఇమ్మానుయేల్, ఎస్ మమత, పి సునీత, ఎండి ఇబ్రహీం, జె అశోక్, ఎస్ మల్లికార్జున్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో ముందస్తు బతుకమ్మ వేడుకలు



**దుగ్గొండి, నేటిధాత్రి :**
దుగ్గొండి మండలంలోని రేకంపల్లి గ్రామంలో గల లిటిల్ ఫ్లవర్ స్కూల్ లో ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ గట్టి కొప్పుల విజేందర్ మాట్లాడుతూ తీరక్క పూలతో పేర్చి దేవతగా పూజించే ఏకైక పండుగ బతుకమ్మ పండుగ అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు ప్రపంచ దేశాలలో బతుకమ్మ పండుగ వేడుకలు నిర్వహిస్తుంటారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మలు పేర్చి పాటలు ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం అనిత, జీవన్,రాధిక,సాధిక,శ్రావణి, కొమురయ్య,విష్ణు,సుధాకర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్లే స్కూల్ ప్రారంబోత్సవం చేసిన పత్తి కుమార్



**కాప్రా, నేటిధాత్రి :**
కాప్రాలో బి వి ఎన్ లిటిల్ చాంప్స్ ప్లే స్కూల్ చైర్మన్ మురళీ కృష్ణ డైరక్టర్లు ఎం డి రెహమాన్ శ్రీనివాస్ రావు పిలుపుమెరకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంబోత్సవం చేసిన మేడ్చల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పత్తి కుమార్ ఈకార్యక్రమంలో సతీష్ యాదవ్ లక్ష్మి సాయిలు పాల్గొన్నారు. ఈసందర్బంగా పత్తి కుమార్ మాట్లాడుతు చిన్నపిల్లలు ఎధుగే క్రమంలో ప్లే స్కూల్ చాల వరకు ఉపయోగ పడుతాయి అని అన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు



జైపూర్, నేటిధాత్రి:
జైపూర్ జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు అందరూ కలిసి ఒక చోట బతుకమ్మలను పేర్చి ఆట,పాటలతో ముందస్తు సంబరాలు జరుపుకున్నారు. బతుకమ్మలను పేర్చిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రధానోపాధ్యాయులు అలెస్ మాధుర్య పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న అడ్లూరి



గొల్లపల్లి, నేటిధాత్రి:
గత ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్. జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి మండలం దమ్మన్నపేట గ్రామంలోని చిన్నయ్య దేవుని వద్దకు వెళ్లే రోడ్డు చెడిపోయి అటువైపు వెళ్లడానికి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలుపగా నేను గెలవగానే రోడ్డు వేయించుతానని గ్రామ ప్రజలకు మాట ఇవ్వడం జరిగింది. గ్రామ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అట్టి రోడ్డుకు ప్రస్తుతం మట్టి పోయడానికి నిధులు మంజూరు చేయగా ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపు మేరకు మంగళవారం రోజున కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్ తో కలిసి మట్టి రోడ్డు పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది. ఇచ్చిన మాట ప్రకారం రోడ్డుకు నిధులు సమకూర్చినటువంటి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ కు మండల నాయకులకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ భీమ సంతోష్, మాజీ సర్పంచ్ సత్యనారాయణ గౌడ్, ప్రవీణ్, గ్రామ శాఖ అధ్యక్షులు మామిడిపల్లి రమేష్, బొలిశెట్టి నరేష్, రాజు మల్లేశం, బంగుడుపు తిరుపతి, రాజు రాజేందర్, రాజు రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు 5000 బోనస్ అమలు చేయాలి

**ఏఐసిసిటీయు జిల్లా కన్వీనర్ చంద్రగిరి శంకర్**



భూపాలపల్లి, నేటిధాత్రి :
కాంట్రాక్టు కార్మికులకు 5000 బొనస్ ఆశ చూపించి కనీస వేతన అమలును రాష్ట్ర ప్రభుత్వం తుంగలో తొక్కిందని ఏఐసిసిటీయు జిల్లా కన్వీనర్ చంద్రగిరి శంకర్ మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులకు ప్రతి ఒక్కరికీ వ్యత్యాసాలు లేకుండా పండగ బోనస్ ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లును రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి కార్మిక వ్యతిరేక విధానాల అమలు చేసి ప్రభుత్వ రంగ సంస్థలను ఆస్తులను సహజ వనరులను ఖనిజ సంపదను కార్పొరేట్ సంస్థలకు అమ్మినారనీ ,29 చట్టాలను నాలుగు కోట్లుగా మార్చి 40 కోట్లు కార్మిక వర్గ సంఘం హక్కు సమ్మె హక్కు పై దాడికి దిగిందనీ ,కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోర్టులను రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్రంలో ఈ కోడ్ల ను అమలు చేయకుండా అసెంబ్లీ తీర్మానం చేయాలని, పౌరుల స్వేచ్ఛ ప్రశ్నించే గొంతులో సంస్థలను ఉద్యమాలను అణిచివేసే మూడు కి వెళ్ళాలనీ ,చట్టాలు సవరణలను రద్దు చేయాలని, బీడీ కార్మికులకు కలిసివేతను జీవోను ఫైనల్ చేయాలనీ ,కాంగ్రెస్ ప్రభుత్వ చేయూత పథకం కింద ఇచ్చిన హామీ ప్రకారం నెలకు 4 పెన్షన్ అమలు చేయాలని ,కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ స్కీం వర్కర్లకు కనీసం వేతనం 26,000 ఇవ్వాలని ,చట్టబద్ధత హక్కులను అమలు చేయాలని ,రాష్ట్రంలో 75 షెడ్యూల్ రంగాల కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతన జీవో విడుదల చేయాలని, ఎస్సీ బీసీ ఎస్టీ హాస్టల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ,కేజీబీవీ మోడల్ యు ఆర్ ఎస్ స్కూల్ లలో పని చేయు కార్మికులకు 26,000 కనీస వేతనం పిఎఫ్ ఈఎస్ఐ పెన్షన్ రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, గ్రామపంచాయతీ ,విద్యుత్తు, మిషన్ భగీరథ ,విద్య ,వైద్య, తదితర రంగాల ప్రభుత్వ రంగ సంస్థల్లో పని చేయు అన్ని రకాల కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఆటో మోటార్, హమాలి తదితర రంగాల సంక్షేమ బోర్డులో ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో పర్మనెంట్ కార్మికులను తగ్గించి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను నియమిస్తున్నారని, సమాన పనికి సమాన వేతనం, లేదా కనీస వేతనం జరగడం లేదనీ ,ఇతర చట్టబద్ధత అప్పులు లేవనీ ,ఆశ, అంగన్వాడి ,మధ్యాహ్న భోజనం ,కేజీబీవీ ,తదితర కేంద్ర ప్రభుత్వ సంస్థలలో పనిచేస్తున్న కార్మికులను వెట్టి చాకిరితో పని చేపిస్తున్నారనీ, కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కారం చేయాలని చంద్రగిరి శంకర్ కోరారు.

# ఆటలతో శారీరక, మానసిక దృఢత్వం

**టాలెంట్ క్రికెట్ లీగ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే తెల్లం,సీఐ అశోక్..**



భద్రాచలం, నేటిధాత్రి :
ఆటలతోనే ఆరోగ్యం సాధ్యమని క్రీడలతో శారీరక మానసిక దృఢత్వం ఉంటారని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ములకపాడు హాస్పిటల్ క్రీడా మైదానంలో దుమ్ముగూడెం టాలెంట్ క్రికెట్ లీగ్ ఆయన దుమ్ముగూడెం సిఐ అశోక్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..యువ దశ నుంచే క్రీడలు ఆడితే శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారవుతారన్నారు. క్రికెట్ పోటీల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించడం. ఇంతటి మంచి క్రీడా పోటీలు నిర్వహిస్తున్న నిర్వాహకులు అభినందించి వారికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎటువంటి ఘర్షణలు లేకుండా నిర్వహించాలని సూచించారు. దుమ్ముగూడెం సిఐ అశోక్ మాట్లాడుతూ.. యువత క్రీడల్లో రాణించాలని చెడు అలవాట్లకు బానిస కాకుండా మంచి లక్ష్యాలను నెరవేర్చుకోవాలని తెలిపారు.క్రీడలు కెరీర్ డెవలప్మెంట్కు కూడా ఉపయోగపడుతాయని, క్రీడాకారులు ఎంతో మంది ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారని వివరించారు. అనంతరం ఎమ్మెల్యే ,సీఐ బ్యాటు బంతితో మైదానంలో కొద్దిసేపు క్రికెట్ ను ఆడారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సీతమ్మ ఎస్సై గణేష్ మండల అధ్యక్షుడు వినిల్ అబ్బులు కాంగ్రెస్ నాయకులు శివాజీ దర్శి సాంబశివరావు పిలక వెంకటరమణారెడ్డి కుంజ శ్రీనివాస్ రావు ఉబ్బ వేణు కోడి చంటి బాలాజీ స్వామి తునికి కామేష్ నిర్వాహ కమిటీ సభ్యులు రేసు శ్రీను తెల్లం హరికృష్ణ రఘు రాము సుమన్ హేమంత్ గౌరీ తదితరులు పాల్గొన్నారు.

# బీజేవైఎం నాయకుల ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్

భూపాలపల్లి, నేటిధాత్రి :
భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సుభాష్ కాలనీ ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం ప్రాంగణంలో గాంధీ జయంతి పురస్కరించుకొని బీజేవైఎం జిల్లా అధ్యక్షుని ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టిన బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గాలిఫ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి బట్టు రవి బిజెపి పట్టణ అధ్యక్షుడు సామల మధుసూదన్ రెడ్డి దొంగల రాజేందర్ బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి తుమ్మేటి రామిరెడ్డి



భాస్కర్,నారాయణ రమేష్ బీజేవైఎం నాయకులు తిరుపతి,శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదరికం అడ్డుకాదని నిరూపించిన మోక్షిత్



పరకాల, నేటిధాత్రి :
హన్మకొండ జిల్లా పరకాల మండలం నాగారం గ్రామ విద్యార్థి ఎంబిబిఎస్ సీటు సాధించడం జరిగింది.నాగారం గ్రామానికి చెందిన పల్లెర్ల విద్యాసాగర్ గీతదేవి ల కుమారుడు పల్లెర్ల మోక్షిత్ కుమార్ నీట్ పరీక్షలో మంచి ర్యాంక్ సాధించి సింగరేణి ఇన్స్టిట్యూట్ అఫ్ మెడికల్ గవర్నమెంట్ కాలేజీ రామగుండంలో సీటు సాధించాడు.కడు పేదరికం నుండి ప్రైవేట్ విద్యను అభ్యసించే స్థోమత లేక,తల్లితండ్రుల పేరు నిలబెట్టాలనే తపనతో చిన్నప్పటి నుండి ప్రభుత్వ పాఠశాలలో 5వ-10వ తరగతి వరకు టి ఎస్ ఆర్ ఎస్ వేలేరు గురుకులం లో,ఇంటర్మీడియట్ సాంగీకా సంక్షేమ గురుకుల కళాశాల అలుగునూర్లో విద్యానీ అభ్యశించి ఉన్నంతమైన చదువులకు అర్హత సాధించి పేదరికం అనేది తన చదువులకు అడ్డుకాదని నిరూపించడం జరిగింది.తన చిన్ననాటి నుండి పేదరికంతో ఎన్నో అడ్డంకులను ఎందుకురుంటూ తన తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి ఉన్నంతమైన చదువు చదవాలనే పట్టుదలతో సీటు సాధించి తన తల్లిదండ్రుల కళ్ళలో సంతోషాన్ని నింపాడు. అతడి ప్రతిభను పలువురు బంధువులు గ్రామస్థులు అభినందిచడం జరిగింది.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ పర్యాటక దినోత్సవ సదస్సు




నర్సంపేట, నేటిధాత్రి :
ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్)లో అవగాహనా సదస్సును యువ టూరిజం క్లబ్ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ మల్లం నవీన్ మాట్లాడుతూ మన ఉమ్మడి వరంగల్ జిల్లాలో గల వివిధ పర్యాటక,వారసత్వ సంపద ప్రదేశాలైనా వరంగల్ కోట, వేయిస్తంబాల గుడి,రామప్ప,లక్నవరం, పాకాల, బీముని జలపాతం,పాండవుల గుట్టలు మొదలైన చారిత్రాత్మక ప్రదేశాలను సందర్శించి,సంరక్షించి వాటిపై ప్రజలకు అవగాహనా కలిపించాలని తద్వారా పర్యాటక రంగాన్నీ అభివృధి చేసి ఉద్యోగ అవకాశాలను మెరుగు పర్చుకోవాలని కోరారు.రాష్ట్ర స్థాయిలో వరంగల్ జిల్లా యువ టూరిజం క్లబ్ల ఏర్పాటులో ద్వితీయ స్థానం సాధించిందని తెలియచేసారు. యువ టూరిజం క్లబ్ కోఆర్డినేటర్,కళాశాల వృక్ష శాస్త్ర ఆచార్యులు డా.ఎం.రాంబాబు మాట్లాడుతూ యువ టూరిజం క్లబ్ ల ద్వారా పర్యాటకరంగం,వారసత్వ సంపదల యొక్క సంరక్షణ పై కళాశాల స్థాయిలో క్విజ్,పోస్టర్ మేకింగ్,హెరిటేజ్ వాక్,పర్యాటక ప్రదేశాల సందర్శన వంటి కార్యాక్రమాల ద్వారా అవగాహనా కల్పిస్తున్నామని తెలిపారు. కళాశాల యువ టూరిజం క్లబ్ ఆర్గనైజర్ ఆర్. మాధవి క్లబ్ లక్ష్యాలు,ప్రణాళికల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ కో-ఆర్డినేటర్ డాక్టర్.కందాల సత్యనారాయణ,స్టాఫ్ సెక్రటరీ డాక్టర్.ఎం సోమయ్య,కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎస్.కమలాకర్,అధ్యాపకులు ఎం.ఎం.కే. రహిముదిన్,, డాక్టర్.జె.రాజీరు,ఎస్.రజిత, ఆర్.రుద్రాణి,డా.బి.గాయత్రి,డాక్టర్.పూర్ణచందర్ బి.వీరన్న, బి.గ్లోరి, నిజాము, డాక్టర్.భార్గవి,రాకేష్,లక్ష్మి, జి.అనిత,దేవేందర్,శ్రీధర్,కార్యాలయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణలో పువ్వులను పూజించే సాంప్రదాయ పండుగ బతుకమ్మ

**తవక్కల్ విద్యాసంస్థల చైర్మన్ అబ్దుల్ అజీజ్...**



రామకృష్ణాపూర్, నేటిధాత్రి:
తెలంగాణలో పువ్వులను పూజించే సాంప్రదాయ పండుగ బతుకమ్మ పండుగ అని తవక్కల్ విద్యాసంస్థల అధినేత అబ్దుల్ అజీజ్ అన్నారు. మంగళవారం రామకృష్ణాపూర్ పట్టణంలోని తవక్కల్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయురాళ్ళు తీరొక్క పువ్వులతో పేర్చిన బతుకమ్మలను పాఠశాల మైదానం కు తీసుకువచ్చి బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ.... బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతికి చిహ్నం అని, తొమ్మిది రోజులు పూల సంబరం అని, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రత్యేకంగా నిలిచేది అని, అందులో భాగంగానే తవక్కల్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు నిర్వహించడం జరిగిందని అన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులు ఎంతో ఉత్సాహంగా బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు అని తెలిపారు. మున్సిపాలిటీ ప్రజలందరికీ ముందస్తు బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ,ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాళు ళ్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

**బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ" వేడుకలు**



నిజాంపేట, నేటిధాత్రి :
ఆ పువ్వు, ఈ పువ్వు, తీరోక్కపువ్వు, గునుగు, తంగేడు పువ్వు లను తీసుకు వచ్చి సమకూర్చి బతుకమ్మను తయారుచేసి పువ్వును పూజించే సాంస్కృతి తెలంగాణ రాష్ట్రంలో నే ఉందని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రదనోఉపాధ్యాయులు శ్రీకాంత్, సతీష్ కుమార్ అన్నారు. ఈ మేరకు నిజాంపేట మండల పరిధిలోని నస్కల్, చల్మెడ, నందగోకుల్ గ్రామాలలో మంగళవారం నాడు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులచే బతుకమ్మ సంబరాలు నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం తమ పాఠశాలలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. పూర్వకాలం నుండి పువ్వులను పూజించే సాంస్కృతి తెలంగాణ రాష్ట్రంలోనే ఉందన్నారు. ప్రభుత్వం బతుకమ్మ పండుగకు సెలవులు ప్రకటించడంతో ఒకరోజు ముందుగానే తమ పాఠశాలలో బతుకమ్మ వేడుకలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సాగారిక, మన్మధ ,రజిని ,గణేష్, దశరథం, మోహన్, మమత, నవీన్ రత్నాకర్, జ్యోతిలక్ష్మి లు ఉన్నారు.

# రాష్ట్ర గ్రామీణ విలేకరుల సంక్షేమ కమిటీ సభ్యునిగా కంది శ్రీనివాస్ రెడ్డి

**నిజాంపేట, నేటిధాత్రి :** టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర గ్రామీణ విలేకరుల సంక్షేమ కమిటీ సభ్యునిగా మెదక్ జిల్లా సీనియర్ జర్నలిస్టు కంది శ్రీనివాస్ రెడ్డిని నియమించారు. ఈ మేరకు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి రామ్ నారాయణలు ఉత్తర్వులు జారీ చేశారు. కంది శ్రీనివాస్ రెడ్డి జిల్లాలో వివిధ దినపత్రికలలో పనిచేశారు. ప్రస్తుతం జిల్లా ఫైనీర్ దినపత్రిక జిల్లా ప్రతినిధిగా,సిద్దిపేట టైమ్స్ డిజిటల్ దిన పత్రిక డైరెక్టర్ గా, కొనసాగుతున్నారు. గతంలో ఉమ్మడి జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యునిగా, జాతీయ కౌన్సిల్ సభ్యునిగా, రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా పనిచేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ జర్నలిస్టుల ఫోరం, ఉమ్మడి జిల్లాకో కన్వీనర్ గా, మెదక్ పొలిటికల్ జేఏసీ కో కన్వీనర్ గా పనిచేశారు. తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి రాం నారాయణ,లకు కృతజ్ఞతలు. శ్రీనివాస్ రెడ్డి నియామకం పట్ల జిల్లా అధ్యక్షులు శంకర్ దయాళ్ చారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శర్మకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కంది శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర గ్రామీణ విలేకరుల సంక్షేమ



కమిటీ సభ్యునిగా నియమించి నందుకు తనపై మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. గ్రామీణ విలేకరుల సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తాను అన్నారు.

# వనపర్తిలో అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం



వనపర్తి, నేటిధాత్రి :
వనపర్తి లో వృద్ధుల దినోత్సవం సందర్భంగా కలెక్టర్ ఆదర్శ్ సురబి అడిషనల్ కలెక్టర్ మదనాపురం మార్కెట్ చైర్మన్ ప్రశాంత్ జిల్లా అధికారులు పాల్గొన్నారు . కలెక్టర్ మాట్లాడుతూ వృద్ధులకు ఉన్న చట్టాల గురించి వివరించారు. వారికి ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని ఆర్డీవో ఆధ్వర్యంలో ట్రిబునల్ కమిటీ ఉంటుందని అక్కడ దరఖాస్తు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో వృద్ధుల సంఘాలు మాట్లాడుతూ వృద్ధులకు జిల్లాల ఒక కమిటీ హాల్ ఏర్పాటు చేయాలని మండల గ్రామాలలో విస్తృతస్థాయి సమేశాలు నిర్వహించి సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో వృద్ధుల వికలాంగుల సంఘం జిల్లా కన్వీన బీమా ప్రభాకర్ శెట్టి వృద్ధుల సంఘం నాయకులు గోపీనాథ్ వివిధ గ్రామాల నుండి వచ్చిన వారు పాల్గొన్నారు అనంతరం వివిధ ప్రముఖులను సన్మానించారు

# వయోవృద్ధుల చట్టాలు అమలకు అన్ని శాఖలు సిద్ధం

- పరకాల ఆర్డిఓ కే.నారాయణ
- ఆరోగ్యం విషయంలో వృద్దులకు ఎల్లవేళల అందుబాటులో ఉంటాం
- ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ గౌతమ్ చౌహన్



పరకాల, నేటిధాత్రి :
వయోవృద్ధులు తమ వారసులు,కుటుంబ సభ్యుల ద్వారా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వారి ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తల్లిదండ్రులు వయోవృద్ధుల సంక్షేమ చట్టం 2007 వచ్చిందని,అట్టి చట్టాన్ని వయోవృద్ధులు సద్వినియోగపరుచుకోవాలని పరకాల రెవెన్యూ డివిజనల్ అధికారి కే నారాయణ పిలుపునిచ్చారు.వయో వృద్ధుల సంక్షేమ సంఘం పరకాల అధ్యక్షులు రేపాల నరసింహ రాములు అధ్యక్షతన జరిగిన ఈసదస్సుకు ఆర్డిఓ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సామాజిక, సాంస్కృతిక,ఆర్థిక మార్పుల దృష్ట్యా వృద్ధులైన తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను జిల్లా కలెక్టర్ స్థాయిలో అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఈ చట్టాన్ని అమలు పరుస్తుందన్నారు. అంతే కాకుండా డివిజన్ స్థాయిలో కూడా ట్రిబ్యునల్ ఉంటుందని,దాని ద్వారా పోలీసు అధికారుల సమన్వయంతో రెవెన్యూ డివిజనల్ అధికారి స్థాయిలో సమస్యలు పరిష్కరించే అవకాశం ఉందన్నారు.బాధితులైన వృద్ధులు దరఖాస్తు చేసుకున్న 90 రోజుల్లో సమస్య పరిష్కరించే అవకాశం ఉందన్నారు.తల్లిదండ్రుల ఆస్తులను గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేసుకున్నప్పుడు లేదా వీలునామా రాసుకున్నప్పటికీ తర్వాత వారిని ఇబ్బంది పెడితే అట్టి రిజిస్ట్రేషన్ లేదా వీలునామా రద్దు చేసే అవకాశం ఉందన్నారు.దీని ద్వారా తల్లిదండ్రుల వృద్ధులను గౌరవించి,ప్రేమించి వారి సంక్షేమం చూడాలని ఆర్డీవో నారాయణ కోరారు. పరకాల ఏరియా హాస్పిటల్ సూపర్నెంట్ డాక్టర్ గౌతమ్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్య సేవల విషయంలో ప్రభుత్వ వైద్యాధికారులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించగలమన్నారు. వృద్ధులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో మోకాలు నొప్పులు,బీపీ,షుగర్, నరాల బలహీనత మొదలైన సమస్యలకు తగిన వైద్యం అందించగలమన్నారు.సభకు అధ్యక్షత వహించిన సంస్థ అధ్యక్షులు రేపాల నరసింహ రాములు తన స్వాగత ఉపన్యాసంలో సంక్షేమ శాఖ, రెవెన్యూ శాఖ,పోలీస్ శాఖలతో పాటు వైద్య ఆరోగ్యశాఖలో వృద్ధుల సంరక్షణకు సహకరించి తల్లిదండ్రులు వయోవృద్ధులు సంక్షేమ చట్టం 2007ను పక్కద్భందీగా అమలు చేయాలని కోరారు.ఆర్డీవో స్థాయిలో ట్రిబ్యునల్ ఏర్పాటు చేసి వృద్ధులు చేసుకున్న ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని,వైద్య ఆరోగ్యం విషయంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ఔట్ పేషెంట్లను ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని కోరారు.మున్సిపాలిటీ చైర్మన్ మరియు కమిషనర్లు వృద్ధులకు విశ్రాంతి గదులు సమకూర్చాలని,ఆర్టీసీ బస్సులో వృద్ధులకు ప్రత్యేక సీట్ల సంఖ్యను పెంచాలని కోరారు. ఏదేని సమస్యపై ఫిర్యాదు చేయుటకు పోలీస్ స్టేషన్కు వచ్చిన వయోవృద్ధులకు సాదరంగా ఆహ్వానించి వారి సమస్యను పరిష్కరించాలని కోరారు. 80 మంది వయోవృద్ధులు పాల్గొన్నారు.

ఈ సమావేశంలో 80 సంవత్సరాలు పైబడిన ఇద్దరు వయోవృద్ధు లైన పావుశెట్టి వైకుంఠం (85), చందుపట్ల జంగారెడ్డి (81) లను శాలువాలతో సత్కరించడం జరిగింది. ఈ సమావేశంలో వయవృద్ధుల సంక్షేమ సంఘం పరకాల గౌరవాధ్యక్షులు భూషి ప్రభాకర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి కే సమ్మయ్య,ముఖ్య సలహాదారులు డాక్టర్ సిరికొండ శ్రీనివాస్ చారి, ఉపాధ్యక్షులు పోరండ్ల కైలాసం,ముదురుకోళ్ల సంపత్, ఐ సి డి ఎస్ హబ్ కోఆర్డినేటర్ కళ్యాణి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు






ఇబ్రహీంపట్నం, నేటిధాత్రి :
మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా ద్వితీయసంవత్సర విద్యార్థులు ప్రథమ సంవత్సర విద్యార్థులకు ఏర్పాటు చేసినటువంటి ఫ్రేషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగిత్యాల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శ్రీ కే. వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలు పెట్టుకొని ముందుకు సాగినట్లయితే కచ్చితంగా విజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. వేదిక పైన ఉన్న నాలాంటి అధికారులంతా ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలలో కళాశాలలో చదివిన వారేనని ఉపాధ్యాయులు చెప్పినటువంటి మాటలు ఆచరణలో పెట్టి చదివాం కాబట్టి ఈరోజు ఈ స్థాయిలో ఉన్నామని తెలియజేశారు కాబట్టి విద్యార్థినీ విద్యార్థులంతా మంచి క్రమశిక్షణ కలిగి ఉండి ఇష్టపడి చదివినట్లయితే విజయం సొంతం అవుతుందని తెలిపారు. ఈ కళాశాల పచ్చటి వాతావరణమలో అహల్లదకరంగా ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆసం సంజీవ్, రిటైర్డ్ ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ, మరియు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కనకదుర్గమ్మ దేవాలయ హద్దుల కేటాయింపు పత్రం

**లోకాయుక్త రెవెన్యూ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు**



శాయంపేట నేటిధాత్రి:
శాయంపేట మండలకేంద్రం మైలారం పోయే దారిలో అతి పురాతనమైన కనకదుర్గమ్మ దేవాలయం ఉన్నదిసర్వే నెంబర్ 40 మరియు 41 దారి గుడి ఉన్నది.ఆలయ నిర్మాణము సుమారు 600 సంవత్సరాల క్రితం నిర్మాణం చేసినట్టుగా నిత్యం పూజలు శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారికి చేసేవారని కొన్ని సంవత్సరాల నుండి గుడికి స్థలాన్ని దారి లేకుండా చేసినారని వంగర సాంబయ్య లోకాయుక్తలో ఫిర్యాదు చేశారు పరకాల ఆర్డిఓ డాక్టర్ నారాయణ పరిశీలన అనంతరం గుడికి దారి మూడు గుంటల స్థలం నక్ష పంచుల పంచనామాతో లోకాయుక్తకు సమర్పించడం జరిగింది వంగర సాంబయ్య మాట్లాడుతూ శ్రీ కనకదుర్గమ్మ గుడికి దారి స్థలము రెవెన్యూ అధికారులు అధికారంగా తెలియజేసినందుకు లోకాయుక్త రెవెన్యూ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది.




# కొవిడ్ లాక్‌డౌన్ కాలంలో చంద్రుడిపై ఉష్ణోగ్రతలు డౌన్



న్యూఢిల్లీ, కొవిడ్–19 లాక్‌డౌన్‌తో భూమిపై మానవ సంచారం సహా కార్యకలాపాలన్నీ నిలిచిపోయిన వేళ ఆశ్చర్యకరంగా చంద్రుడిపై ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోయాయి. 2020 ఏప్రిల్–మే మధ్య జాబిల్లిపై ఉష్ణోగ్రతలు అసాధారణంగా పడిపోయినట్టు తాజా అధ్యయనం ఒకటి వెల్లడించింది. రాత్రివేళ ఉష్ణోగ్రతలు 8–10 డిగ్రీల వరకు తగ్గిపోయినట్టు పేర్కొంది. అహ్మదాబాద్‌లోని ఫిజికల్ రిసెర్చ్ ల్యాబరేటరీ పరిశోధకులు కే దుర్గాప్రసాద్, జీ అంబిలీ నిర్వహించిన అధ్యయనంలో ఈ విషయం వెల్లడైంది. కరోనా వల్ల పలు రంగాలు పనిచేయకపోవడం వల్ల ఈ ప్రభావం చంద్రుడిపై పడిందని చెప్పారు.



# థాయ్‌లాండ్‌లో ఘోర ప్రమాదం

## ▸▸మంటల్లో చిక్కుకున్న స్కూల్ బస్సు 25 మంది మృతి

దేస్క్, నేటిధాత్రి:
థాయ్‌లాండ్ లో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. పాఠశాల విద్యార్థులతో వెళ్తున్న బస్సు మంటల్లో చిక్కుకుంది . ఈ దుర్ఘటనలో సుమారు 25 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయినట్లు స్థానిక మీడియా తెలిపింది. థాయ్‌లాండ్ నేషన్ ప్రకారం.. ఓ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఫీల్డ్ ట్రిప్ కోసం ఉథాయ్ థాని ప్రావిన్స్‌కు వెళ్లారు. తిరిగి వస్తున్న సమయంలో వీరు ప్రయాణిస్తున్న బస్సు ప్రమాదానికి గురైంది. బస్సు ముందు టైర్ పేలడంతో అదుపుతప్పి డివైడర్‌ను ఢీ కొట్టింది. దీంతో బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే బస్సు మొత్తం మంటలు వ్యాపించాయి. ప్రమాద సమయంలో బస్సులో విద్యార్థులు, ఉపాధ్యాయులు మొత్తం 44 మంది ఉన్నట్లు సదరు మీడియా నివేదించింది. ఈ ఘటనలో 25 మంది వరకూ ప్రాణాలు కోల్పోయి ఉంటారని అంచనా వేసింది. సమాచారం అందుకున్న అధికారులు రంగంలోకి దిగి రెస్క్యూ ఆపరేషన్ ప్రారంభించినట్లు తెలిపింది. థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్ ఉత్తర శివారు ప్రాంతమైన పాతుమ్ థాని ప్రావిన్స్‌లో మధ్యాహ్నం 12:30 గంటల సమయంలో (స్థానిక కాలమానం ప్రకారం) ఈ ఘటన చోటు చేసుకున్నట్లు రవాణా మంత్రి సూర్యా జుంగ్రుంగ్రూంగ్‌కిట్ తెలిపారు. మరోవైపు ప్రమాద ఘటనపై థాయ్ ప్రధాని పేటోంగ్టార్న్ షినవత్రా స్పందించారు. మృతులకు సంతాపం తెలిపారు.






# బుల్డోజర్ కూల్చివేతలపై అస్సాంకు కోర్టు ధిక్కరణ నోటీసు

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
అస్సాం ప్రభుత్వానికి సుప్రీంకోర్టు సోమవారం కోర్టు ధిక్కరణ నోటీసు జారీ చేసింది. తమ అనుమతి లేకుండా ఎలాంటి కూల్చివేతలు చేపట్టవద్దంటూ సుప్రీం కోర్టు గతంలో జారీ చేసిన ఉత్తర్వులను ధిక్కరించి తమ ఇళ్లను బుల్డోజర్లతో కూల్చివేసిందని ఆరోపిస్తూ 47 మంది పౌరులు అస్సాం ప్రభుత్వంపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కేసు విచారించిన జస్టిస్‌లు బీఆర్ గవాయి, కేవీ విశ్వనాథన్‌ల ధర్మాసనం, దీనిపై మూడు వారాల్లో స్పందన తెలియజేయాలంటూ అస్సాం ప్రభుత్వానికి నోటీసులు

## బుల్డోజర్‌తో కూల్చివేతలు అధికారులపై గ్రామస్థుల దాడ


ఫరుఖాబాద్: తమ గ్రామంలో చేపట్టిన బుల్డోజర్ చర్యపై ఆగ్రహించిన గ్రామస్థులు పోలీసుల సమక్షంలోనే ఇద్దరు రెవెన్యూ అధికారులపై దాడి చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని ఉక్రా గ్రామంలో సోమవారం ఈ ఘటన జరిగింది. గ్రామంలోని ప్రభుత్వ బంజరు భూమిలో నిర్మించిన పలు నిర్మాణాలను శనివారం అధికారులు బుల్డోజర్లతో కూల్చేశారు. సోమవారం బీజేపీ నాయకులు గ్రామస్థులు, సర్కిల్ అధికారి, ఎస్‌హెచ్‌వోతో మాట్లాడుతుండగా కోపోద్రిక్తులైన గ్రామస్థులు ఇద్దరు లేఖ్ పాలక్‌ల(రెవెన్యూ అధికారులు)పై దాడి చేశారు. పోలీసులు వెంటనే జోక్యం చేసుకొని పరిస్థితిని నియంత్రించారు.

# అనుపమ్ ఖేర్ ఫొటోతో రూ. 500 నకిలీ నోట్లు




అహ్మదాబాద్, నేటిధాత్రి:
బాలీవుడ్ నటుడు అనుపమ్ ఖేర్ ఫొటోతో రూ.500 నోట్లను ముద్రించిన కేటుగాళ్లు.. వాటితో గుజరాత్‌కు చెందిన బంగారం డీలర్ మెహుల్ ఠక్కర్‌ను నిండా ముంచారు. బంగారం కొనుగోళ్ల పేరుతో రూ.1.6 కోట్ల మేర టోకరా వేశారు. ఠక్కర్ ఉద్యోగుల నుంచి బంగారం బిస్కట్లను తీసుకుని ఉడాయించారు. నకిలీ నోట్లపైన 'రిసోల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా' అని రాసి ఉంది. ఈ ఘటన సెప్టెంబర్ 24న జరిగింది. కేటుగాళ్లు రెండు రోజుల క్రితమే హవాలా ఆఫీస్ తెరచి ఈ మోసానికి పాల్పడినట్టు పోలీసులు గుర్తించారు.

# సూపర్‌మార్కెట్‌లో కత్తితో దాడి



## ▸▸ముగ్గురు మృతి, 15 మందికి గాయాలు

బీజింగ్, నేటిధాత్రి:
షాంగై సూపర్‌మార్కెట్‌లో కత్తితో దాడి జరిగిన ఘటనలో ముగ్గురు మృతిచెందారు. మరో 15 మంది గాయపడ్డారు. ఈ ఘటన సోమవారం రాత్రి జరిగింది. అనుమానితుడిని లిన్ మౌమౌగా గుర్తించారు. 37 ఏళ్ల ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. మొత్తం 18 మందిని ఆస్పత్రికి తరలించారు. దాంట్లో ముగ్గురు మృతిచెందినట్లు తేలింది. 15 మంది ప్రాణాలు మాత్రం ప్రమాదంలో లేవన్నారు. వ్యక్తిగత ఆర్థిక సమస్యల వల్ల లిన్ .. సూపర్‌మార్కెట్‌లో కత్తితో దాడికి పాల్పడినట్లు తేలింది. సూపర్‌మా ర్కెట్‌లో ఓ వ్యక్తి తన చేతుల్లో కత్తితో వెళ్తున్న దృశ్యాలు కనిపించాయి. ఆ సమయంలో అక్కడున్న వారు భయంతో అరుస్తూ పరుగులు తీశారు.

# వినియోగదారులకు షాక్

## పెరిగిన కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర


దేస్క్, నేటిధాత్రి:
ధరల మోతతో ఇబ్బంది పడుతున్న గ్యాస్ వినియోగదారులకు దేశీయ చమురు సంస్థలు మరోసారి షాక్ ఇచ్చాయి. వాణిజ్య అవసరాలకు వినియోగించే ఎల్పీజీ సిలిండర్ ధరను పెంచాయి. 19 కేజీల సిలిండర్‌పై ఏకంగా రూ.48.50 మేర పెరిగింది. ఈ మేరకు ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు మంగళవారం ఉదయం ప్రకటించాయి. పెరిగిన ధరలు నేటి నుంచి అంటే అక్టోబర్ 1 నుంచే అమల్లోకి రానున్నట్లు వెల్లడించాయి. ధరల పెంపు తర్వాత దేశ రాజధాని ఢిల్లీలో కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర రూ.1,691 నుంచి రూ.1740కి పెరిగింది. కోల్‌కతాలో రూ.1,802 నుంచి రూ.1,850.50కి, ముంబైలో రూ.1,644 నుంచి రూ.1,692.50కి, చెన్నైలో రూ.1,855 నుంచి రూ.1,903కి పెరిగాయి. స్థానిక పన్నుల ఆధారంగా రాష్ట్రాలను బట్టి ధరల్లో మార్పులు ఉంటాయి. కాగా అంతకుముందు సెప్టెంబర్ 1, ఆగస్టు 1న కూడా కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరలను కంపెనీలు పెంచాయి. ఇక 14.2 కేజీల గృహ వినియోగ సిలిండర్ ధరలో ఎలాంటి మార్పు లేదని, పాత ధరలే యథాతథంగా కొనసాగుతాయని చమురు కంపెనీలు స్పష్టం చేశాయి. ప్రతి నెల 1వ తేదీన ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ధరలను సవరిస్తుంటాయి. అందులో భాగంగా ఇవాళ కూడా సవరించిన ధరలను ప్రకటించాయి.



# లెబనాన్‌లో హమాస్ చీఫ్ ఫతే షెరీఫ్ హతం

## ♦ప్రకటించిన ఇజ్రాయెల్ సైన్యం

దేస్క్, నేటిధాత్రి:
ఇజ్రాయెల్ ఏమాత్రం వెనక్కి తగ్గడం లేదు. లెబనాన్‌పై వరుస దాడులకు దిగుతున్నది. ఇప్పటికు హిజ్బొల్లాకు చెందిన కీలక నేతలను హతమార్చింది. తాజాగా హమాస్‌కు చెందిన లెబనాన్ చీఫ్ ఫతే షెరీఫ్‌ను అంతమొందించినట్లు ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో పోస్ట్ చేసింది. ఇజ్రాయెల్ వైమానిక దళం జరిపిన ఖచ్చితమైన దాడిలో ఉగ్రవాద సంస్థ హమాస్ లెబనాన్ అధిపతి ఫతే షెరీఫ్ ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపింది. షెరీఫ్ హిజ్బొల్లాతో కలిసి పని చేసేవాడని.. ఉగ్రవాదలను రిక్రూట్ చేసుకునేవాడని పేర్కొంది. ఫతే షెరీఫ్ లెబనాన్‌లో హిజ్బొల్లాతో కలిసి హమాస్ ఉగ్రవాద కార్యకలాపాలు నిర్వహిస్తూ వస్తుండేవాడని.. లెబనాన్‌లో కొత్తగా రిక్రూట్‌మెంట్ చేయడం, ఆయుధాలను సమకూర్చడంలో సహాయం అందించేవాడని ఐడీఎఫ్ తెలిపింది. ఇజ్రాయెల్‌కు ముప్పు తలపెట్టేవారిపై చర్యలు తీసుకుంటామని పేర్కొంది. ఫతే షెరీఫ్ యునైటెడ్ నేషన్స్ రిలీఫ్ అండ్ వర్క్ ఏజెన్సీలో గుర్తింపు పొందిన సభ్యుడని.. లెబనాన్‌లోని ఐక్యరాజ్యసమితి రిలీఫ్ అండ్ వర్క్స్ ఏజెన్సీ టీచర్స్ యూనియన్‌కు అధిపతి ఐడీఎఫ్ పేర్కొంది. ఇజ్రాయెల్ స్టేట్ పౌరులకు ముప్పు కలిగించే ఎవరికైనా వ్యతిరేకంగా ఐడీఎఫ్, ఐఎస్ఏ చర్యలు తీసుకోవడం కొనసాగిస్తాయని పేర్కొంది.










# కీర్తిసురేశ్ బేబిజాన్ షూట్‌లో సల్మాన్ ఖాన్ జాయిన్ అయ్యే టైం ఫిక్స్..!

బాలీవుడ్ స్టార్ యాక్టర్ సల్మాన్ ఖాన్‌లో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్నాడని తెలిసిందే. ఓ వైపు లీడ్ యాక్టర్‌గా చేసన్తానే.. మరోవైపు కామియో రోల్‌లో కూడా కనిపించబోతున్నాడు. ఈ స్టార్ యాక్టర్ గెస్ట్ రోల్‌లో నటిస్తున్న చిత్రం బేబీ జాన్ నేషనల్ అవార్డు విన్నింగ్ హీరోయిన్ కీర్తి సురేశ్ బాలీవుడ్ డెబ్యూ ప్రాజెక్ట్ వరుణ్ ధవన్ లీడ్ రోల్‌లో నటిస్తున్నాడు. సల్మాన్ ఖాన్ ఈ మూవీ షూట్‌లో ఎప్పుడు జాయిన్ అవుతాడనే దానిపై ఆసక్తికర అప్‌డేట్ బయటకు వచ్చింది. తాజా టాక్ ప్రకారం అక్టోబర్ మొదటి వారంలో బేబిజాన్ చిత్రీకరణలో జాయిన్ కాబోతున్నాడు. ఈ షెడ్యూల్‌లో వరుణ్ ధవన్, సల్మాన్ ఖాన్‌పై వచ్చే యాక్షన్ సీక్వెన్స్‌ను షూట్ చేయబోతున్నారట. %ఖుశ్రీవవం% డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాను డిసెంబర్ 25న ప్రపంచవాప్తంగా క్రిస్మస్ కానుకగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ఇప్పటికే ప్రకటించారు మేకర్స్. ఈ చిత్రంలో వామికా గబ్బి మరో హీరోయిన్‌గా నటిస్తోంది. బేబిజాన్ నుంచి ఇప్పటికే లాంఛ్ చేసిన ఫస్ట్ లుక్ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ మూవీకి థమన్ సంగీతం అందిస్తున్నాడు. ఈ చిత్రాన్ని సినీ1 స్టూడియోస్, జియో స్టూడియోస్‌తో కలిసి ప్రియాఅట్లీ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.

# రాంచరణ్ డ్యాన్స్‌పై సమంత కామెంట్





రాంచరణ్ స్టార్ డైరెక్టర్ శంకర్ కాంబోలో వస్తున్న చిత్రం గేమ్‌ఛేంజర్ పొలిటికల్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కిన ఈ చిత్రంలో బాలీవుడ్ భామ కియారా అద్వానీ, రాజోలు సుందరి అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఈ మూవీ నుంచి సెకండ్ సింగిల్ రా మచ్చా మచ్చా లిరికల్ వీడియో సాంగ్‌ను విడుదల చేశారని తెలిసిందే. ఈ పాటలో రాంచరణ్ స్టైలిష్ డ్యాన్స్‌తో అభిమానులకు అదిరిపోయే ట్రీట్ ఇస్తున్నాడు. ఇప్పటికే రా మచ్చా మచ్చా సాంగ్ ఫీవర్ నడుస్తోంది. కాగా రాంచరణ్ డ్యాన్స్‌పై కోస్టార్ సమంత చేసిన కామెంట్ నెట్టింట వైరల్ అవుతోంది. రాంచరణ్ డ్యాన్స్‌ను ఎవరూ మ్యాచ్ చేయలేరంటూ కామెంట్ పెట్టింది సామ్. ఇప్పుడీ కామెంట్ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. రాంచరణ్, సమంత కాంబోలో వచ్చిన రంగస్థలం సినిమా బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచిన విషయం తెలిసిందే. ఈ సినిమాలో రాంచరణ్, సామ్ పోటీ పడి మరీ చేసిన డ్యాన్స్‌కు తెలుగు ప్రేక్షకులు ఫిదా అయిపోయారు. గేమ్ ఛేంజర్‌ను 2024 డిసెంబర్ 20న విడుదల చేస్తున్నట్టు ఇప్పటికే ప్రకటించారు మేకర్స్. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో సందడి చేయనున్న ఈ చిత్రంలో నవీన్ చంద్ర, సునీల్, శ్రీకాంత్, బాలీవుడ్ యాక్టర్ హ్యారీ జోష్, కోలీవుడ్ యాక్టర్లు ఎస్‌జే సూర్య, సముద్రఖని, కన్నడ నటుడు జయరామ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రానికి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిసు_న్నాడు.



# మూడ్రోజుల్లో 304 కోట్లు.. 80శాతం రికవరీ




ఎన్టీఆర్ 'దేవర 1' చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదలైన విషయం తెలిసిందే. కొరటాల శివ దర్శకత్వంలో మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ.కె, నందమూరి కల్యాణ్‌రామ్ నిర్మించిన ఈ చిత్రం తొలి రోజున 172 కోట్ల వసూళ్లను రాబట్టిందని, అదే స్పీడును కొనసాగిస్తూ ఈ వారాంతం ముగిసే వరకూ.. అంటే మూడు రోజుల్లోనే 304కోట్ల గ్రాస్ కలెక్షన్లను సాధించిందని నిర్మాతలు తెలిపారు. 'ఇప్పటికే 80శాతం రికవరీ అయ్యింది, తెలుగు రాష్ట్రాల్లో 87.69 కోట్ల షేర్ సాధించిన ఈ సినిమా హిందీలోనూ మంచి వసూళ్లను రాబడుతున్నది. సముద్ర నేపథ్యంలో భయం లేని వారియర్స్ చుట్టూ అల్లిన ఈ కథ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నది. ఎన్టీఆర్ వన్‌మ్యాన్ షోగా 'దేవర'ను అభివర్ణిస్తున్నారు. అనిరుథ్ సంగీతం, రత్నవేలు ఛాయాగ్రహణం సినిమాను మరోస్థాయిలో నిలబెట్టాయి. జాన్వీకపూర్, సైఫ్ అలీఖాన్, ప్రకాశ్‌రాజ్, శ్రీకాంత్, షైన్ టామ్ చాకో నటించిన ఈ చిత్రం మరిన్ని రికార్డులతో దూసుకు పోవడం ఖాయం.' అని నిర్మాతలు నమ్మకం వ్యక్తం చేస్తున్నారు.

# హరి హర వీరమల్లుతో ఇస్మార్ట్ భామ

టాలీవుడ్ యాక్టర్ పవన్ కల్యాణ్ వరుస సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో మోస్ట్ క్రేజీయెస్ట్ ప్రాజెక్ట్ హరి హర వీరమల్లు జ్యోతి కృష్ణ డైరెక్ట్ చేస్తున్నాడు. ఇటీవలే ఈ మూవీ చిత్రీకరణ విజయవాడలో షురూ అయిన విషయం తెలిసిందే. పవన్ ఓ వైపు డిప్యూటీ సీఎంగా తన విధులను చూసుకుంటూనే.. మరోవైపు బ్రేక్ టైంలో షూట్‌లో పాల్గొంటున్నట్టు ఇప్పటికే వార్తలు వచ్చాయి. పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రంలో ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. కాగా తాజా టాక్ ప్రకారం నిధి అగర్వాల్ ఇవాళ ఉదయమే విజయవాడలో ల్యాండైంది. నిధి అగర్వాల్ ప్రస్తుతం జరుగుతున్న షెడ్యూల్‌లో జాయిన్ అయినట్టు సమాచారం. తాజా షెడ్యూల్‌లో హీరోహీరోయిన్ల మధ్య వచ్చే సన్నివేశాలను చిత్రీకరించనున్నారట. కొన్ని రోజులుగా హాలీవుడ్ లెజెండరీ స్టంట్ డైరెక్టర్ నిక్ పవెల్ పర్యవేక్షణలో యుద్ధ వీరుడు హరిహరవీరమల్లు అండ్ టీంపై వచ్చే భారీ యాక్షన్ సీక్వెన్స్‌ను చిత్రీకరించినట్టు తెలుస్తోంది. హరి హర వీరమల్లులో బీటౌన్ యాక్టర్ బాబీడియోల్ కీలక పాత్రలో నటిస్తోండగా.. బాలీవుడ్ దర్శక నిర్మాత అనుపమ్ ఖేర్, అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ, నాజర్, సునీల్ రఘుబాబు, సుబ్బరాజు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ మూవీకి లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. మేఘ సూర్య ప్రొడక్షన్స్ బ్యానర్‌పై దయాకర్‌రావు నిర్మిస్తున్నారు.

# దిష్టి తగులుతుందని చెప్పలేదు: సోనాక్షి సిన్హా



గత ఏడాది జూన్‌లో తన ప్రియుడు జహీర్ ఇక్బాల్‌ని పెళ్లాడి వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టింది బాలీవుడ్ అందాలభామ సోనాక్షి సిన్హా. తన తాజా ఇంటర్వ్యూలో తన ప్రేమ, పెళ్లి, వైవాహిక జీవితం గురించి ఆసక్తికరంగా మాట్లాడింది సోనాక్షి. 'పెళ్లికి ముందు ఏడేండ్లు మేం డేటింగ్‌లో ఉన్నాం. కానీ ప్రపంచానికి తెలీదు. మా బంధం మా వ్యక్తిగతం. ప్రపంచానికి తెలియజేయాల్సిన అవసరం లేదని భావించాం. చెబితే ఏదిపడితే అది రాసేస్తారు. పైగా దిష్టి తగిలే అవకాశం ఉంది. అందుకే చెప్పలేదు. ఏడేండ్ల తర్వాత ఇద్దరం కలిసి పెళ్లి నిర్ణయం తీసుకున్నాం. పెళ్లి జీవితంలో మరపురాని ఘట్టం. అందుకే గుర్తుండిపోయేలా చేసుకోవాలనుకున్నాం. ముందు పెద్దల అంగీకారం తీసుకున్నాం. ఆత్మీయులు, మమ్మల్ని ప్రేమించేవాళ్ల సమక్షంలో సింపుల్‌గా సెలబ్రేట్ చేశాం. మా పెళ్లిలో హాజరైన అందరూ మమ్మల్ని ప్రేమించేవారే కావడం విశేషం. వారందరి దీవెనల వల్లే ఇప్పుడు భార్యాభర్తలుగా ప్రతి క్షణాన్నీ ఎంజాయ్ చేస్తున్నాం' అంటూ చెప్పుకొచ్చింది సోనాక్షి.

# అలా అయితే ఐటమ్‌సాంగ్‌కి రెడీ



ఒకప్పుడు ఐటెంమ్ సాంగ్స్ అంటే.. వాటికోసం ప్రత్యేకంగా నర్తకీమణులుండేవారు. జయమాలిని, సిల్క్‌స్మిత, అనూరాధ.. ఇలా అనమాట. ఇప్పుడు ఆ బాధ్యతను కూడా స్టార్ హీరోయిన్లే మోసేస్తున్నారు. ఒక సినిమాలో హీరోయిన్‌గా చేస్తే ఎంత పారితోషికం ముడుతుందో.. ఒక్క పాటకు అంత పారితోషికం ఇస్తామంటే ఎవరు కాదంటారు చెప్పండి? ఐశ్వర్యరాయ్ దగ్గర్నుంచి శ్రియ, సమంత, కాజల్, తమన్నా రీసెంట్‌గా త్రిష.. ఇలా చాలామంది స్టార్ హీరోయిన్లు ఐటమ్ సాంగ్స్‌లో మెరిసన వారే. ఇప్పుడు ఈ లిస్ట్‌లో చేరడానికి బాలీవుడ్ భామ అనన్య పాండే కూడా సుముఖత వ్యక్తం చేస్తున్నది. ఇటీవల ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ 'ఐటమ్ సాంగ్స్‌లో చేయడానికి నాకెలాంటి అభ్యంతరం లేదు. కాకపోతే కథకు సంబంధం లేకుండా, కథ డిమాండ్ చేయకపోయినా కొందరు అనవసరంగా ఐటమ్ సాంగ్స్ పెడుతుంటారు. అలాంటి పాటల్లో నర్తించను, నటించను. నేను ఐటమ్ సాంగ్ చేస్తే అది కథలో ఉండాలి. కథ ఆ పాటను డిమాండ్ చేయాలి. అలాంటి పాట వస్తే తప్పకుండా ఐటమ్ సాంగ్ చేస్తా.' అని తెలిపింది అనన్య పాండే.

# బరువు తగ్గేందుకు ఉపకరించే పానీయాలివే..!

ఇంటర్‌మిటెంట్ ఫాస్టింగ్‌కు ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పెరుగుతున్నది. అయితే భోజన సమయాల మధ్య విరామంలో నిర్ధిష్ట పానీయాలను తీసుకోవడం ద్వారా జీవక్రియల వేగం పెరిగి, ఆకలి తగ్గించడంతో పాటు హైడ్రేషన్ లెవెల్స్ సరిగ్గా మెయింటెన్ చేసేందుకు ఉపకరిస్తుంది. ఈ డ్రింక్స్‌తో బరువు తగ్గే ప్రక్రియ కూడా సులభతరమవుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

ఇంటర్‌మిటెంట్ ఫాస్టింగ్‌ను అనుసరిస్తూనే ఈ డ్రింక్స్ తీసుకోవడం ద్వారా బరువు తగ్గడంతో పాటు పలు ఆరోగ్య ప్రయోజనాలు సొంతం చేసుకోవచ్చు. జీవక్రియలు వేగం పుంజుకునేందుకు తగినంత నీరు తీసుకోవడం తప్పనిసరి. నీరు అధికంగా తీసుకోవడం ద్వారా ఎక్కువసేపు ఆకలి వేయకుండా ఉండటంతో అతిగా తినేందుకు మొగ్గుచూపరు. ఇక కెటచిన్స్, కేఫిన్ వంటి మెటబాలిజం ప్రేరేపించి, కొవ్వును కరిగించే పదార్ధాలు పుష్కలంగా ఉండే గ్రీన్ టీ శరీరానికి మేలు చేస్తుంది.

మీల్స్ మధ్య గ్రీన్ టీ తీసుకోవడం ద్వారా బరువు తగ్గవచ్చు. ఇక బ్లాక్ కాఫీ షుగర్, క్రీమ్ లేకుండా తీసుకుంటే తక్కువ క్యాలరీలు, కేఫిన్ అధికంగా ఉండటం వల్ల మెటబాలిజం మెరుగై బరువు తగ్గేందుకు ఉపకరిస్తుంది. తక్షణ శక్తినిచ్చే కొబ్బరి నీళ్లు కూడా బరువు తగ్గేందుకు, మెటబాలిజం వేగం పుంజుకునేందుకు ఉపకరిస్తాయి. ఇంటర్‌మిటెంట్ ఫాస్టింగ్ అనుసరించే సమయంలో తీసుకోవాల్సిన పానీయాల విషయానికి వస్తే..

**వాటర్‌జి**
**గ్రీన్ టీ**
**బ్లాక్ కాఫీ**
**వాటర్ సైడర్ వినిగర్ వాటర్**
**హెర్బల్ టీ**
**ఎలక్ట్రోలైట్ వాటర్**
**కొబ్బరి నీరు**
**లెమన్ వాటర్**





# శనగలకు శాస్త్రీయత ఏమిటి?

హలో మేడం. మొలకెత్తిన శనగలను శ్రావణ మాసంలో వాయనంగా ఇస్తారు. వర్షాకాలం, వేడుకలు నోములు ఎక్కువగా ఉండే ఈ సమయంలో వీటిని పంచడం, తినడం వెనుక ఏమైనా శాస్త్రీయత ఉందంటారా! ఈ సమయంలో ఇలా శనగలు తినడం ఆరోగ్యాన్ని ఏ విధంగా ప్రభావితం చేస్తుంది.

**ఓ పాఠకురాలు**

వానకాలంలో వ్యాధులు త్వరగా వ్యాపిస్తాయి. అపరిశుభ్ర వాతావరణం వల్ల ఆహారం త్వరగా కలుషితం అవుతుంది. ముఖ్యంగా మాంసాహారంతో ఈ సమస్య ఎక్కువ. బహుశా అందుకే ఈ పూజల కాలంలో దీన్ని దూరం పెట్టమని పెద్దలు చెప్పి ఉంటారు. చాతుర్మాస్య దీక్షల్లో భాగంగా ఒక నెల ఆకుకూరలు, ఒక నెల పాల పదార్థాలు%ొ% ఇలా కొన్నిటిని నిషేధించడంలోనూ ఇదే మూలంగా చెప్పొచ్చు. ఎందుకంటే వానకాలం ఆకుకూరలు కూడా బాగా కలుషితం అవుతాయి. నేలకు తక్కువ ఎత్తులో ఉండే వీటి ఆకులు ఎక్కడెక్కడి నుంచో కొట్టుకొచ్చే వాన నీళ్లలో మునుగుతుంటాయి. ఇది ప్రమాదం కలిగించే విషయం. ఇక, సాధారణంగా వానకాలంలో జీర్ణశక్తి మందగిస్తుంది. మాంసం తినం కాబట్టి, ఆ స్థానంలో శరీరానికి శాకాహార ప్రొటీన్ అందించాలి. దానికి శనగలు చక్కని పరిష్కారం.

ఇందులో మాంసకృత్తులతో పాటు, పీచు ఎక్కువగా ఉంటుంది. ఐరన్, కాల్షియం, జింక్, మెగ్నీషియంలాంటి సూక్ష్మపోషకాలూ అందుతాయి. నానబెట్టడం వల్ల ఇందులోని ఫైటిక్ యాసిడ్ స్థాయులు తగ్గిపోతాయి. మాంసకృత్తుల్ని శరీరం శోషించుకోవడాన్ని ఈ యాసిడ్ తగ్గిస్తుంది. నానబెట్టి, ఉడికించి తింటే గ్యాస్ కూడా రాదు. ముఖ్యంగా శనగలు మొలకెత్తడం వల్ల అందులోని పోషక విలువలు అధికమవుతాయి. ఇక, శ్రావణ మాసంలో పూజలు, వేడుకలు అధికంగా ఉంటాయి. ఉపవాసాలు, వేళకు తినలేకపోవడాలు కూడా ఎక్కువే కాబట్టి.. శాకాహారులకు మరింత బలాన్ని చేకూర్చేందుకు శనగలను ఆహారంలో భాగం చేశారని చెప్పొచ్చు. ఇక ఈ శనగల్ని ఎలా తిన్నా మేలే. కాస్త ఉడికించి కీర, క్యారెట్ ముక్కలు జతచేసి సలాడ్‌లాగా తినొచ్చు. లేదంటే పసుపు, జీలకర్ర, ఆవాలు, ఇంగువ, అల్లం ముద్దతో తాలింపు వేసి%ొ% గుగ్గిళ్లు చేసుకోవచ్చు. ఈ సమయంలో అల్లం, జీలకర్ర, ఇంగువలాంటివి జీర్ణాశయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. అలాగే హంగ్‌కర్డ్‌లో%ొ% ఉడకబెట్టిన శనగలు, క్యారెట్ తురుము, బీట్‌రూట్ తురుము, జీలకర్ర పొడి, ఇంగువ, ఉప్పు, మిరియాల పొడి కలుపుకొని తిన్నా రుచిగా ఉంటుంది. ఇలా రోజుకు ఒక చిన్నకప్పు తినొచ్చు. శనగలు పొట్ట నిండిన భావనను కలిగించి, బరువు తగ్గేందుకూ సాయపడతాయి.

# రాగులు తింటే ఎన్నో లాభాలు?



రాగులు చిరు ధాన్యాలలో ఒకటి. వీటిని ఫింగర్ మిల్లెట్ అని పిలుస్తారు. రాగులలో కాల్షియం, ఐరన్ తో పాటూ బోలెడు పోషకాలు ఉంటాయి. కొన్ని ప్రాంతాలలో రాగులను రాగి సంగటి, రాగి అంబలి తయారు చేసుకుని తీసుకుంటారు. మరికొందరు రాగి రొట్టెలు, రాగి లడ్డులూ, రాగి పిండితో వివిధ రకాల ఆహార పదార్థాలు తయారు చేసుకుని తింటారు. అయిచే రాగులను ఆహారంలో తీసుకుంటే కలిగే ప్రయోజనాలేంటి? తెలుసుకుంటే..

రాగులలో ఐరన్, కాల్షియం, ప్రోటీన్, భాస్వరం, అధిక ఫైబర్ ఉంటాయి. ఇది శరీరానికి ఆరోగ్యాన్ని చేకూర్చడంతో పాటూ మలబద్ధకాన్ని నివారిస్తుంది.

రాగులు సహజమైన గ్లూటెన్ ఫ్రీ ఆహారం. గ్లూటెన్ సైడ్ ఎఫెక్ట్స్ లేదా అలెర్జీ ఉన్నవారు, ఉదరకుహుర వ్యాధి ఉన్నవారు రాగులను తీసుకోవచ్చు. ఇది పోషకాల శోషణను పెంచుతుంది. పాలు తీసుకోలేని వారు రాగులు తీసుకోవండ వల్ల మంచి ఫలితాలు ఉంటాయి. కాల్షియం, పాస్పరస్, మెగ్నీషియం ను ఇది అందిస్తుంది.

రాగులలో తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. ఈ కారణంగా ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఇది చక్కెరను నెమ్మదిగా రక్తప్రవాహంలోకి విడుదల చేస్తుంది. ఎక్కువసేపు కడుపు నిండుగా ఉన్న ఫీల్ ఇస్తుంది. అతిగా తినడాన్ని నియంత్రిస్తుంది.

మధుమేహం ఉన్నవారికి రాగులు చాలా అద్భుతమైన ధాన్యం. ఇందులో ఉండే ఫైబర్ కంటెంట్ కార్బోహైడ్రేట్స్ ను నెమ్మదిగా గ్రహించేలా చేస్తుంది. ఇది రక్తంలో షుగర్ లెవల్స్ బ్యాలెన్స్‌గా ఉండటంలో సహాయపడుతుంది. ఇందులో ఉండే అమైనో యాసిడ్స్ ఇన్సులిన్ నిరోధకతను మెరుగుపరుస్తుంది. డయాబెటిస్ నియంత్రణకు సహాయపడుతుంది.

రాగులలో పాలీఫెనాల్స్, టానిన్లు, ఫైటేట్స్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని, మెదడు దెబ్బతినడానికి కారణమయ్యే ఫ్రీ రాడికల్స్ ను తొలగించడంలో సహాయపడతాయి. ఆక్సీకరణ ఒత్తిడి తగ్గించడం ద్వారా క్యాన్సర్, గుండె జబ్బులు, న్యూరోడెజెనరేటివ్ డిజార్డర్స్ వంటి వ్యాధులను నివారించడంలో సహాయపడతాయి.

(నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఆరోగ్య నిపుణుల సలహాల మేరకు అందించడం జరుగుతుంది. ఏదైనా సందేహాలు ఉంటే వైద్య నిపుణులను సంప్రదించండి.)

# ఆరోగ్యాన్ని తెంచుకు తిందాం..
# సీతాఫలంతో ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలో!



శావణం వెళ్లింది. భాద్రపదం వచ్చింది. వినాయకుడి పాలవెల్లికి పచ్చిగా వేలాడే సీతాఫలాలు%ొ% మళ్లీ వారానికల్లా తియ్యగా మారి నోరూరిస్తాయి. మధుర ఫలం అన్నపేరు మామిడి తర్వాత సీతాఫలానికే ఇవ్వాలన్నది ఈ పండు అభిమానుల డిమాండ్. ఇంకోమాట చెప్పాలంటే రెంటికి రెండూ మధుర ఫలాలే%ొ% అంటారు కూడా. లోపల నలుపు తెలుపులో కనిపించే ఈ పండు ప్రయోజనాలు మాత్రం హోలీ రంగులంత వైవిధ్యం.

ఆరోగ్యం చెట్లకు కాస్తుందా%ొ% మనం సంపాదించుకోవాలిగానీ అన్నమాట మనకు నిజమే అనిపిస్తుంది. కానీ, సీతాఫలం విషయంలో మాత్రం దీన్ని కాస్త సడలించవచ్చు. నిజంగా చెట్టుకు తెంచుకు తిని ఆరోగ్యాన్ని సంపాదించుకునేలా బోలెడు పోషకాలు



ఉన్నాయిందులో. యవ్వనంగా కనిపించేందుకు, రోగనిరోధక శక్తి పెంచుకునేందుకు, క్యాన్సర్లను నివారించేందుకు, ఒత్తిడిని చిత్తు చేసేందుకు ఇది ఎంతగానో తోడ్పడుతుంది.

ఈ పండులో పుష్కలంగా ఉండే విటమిన్-సి, యాంటి ఆక్సిడెంట్లు చర్మాన్ని నునుపుగా యవ్వనంగా ఉంచేందుకు, చర్మ కండరాలను బిగుతుగా ఉండేలా చూసేందుకు సాయపడతాయి.

ఇందులో ఉండే విటమిన్ బి6 మూడ్ బూస్టర్‌గా ఉపయోగపడుతుంది. దిగులు, కుంగుబాటు, ఒత్తిడిలాంటి వాటిని దూరం చేస్తుంది.

ఈ ఫలంలోని పొటాషియం, మెగ్నీషియం రక్తపోటును నియంత్రణలో ఉంచుతాయి. ఒక కప్పు గుజ్జులో.. రోజువారీ తీసుకోవలసిన దాంట్లో 10 శాతం పొటాషియం, 6 శాతం మెగ్నీషియం ఉంటాయి. ఇవి గుండె కవాటాలను వెడల్పు చేసేందుకు తోడ్పడతాయి. దీనివల్ల అధిక రక్తపోటును నియంత్రించవచ్చు. తద్వారా గుండె ఆరోగ్యానికి మేలు జరుగుతుంది.

ఇందులో పీచు పదార్థాలు ఎక్కువ. చక్కని జీర్ణ వ్యవస్థకు ఇవి తోడ్పడుతాయి. సీతాఫలంలోని కరిగే పీచులు మంచి బ్యాక్టీరియా పెరుగుదలకు, తద్వారా జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి తోడ్పడుతాయి.

ఈ పండులో ఉండే క్యాటచీన్, ఎపిక్యాటచీన్, ఎపిగాలో క్యాటచీన్ లాంటి ఫ్లేవనాయిడ్లు క్యాన్సర్ నివారణకు ఉపకరిస్తాయి. మూత్రాశయం, రొమ్ము, పొట్ట, పెద్దపేగు క్యాన్సర్లను నివారించడంలో బాగా సహకరిస్తాయి. ఇందులో ఉండే కారెనాయిక్ యాసిడ్ దీర్ఘకాలికంగా ఉండే వాపుల్ని తగ్గించడంలో కీలకపాత్ర పోషిస్తుంది. క్యాన్సర్, గుండెజబ్బుల నియంత్రణలో ఉపయోగపడుతుంది.

నిండైన రంగుల్లో





సాధారణంగా మనం సీతాఫలాన్ని ఆకుపచ్చ రంగు చెక్కు, తెలుపు గుజ్జు, నలుపు గింజలతోనే చూస్తాం. కానీ ఎరుపు రంగులో ఉండే రెడ్ కస్టర్డ్ యాపిల్, ఊదా రంగులో ఉండే పర్పుల్ కస్టర్డ్ యాపిల్, నారింజ గులాబీల కలబోతగా కనిపించే పింక్ బ్లష్ రకాలు ఇందులో చూసేందుకు విభిన్నంగా కనిపిస్తాయి.

ఉష్ణమండల, సమ సీతోష్ణమండల ప్రాంతాల్లో పండే వీటి శాస్త్రీయ నామం అనోనా స్వామోసా. ఈ పండ్లను నేరుగా తినడంతో పాటు జ్యూస్‌లు, స్మూతీలు, ఐస్‌క్రీంలు, మిల్క్ షేక్‌లు, స్వీట్ల తయారీలో వాడతారు. వీటి గింజల నూనెను తలకు ఉపయోగిస్తారు. చర్మ సౌందర్య ఉత్పత్తులు, గాయాలకు రాసే పూతల తయారీలోనూ వాడతారు.

రావణుడు ఎత్తుకుపోయేటప్పుడు సీతమ్మ ధారాపాతంగా ఏడవడం వల్ల నేల మీద పడ్డ కన్నీటి బొట్ల నుంచి ఈ చెట్టు పుట్టడం వల్ల సీతాఫలం అని పిలుస్తారని ఓ జానపద కథ. వనవాస సమయంలో సీతమ్మ ఈ పండ్లను ఇష్టంగా తినడం వల్ల ఆమె పేరు వచ్చిందని మరో గాథ. చలవ చేసే స్వభావం ఉన్నది, చల్లగా ఉండే కాలంలో వచ్చేదీ కనుక శీ(సీ)తాఫలం అంటారనీ చెబుతారు.

# రోజూ ఉదయాన్నే ఓట్ మీల్ తింటే ఏం జరుగుతుంది?

## ఆహార నిపుణులు చెప్పిన నిజాలివీ..!



ఆహారం శరీరానికి శక్తి వనరు. ప్రతి ప్రాణికి ఆహారం తప్పనిసరిగా ఉండాల్సిందే. అయితే ఆరోగ్యకరమైన ఆహారంలో చాలా ఎంపికలు ఉన్నాయి. వాటిలో ఓట్ మీల్ కూడా ఒకటి. ఈ మధ్య కాలంలో డైటింగ్ చేసేవారు ఎక్కువగా ఓట్ మీల్ ను తీసుకుంటున్నారు. అయితే ఓట్ మీల్ ను ప్రతి రోజూ ఉదాయాన్నే తీసుకుంటే చాలా ప్రయోజనాలు ఉంటాయని ఆహార నిపుణులు చెబుతున్నారు. అవేంటో తెలుసుకుంటే..

**పోషకాలు..**

ఓట్ మీల్ లో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులో ఫైబర్, ప్రోటీన్, ఐరన్, జింక్, మెగ్నీషియం వంటి అనేక విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. ఇవి శరీరానికి పోషణను ఇస్తాయి.

**జీర్ణశక్తి..**

ఓట్ మీల్ లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను సాఫీగా ఉంచుతుంది. మలబద్ధకం వంటి సమస్యలను దూరం చేయడంలో సహాయపడుతుంది. ప్రతిరోజూ ఓట్ మీల్ తీసుకునే వారి జీర్ణశక్తి బలంగా ఉంటుంది.



**బరువు..**

బరువు తగ్గాలని అనుకునేవారు ఓట్ మీల్ తీసుకుంటే చాలా మంచిది. ఇందులో ఉండే ఫైబర్ ఎక్కువ సేపు కడుపును నిండుగా ఉంచుతుంది. అతిగా తినడాన్ని నివారిస్తుంది. ఓట్ మీల్ లో భాగంగా తీసుకునే పండ్ల వల్ల శరీరానికి అదనపు ఫైబర్, విటమిన్లు కూడా అందుతాయి. ఇవన్నీ బరువు తగ్గడంలో సహాయంగా ఉంటాయి.

**గుండె ఆరోగ్యం..**

ఓట్ మీల్ లో కరికే ఫైబర్ ఉంటుంది. ఇది శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. తద్వారా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

**ఎనర్జీ..**

ఓట్ మీల్ లో కార్బోహైడ్రేట్లు కూడా ఉంటాయి. ఇవి శరీరానికి శక్తిని అందించడంలో సహాయపడతాయి. ఉదయాన్నే ఓట్ మీల్ తీసుకుంటే రోజంతా ఎనర్జిటిక్ గా ఉండవచ్చు.

(నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఆరోగ్య నిపుణుల సలహాల మేరకు అందించడం జరుగుతుంది. ఏదైనా సందేహాలు ఉంటే వైద్య నిపుణులను సంప్రదించండి.)



# పిల్లల్లో మైగ్రేన్ నివారణ ఇలా

మైగ్రేన్ (పార్శ్వపునొప్పి) చిన్నపిల్లలకు ఓ సవాలు లాంటిది. పార్శ్వపునొప్పి కారణంగా బడి వేళల్లో పిల్లలు చాలా ఇబ్బందిపడతారు. తరగతిలో ఏకాగ్రత కుదరదు. మూడ్ పాడైపోతుంది. దీన్ని తట్టుకోవడం పిల్లలకు తలకుమించిన పనైపోతుంది. కొన్ని చిట్కాలను అనుసరిస్తే పిల్లలు మైగ్రేన్ బాధ, అసౌకర్యం నుంచి తప్పించుకోవచ్చు.

కారణాలు గుర్తించాలి

మైగ్రేన్ కొన్ని ప్రత్యేకమైన కారణాల వల్ల వస్తుంది. తీవ్రమైన కాంతి, పెద్ద శబ్దాలు, శరీరంలో డీహైడ్రేషన్ వంటివాటితోపాటు చాక్లెట్లు, ప్రాసెస్ చేసిన పదార్థాలతో తయారుచేసిన స్నాక్స్ లాంటివీ కారణం కావొచ్చు. వీటిని గుర్తించి తగినచర్యలు తీసుకోవాలి. తీవ్రమైన కాంతినిచ్చే బల్బులకు దూరంగా కూర్చోవడం, తక్కువ శబ్దం వచ్చేలా పరిసరాలను మార్చుకోవడంతో బడి వేళల్లో మైగ్రేన్ ముప్పును తగ్గించుకోవచ్చు.

**తగినంత హైడ్రేషన్**

పిల్లలు తరగతులు, ఆటల్లో పడిపోయి సరిగ్గా నీళ్లు తాగడం మర్చిపోతారు. కాబట్టి బడికి వెళ్లేటప్పుడు నీళ్లసీసా వెంట తీసుకెళ్లమని గుర్తుచేయాలి. రోజులో తరచుగా నీళ్లు తాగుతూ ఉండమని సూచించాలి. బడిలో కూడా నీళ్లు తాగడానికి విరామం ఇవ్వాలి. శరీరంలో తగినంత హైడ్రేషన్ ఉంటే తలనొప్పికి ఆస్కారం ఉండదు.

**విరామం తీసుకోవాలి**

తలనొప్పిగా అనిపించినప్పుడు పిల్లలు కాసేపు విరామం తీసుకోవాలి. నిశ్శబ్దంగా ఉండే ప్రదేశంలో కూర్చోవాలి. నొప్పి పోయేవరకు కండ్లకు విశ్రాంతినివ్వాలి.


**ఉపశమన పద్ధతులు**

మైగ్రేన్స్‌కు ఒత్తిడి కూడా ఓ కారణమే. బళ్లలో కూడా పిల్లలకు ఒత్తిడి వాతావరణం ఉంటుంది. కాబట్టి, గట్టిగా గాలి పీల్చుకోవడం, విజువలైజ్ చేసుకోవడం లాంటి వ్యాయామాలను పిల్లలు చేస్తూ ఉండాలి. దీంతో ఒత్తిడి కాస్త తగ్గిపోతుంది. తలనొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది.

**ఆరోగ్యకరమైన స్నాక్స్**

తిండి సరిగ్గా తినకపోవడం, చక్కెరలు ఉన్న ఆహారం, ప్రాసెస్డ్ చిరుతిండ్లు కూడా మైగ్రేన్‌కు దారితీస్తాయి. అందుకని పిల్లలకు ఆరోగ్యకరమైన పోషకాలతో కూడిన ఆహారాన్నే పెట్టాలి. మెగ్నీషియం పుష్కలంగా ఉండే గింజలు, ఆకుకూరలు లాంటివి మైగ్రేన్‌ను నివారిస్తాయి. మంచి ఆహారాన్ని నియమిత వేళల్లో తీసుకుంటే తలనొప్పి ముప్పు తగ్గిపోతుంది.

# రోజూ ఒక అరటిపండును నెల రోజులు వరుసగా తినండి..



అరటి పండ్లు పోషకాహారంలో భాగంగా తీసుకుంటారు. చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తినగలిగే పండు అరటి పండే. అరటిపండ్లలో విటమిన్-బి3, బి6, బి12 వంటి పోషకాలు ఉంటాయి. ఇవి మాత్రమే కాకుండా మెగ్నీషియం, పొటాషియం వంటి ఖనిజాలు కూడా ఉంటాయి. రోజూ ఒక అరటిపండును నెల రోజులు క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఊహించని ఫలితాలు ఉంటాయని, కొన్ని వ్యాధులు నయం అవుతాయని అంటున్నారు ఆహార నిపుణులు. అవేంటో తెలుసుకుంటే..

అరటి పండును నెలరోజులు తింటే..

అరటిపండును ఒక నెలపాటు నిరంతరం తినడం వల్ల పొట్టకు చాలా ప్రయోజనం చేకూరుతుంది. ఇది జీర్ణ శక్తిని మెరుగుపరుస్తుంది. మలబద్ధకానికి సంబంధించిన సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది.

అరటిపండు బీపీని అదుపులో ఉంచుతుంది. రోజూ ఒక అరటిపండు తింటే కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. ఇది మూత్రపిండాల పనితీరును కూడా మెరుగుపరుస్తుంది.

అరటిపండు రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఇందులో మెగ్నీషియం, కాల్షియం పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎముకల ఆరోగ్యానికి సహాయపడతాయి.


పోషకాలు..

ఒక మీడియం సైజ్ అరటిపండును రోజూ తింటే దాన్నుండి లభించే పోషకాలు కింది విధంగా ఉంటాయి.

కేలరీలు.. 105
కార్బోహైడ్రేట్స్.. 27గ్రాములు
ఫైబర్.. 3 గ్రాములు
చక్కెరలు.. 14 గ్రాములు
ప్రోటీన్.. 1గ్రాము
సోడియం.. 1.18 మి.గ్రా
పొటాషియం.. 4.22మి.గ్రా

అరటిపండులో కొవ్వులు ఏమీ ఉండవు.

(నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఆరోగ్య నిపుణుల సలహాల మేరకు అందించడం జరుగుతుంది. ఏదైనా సందేహాలు ఉంటే వైద్య నిపుణులను సంప్రదించండి.)



# మహాత్మ మమ్ములను క్షమించు !

**నేటిధాత్రి డెస్క్:**
ఏటా గాంధీ జయంతి సందర్భంగా నివాళి అర్పించి మొక్కులు తీర్చుకుంటున్న నేతలు దేశ,రాష్ట్ర అభివృద్ధిలో మాత్రం గాంధీమార్గం అనుసరించడం లేదు. గాంధీ పేరు చెప్పి చేయాల్సిన దగుల్బాజీ పనులన్నీ చేస్తున్నారు. రౌడీలు రాజ్యమేలుతున్నారు. గాంధీ పాటించిన విలువల్లో ఇసుమంతయినా గ్రహించడం లేదు. అందుకే దేశం ఇన్నేళ్లయినా ముందుకు కదలడం లేదు. అధిక ధరలు, అక్రమాలు, అన్యాయాలు, అత్యాచారాలు పెరగిగి పోతున్నాయి. ఈ దశలో మన గడ్డమీద పుట్టిన మన మహాత్ముడిని, ఆయన ఆశయాలను విస్మరించడం సరికాదు. పాలకులు తమ దృష్టిలో ఒకింత గాంధీమార్గంపై దృష్టి సారిస్తే పల్లెలు, పట్టణాలు, రాష్ట్రం, దేశం బాగుపడగలదు. చిత్తశుద్ధి ఉంటే ఎంతటి కఠిన పరీక్షలయినా ఎదుర్కోవచ్చని గాంధీజీ నిరూపించారు. కొందరు అక్కడక్కడా తమ పాలనలో కొంత చిత్తశుద్ధిని ప్రదర్శించినా..దేశం మొత్తంగా ఈ ఆలోచన రావాలి. స్వాంత్ర్యం వచ్చి 77 ఏళ్లు దాటినా ఇంకా దరిద్ర నారాయణులగానే అనేకులు మిగిలారు. రాజకీయం అంటే అధికారం అనుభవించడం తప్ప దేశాన్ని గురించి ఆలోచన చేయని నేతలు ఇవాళ రాజ్యమేలుతున్నారు. అప్పనంగా సంపాదించడం, అధికారం వెలగబెట్టడం అలవాటుగా చేసుకున్నారు. కనీసం గాంధీ మార్గంలో గ్రామాలను అభివృద్ధి చేయాలన్న సంకల్పం రావాలి. అహింసతో ప్రజలను ముందుకు తీసుకుని వెళ్లాలి. ప్రజలే తమ అధికారానికి కారకులు కనుక వారికి మేలు చేయాలన్న సంకల్పంతో ముందుకు సాగాలి. నేటికీ గ్రామాల స్వయం సమృద్ధి సాధ్యం కాకపోవడానికి పాలకుల విధానాలే కారణం. గ్రామాలను సర్వతోముఖాభివృద్ధికి పాటుపడి ,గ్రామీణ ఆర్థిక వ్యవస్థను గాడినపెట్టడంలో లేదా బలోపేతం చేయడం ఇంకా నినాదాలతోనే సరిపుచ్చుతున్నారు. అభివృద్ధి అన్నది నినాదంగా మిగిలిపోరాదు. గ్రామలను అభివృద్ధి చేస్తూ మౌళిక సదుపాయాల కల్పనలో ఖచ్చింతంగా ఓ విధాన నిర్ణయంగా సాగాలి. అప్పుడే గాంధీ మార్గంలో నడుస్తున్నామని చెప్పుకోవచ్చు. ఆయనకు నిజమైన నివాళి అర్పిస్తున్నామని చెప్పుకుంటున్న వారు ఇందుకు తగిన విధంగా అడుగులు వేస్తున్నామా అన్నది ఆలోచించాలి.
కేవలం గాంధీని స్మరించడంతో ఆశయాలు నెరవేరవు. మహాత్ముడి ఆశయాలు నెరవేరాలంటే ఆయన ప్రవచించిన సిద్ధాంతాలను కొంతయినా నెరవేర్చేలా యత్నించాలి. అధికారం ఉన్నా..నిధులు సమకూరుతున్నా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను ఎందుకు మార్చలేకపోతున్నామో అన్నది నేటి పాలకులు ఆలోచించాలి. గాంధీజీ చెప్పిన చాలా విషయాలు నేటి ఉద్యమాలకు, ప్రభుత్వాల కు, దేశాలకు ఎజెండాలవుతున్నాయి. ప్రపంచానికి మహాత్మా గాంధీ శాంతి మార్గాన్ని చూపడమే కాకుండా గొప్ప ఆధ్యాత్మిక సంపదను వారసత్వంగా అందించారు. గాంధీజీ తన బోధనలు, నడవడి ద్వారా ప్రపంచానికి గొప్ప ఆధ్యాత్మిక వారసత్వ సంపదను అందించారు. గాంధీ భారత స్వాతంత్ర్య ఉద్యమాన్ని అహింసా మార్గంలో నడిపించిన తీరుతోనే ఆయనపై నేటికీ పరిశోధనలు కొనసాగుతున్నాయి. అనేక దేశాలు ఆయన చూపిన మార్గంలో పయనించే ప్రయత్నాలు చేస్తున్నాయి. సామాజిక కార్యకర్త అన్నా హజారే కూడా గాంధీ చూపిన అహింసామార్గంలోనే ముందుకు సాగి దేశంలో కదలిక తీసుకుని వచ్చారు. గాంధీ తర్వాత అవినీతి గురించి, రాజకీయాల్లో మార్పు వంటి అంశాలు జాతీయ అజెండా అయ్యాయి. అవినీతికి వ్యతిరేకంగా రాలేగాంవ్ సిద్ధిలో ఉండే హజారే యావత్ దేశాన్ని కదలించాడు. ముఖ్యంగా ఈ తరం అంతా జాతీయ జెండాలతో ఆయన వెనుకే నిలబడింది. లాఠీ దెబ్బలు లేకుండా, హింసాపద్ధతలకు తావీయకుండా ఆయన జాతీయ జెండా చేత పట్టారు. గాంధీ టోపీ పెట్టారు. 'గాంధీనే నా మార్గం' అన్నారు. యావత్ దేశాన్ని తన వెంట నడిపించుకున్నారు. ఈ తరం నెత్తుల మీద గాంధీ టోపీలు
పెట్టుకోవడానికి నాటి గాంధీ ఆలోచన, ఆచరణ తప్ప మరోటి కాదు. అంటే ఉద్యమాలు చేసే వారికి తరతమ బేధాలు లేకుండా ఉద్యమంలోకి వచ్చే స్ఫూర్తికి గాంధీనే పునాది అని గుర్తించాలి. నేటి రాజకీయ నాయకులు బాపూను తలచి దండలు వేయడం తప్ప ఆయన ఆశయాలను తుంగలో తొక్కారు. ఈ దేశం ఎంతో ప్రగతి సాధించడానికి అవకాశం ఉన్నా స్వార్థ రాజకీయాల కారణంగా ముందుకు సాగలేకపోయాం.
ఆ సంకల్పంతో ఆయనకు నివాళి అర్పిస్తే బాపూ కూడా ఆనందిస్తాడు. తాను నమ్మిన అహింసా సిద్ధదాంతం కావచ్చు లేదా... ఉద్యమపంథా కావచ్చు...ఆచరించి బ్రిటిషు వారికి వ్యతిరేకంగా గాంధీ దేశం కోసం పోరాటం చేశారు. బ్రిటిషు వారిచేతనే భేష్ అన్పించుకోవడమే గాకుండా వారిని గడగడలాడించారు. గాంధీ ప్రత్యేకత అంటే అదే. ఆయన తను చెప్పిన సిద్ధాంతాన్ని ఆచరించారు గనుకనే అశేషమైన ప్రజల మద్దతు సాధించగలిగారు. దేశ ప్రజల ఆలోచన స్థితిని, వారి చైతన్యాన్ని గుర్తించి వారిని ఉద్యమంలోకి రప్పించాలో గ్రహించిన గాంధీ స్వాతంత్ర్యాన్ని సాధించగలిగారు. అందుకే ఆయన నాటి భారత సమాజాన్ని కదలించేందుకు చాలా చిన్నచిన్న విషయాలనే ఎంచుకున్నారు. అంతే కాదు ప్రజల నిత్య జీవితంపై ప్రభావం చూపించే ఉప్పును ఉద్యమానికి ఆయుధం చేసుకున్న ధీశాలి. నిత్యావసరాలను, అత్యంత ప్రభావం చూపే అంశాలే ఆయన ఉద్యమ ఇతి వృత్తాలు. అందుకే దండి ఉప్పు సత్యాగ్రహం యావత్ దేశాన్ని కదలించింది. అందుకే అంతకు ముందు ఎంతో మంది స్వతంత్ర ఉద్యమాన్ని నడిపినా గాంధీకి ముందు గాంధీ తర్వాత అనే విభజన రేఖ వచ్చింది. అంతలా ఉద్యమాలను, ప్రజలను, పాలకుల ను గాంధీ ప్రభావితం చేశారు. ఒక్క మాటలో చెప్పాలంటే తెల్లవారిని తరిమి కొట్టేందుకు ఎలాంటి ఆయుధాలు అక్కర్లేకుండా ముందుకు సాగిన ఉక్కు సంకల్పం గాంధీ సొంతం. నాడు బ్రిటిషు ప్రభుత్వం పై యుద్ధం చేయడానికి ఆయన అహింసను ఆయుధంగా చేసుకున్నాడు కనుకనే బలవంతులైన వారిని ఎదిరించ గలిగారు. ప్రజలు కూడా ఎక్కడిక్కడా అహింసతో అడ్డుకున్నారు. గోచీ పెట్టుకున్న ఈ పెద్దాయన తో తమకు పేచీ లేదని బ్రిటిషు పాలకులు భావించేలా చేశారు గాంధీ. కానీ ఆయనే తన శాంతియుత పద్ధతులతో బ్రిటిషర్లను గడగడలాడించాడు. ఆనాటి ఉద్యమాన్ని ప్రత్యక్షంగా చూసిన వారు గాంధీ పట్ల ఆరాధ్య భావం పెంచుకున్నారు. ఆయన ఉద్యమానికి ముగ్ధులయ్యారు. ఇంతటి అసాధారణ ప్రతిభ కలిగిన ఓ వ్యక్తి రక్త మమాంసాలతో ఈ భూమ్మీద జీవించాడంటే నమ్మలేకపోతున్నా మంటూ ప్రఖ్యాత శాస్త్రవేత్త ఐన్‌స్టీన్ గాంధీ గురించి చేసిన వ్యాఖ్యలు మహాత్ముడి గొప్పతనానికి నిదర్శనాలు. తాను చెప్పిన సిద్ధాంతాన్ని ఆచరించి చూపిన మహనీయుడు బాపు. ప్రజలను తమ సమస్యల పట్ల ముందుకు తీసుకుని వెళ్లాలన్న విషయాలను సూటిగా, భక్తి మార్గంలో, నైతిక మార్గంలో బోధించారు. అవే ఆయనను మహాత్ముడిగా నిలబెట్టాయి. చెప్పిన సిద్ధాంతాలను ఆచరించడం వల్లనే ప్రపంచ చరిత్రలో ఆయన చిరస్మరణీయమైన వ్యక్తిగా నిలబడ్డాడు. ఆయన మనగడ్డమీద పుట్టడం మన అదృష్టం. ఆయనకు నివాళిగా దేశ పాలకలు ఉ సత్ సంకల్పంతో పనిచేస్తారని ఆశిద్దాం.


## నమ్మిన సిద్ధాంతం కోసం కట్టుబడ్డ గాంధీ

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
గాంధీ చూపిన అహింసా మార్గంపై ప్రపంచ దేశాల్లో అనేక పరిశోధనలు సాగుతున్నాయి. ఆయన మార్గంలో పయనించేందుకు అనేకమంది ప్రయత్నిస్తున్నారు. అహింసా యుతంగగా ఆయన చేసిన పోరాటం నేటికీ అనుసరణీయంగా మారింది. గాంధీ వచ్చిన తరవాతనే స్వతంత్ర ఉద్యమం 1920ల తర్వాతనే బలంగా ప్రారంభం అయింది. చాలా ప్రభావవంతంగా గాంధీజీ దూసుకొచ్చారు. ఏయే అంశాలను తీసుకుంటే ప్రజలు కదులుతారు. ప్రజలను ఎట్లా ఉద్యమంలోకి రప్పించాలి. దక్షిణాఫ్రికా నుంచి వెనక్కు వచ్చిన గాంధీ, ఆ వెంటనే భారత జాతీయోద్యమంలో ప్రవేశించారు. తాను అభిమానించే గోఖలే స్థానాన్ని భర్తీ చేయాలనుకున్నారు. కొల్లాయి కట్టిన గాంధీని చూస్తే ఇవాళ నిర్లిప్తంగా అనిపించవచ్చును కానీ, అది ఆయన తన రాజకీయ లక్ష్యసాధనకు ఎంచుకుని ధరించిన ఆహార్యం. ఆయన తనను తాను ప్రజల ముందు నిలబెట్టుకోవడానికి తనకంటూ ప్రత్యేకతను సాధించారు. బలహీనుడిలాగా, బాధితుడిలాగా, ఒక గ్రామీణ భారతీయుడి రూపురేఖలకు దగ్గరగా ఉండాలనుకున్నాడు. ఇలా చెప్పిన సిద్ధాంతాలను ఆచరిస్తూ అందరినీ కలుపుకుని ముందుకు తీసుకుని పోవడం ద్వారా బలమైన బ్రిటిషర్ల నుంచి దేశ దాస్య శృంఖలాలను తెంచగలిగారు. ఆయన ఏదైతే చెప్పారో..దానినే అనుసరించారు. తిలక్, చంపారన్, రౌలట్ చట్టం, సహాయనిరాకరణ, ఖిలాఫత్ ఉద్యమం ఈ వరుస సందర్భాలతో తనను తాను నిలబెట్టుకున్నాడు. అహింసను ఊతకర్రగా చేసుకుని విదేశీ వస్తు బహిష్కరణ, స్వదేశీ వస్తు వినియోగం, అస్పృశ్యతా నివారణ వంటి కార్యక్రమాలను ప్రతిపాదించి, దేశవ్యాప్తంగా జాతీయోద్యమానికి విస్తృతమైన పునాదిని నిర్మించారు. జాతీయోద్యమాన్ని ఏకోన్ముఖంగా తీసుకుని పోవడానికి ఆయన అనుస రించిన అనేక పద్ధతుల్లో తన ఆహార్యం కూడా ఒకటి. అలాంటి వారినే తన వెంట ఉంచుకున్నారు. వారిని మాత్రమే ప్రోత్సహించారు. అందుకే భగత్‌సింగ్, సుభాష్ చంద్రబోస్ లాంటి విప్లవభావాలున్న వారు ఆయనను అనుసరించలేక పోయారు. బ్రిటిషర్ల దాష్టీకాన్ని ఎండగడుతూ వారికి వ్యతిరేకంగా భారత జాతీయోద్యమం 1857లో ఉవ్వెత్తున ఎగిసినా దానికి ఓ ఉద్యమ పంథా లేదనే చెప్పాలి. అక్కడక్కడా వచ్చిన నిరసనలు బ్రిటిషర్లపై ఉద్యమించడానికి ఊతమయ్యాయి. అయితే గాంధీ ప్రవేశం తరవాతనే ఉద్యమం ఓ పద్ధతిలో ముందుకు సాగిందనే చెప్పాలి. ఆనాటి ప్రథమ స్వాతంత్ర్య పోరాటం లేదా తిరుగుబాటు దీర్ఘకాలం పాటు, బహుముఖంగా సాగింది. ఏ ఒక్కరి నాయకత్వంలో అది సాగలేదు. అనేకమంది తిరుగుబాటుదారులు తమకుతాముగా ముందు నిలబడి బ్రిటిషర్లను ఎదుర్కొనే ప్రయత్నం చేశారు. అందుకే ఆనాటి పోరాటం లేదా జాతీయో ద్యమం పతాకస్థాయికి చేరలేదు. భగత్‌సింగ్ వంటి యోధుల ఉరిశిక్షల విషయంలో కానీ, దండి సత్యాగ్రహం సందర్భంగా చౌరాచౌరీలో ప్రజాగ్రహం విషయంలో కానీ గాంధీ తన మూల సిద్ధాంతాన్ని వదులుకోలేదు. ఉద్యమంలో హింస చెలరేగితే అనేక ఇతర సందర్భాలలో జనం ఆవేశాలను చల్లార్చిన తరవాతనే ముందుకు కదిలారు. తాను హిందువునే కానీ భారత సమాజం మత సమాజంగా ఉండకూడ దంటారు. సంపన్నులైన వారు సమాజ సంపదకు ధర్మకర్తలుగా వ్యవహరించి, ఇతరులను ఆదుకోవాలం టారు. మొత్తం మీద ఉద్యమానికి నైతికతను జోడించడం ద్వారా, కొత్త రాజకీయ వ్యూహరచన చేశారు గాంధీ.నాటి అతివాద హైందవ శక్తులు, కమ్యూనిస్టులు కూడా ఎవరి కారణాలకు వారు ఉద్యమాన్ని ఉధృతం చేయడానికి విముఖంగా ఉన్న కాలంలో, గాంధీ క్విట్ ఇండియా నినాదానికి సిద్ధపడ్డారు. దేశవిభజన మాత్రం గాంధీ చరిత్రలో ఓ మచ్చగా మిగిలింది. దక్షిణాఫ్రికా నుంచి వెనక్కు వచ్చిన గాంధీ, ఆ వెంటనే భారత జాతీయోద్యమంలో ప్రవేశించారు. తాను అక్కడ అవమానానికి గురైన తరవాత ఈ తెల్లవారి అహంకారాన్ని అణచివేసేందుకు భారత జాతీయ ఉద్యమంలో కీలకభూమిక కావాలన్న సంకల్పంతోనే రంగంలోకి దిగారు. తనకంటూ ప్రత్యేకతను రూపొందించుకుని బలవంతుడైన శత్రువును
బలహీనమైన వ్యక్తిగా కనిపిస్తూనే ఎదిరించే సాహసం చేసాడు. దక్షిణాఫ్రికాలో రైలుబండిలో ఆయనకు ఎదురైన చేదు అనుభవం నుంచి, బ్రిటిష్ పాలనలో మనిషిగా, భారతీయుడిగా తనకు హక్కులు లేవని గుర్తించాడు. అంతే కాదు, భారతీయుడు కావడం వల్లనే తనకు మానవహక్కులు లేవని తెలుసుకున్నాడు. ఈ తెలివిడిని భారతదేశంలోని కులవ్యవస్థకు అన్వయించి చూడాలని ఆయన అనుకోలేదు. దర్బన్ నగరంలో ఫీనిక్స్ ఇంట్లో ఉన్నప్పుడు, అతిథి ఉపయోగించిన మరుగుదొడ్డి శుభ్రం చేయనందుకు భార్య కస్తూర్బాను చలిరాత్రిలో తెల్లవార్లూ ఇంటివెలుపల ఉంచి శిక్షించాడు గాంధీ. ఆమె ఆ శిక్షను ఎంతో నిష్ఠగా అనుభవించడం చూసి, ఆయనకు సహనం, అహింసల గొప్పతనం తెలిశాయని అంటాడు. భారతదేశంలో అప్పటికే ఉన్న విప్లవ ధోరణులను మినహాయించడానికే అహింసను ఒక ప్రధాన ప్రాతిపదికగా ఆయన తీసుకున్నారని అనుకోవాలి. అందుకే భగత్‌సింగ్, సుభాష్ చంద్రబోస్ వంటి వారి చర్యలను అంగీకరించ లేదు. వారితో తనకు పొగదని ఖరాఖండిగా తేల్చి చెప్పారు.

## స్వదేశీ ఉద్యమం కోసం పరితపించిన గాంధీ



**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
స్వదేశీ ఉద్యమం ద్వారా మాత్రమే భారత్ ఒక బలమైన, స్వయంసమృద్ధ దేశంగా రూపొందగలదని ఆయన ఆనాడే ప్రవచించారు. ఈ నేపథ్యంలో నేడు భారత్ స్వదేశీ ఉద్యమ బాటలోనే ముందడుగు వేస్తోంది. దీంతో చిన్న పరిశ్రమల వికాసానికి ఒక అవకాశం లభించింది. ఫలితంగా మారుమూల ప్రాంతాల్లో గ్రామీణులు కూడా ఆర్థికంగా స్వావలంబన సాధించడానికి వీలు కలిగింది. స్వదేశీ విధానంతోనే దేశం స్వయంసమృద్ధం కావాలనే గాంధీజీ ఆకాంక్షకు అనుగుణంగా చాలాకాలం తర్వాత మనం వేసిన అడుగులు సత్ఫలితాలనిస్తున్నాయి. నేడు ప్రజల్లోనూ స్వదేశీపై అవగాహన పెరుగు తుండటం ఎంతో హర్షణీయం. మన గ్రామాలన్నీ పరిశుభ్రంగా, ఆరోగ్యంగా ఉండాలి. ఈ బృహత్ కార్యాచరణలో భాగంగా ప్రభుత్వం 'పరిశుభ్ర భారతం' (స్వచ్ఛ భారత్) వంటి బృహత్ కార్యక్రమాన్ని చేపట్టింది. దీనివల్ల గ్రామాలు, నగరాలు శుభ్రంగా తయారవుతున్నాయి. గ్రామీణ సంస్కరణల్లో పరిశుభ్రతకు స్థానం లేకపోతే మన గ్రామాలు చెత్తబుట్టల్లా మిగిలిపోతాయని గాంధీ చెప్పేవారు. గ్రామీణ పరిశుభ్రత ప్రజాజీవనంలో అవిభాజ్యం. ఇది అవసరమేగానీ, ఈ లక్ష్యాన్ని సాధించడం కష్టం. ఇందుకోసం మనం కఠోరంగా శ్రమించడమే గాక అపరిశుభ్రత నడుమ జీవించే మన చిరకాల అలవాటును త్యజించి తీరాలి. ఇక పల్లెల తరహాలోనే పట్టణాల పరిశుభ్రత గురించి కూడా గాంధీజీ ఆలోచించేవారు. ఈ విషయంలో నగరాల పరిశుభ్రతకు పవిత్రతను ఆపాదించే పాశ్చాత్య దేశాల నుంచి మనం నేర్చుకోవచ్చునని, ఆయన చెప్పేవారు. ఈ విధానాన్ని మనమింకా అలవరచుకోవాల్సి ఉంది. గాంధీజీ ప్రబోధాలు అజరామరం. క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరీక్షించి నిర్ధారించుకున్న తర్వాతే జాతిపిత వాటిని బోధించడం ఇందుకు కారణం. స్థల,కాలాలతో నిమిత్తం లేకుండా ఆయన ప్రబోధాలు నిత్యం అనుసరణీయాలు. ఆ మేరకు గాంధీమార్గం అత్యుత్తమం.. అత్యంత శాశ్వతమని ప్రపంచం గ్రహిస్తోంది.యుద్ధాలు జరుగుతున్నకాలం. బాంబులతో జనాలను లేకుండా చేస్తున్న రోజులు. బాంబు దాడులతో దేశాలన్నీ అతలాకుతలం అవుతున్నాయి. ఈ క్రమంలో జాతిపిత మహాత్మా గాంధీ ప్రబోధాల ప్రభావశీలత ఎంతటిదో నేడు ప్రపంచమంతటా రుజువైంది. సముద్రమంతటి విశాలమైన ఆయన ఆలోచనా దృక్పథం సాయంతో విశ్వ జనావళి తమ
సమస్యల చిక్కుముడులను విప్పు కుంటోంది. ఆయుధ పోటీ నడుమ చిక్కుకుపోయిన ప్రపంచం ఈనాడు గాంధీ సిద్ధాంతంపై గాఢమైన విశ్వాసం ప్రదర్శిస్తోంది. యుద్ధాలు ఏ సమస్యనూ పరిష్కరించజాలవని ప్రజలు అర్థం చేసుకోక తప్పని పరిస్థితి నేడు ఏర్పడింది. ప్రపంచంలో హింసాత్మక విప్లవాలు ఏ మార్గాన్నీ చూపలేకపోయాయి. అనివార్యంగా అనుసరించదగిన అత్యుత్తమ మార్గం సత్యాగ్రహం, అహింసేనని కాలమే స్పష్టంగా నిరూపించింది. తదనుగుణంగా భిన్నాభిప్రాయాలను, నిరసనను వ్యక్తం చేయడానికి ప్రత్యామ్నాయ, మానవీయ మార్గం ఒకటి ఉందని విశ్వ మానవాళి, వ్యవస్థలు లేదా దేశాలు విశ్వసిస్తుండటం తిరుగులేని వాస్తవం. గాంధీజీ ఆలోచనలోని ఔచిత్యం కాలంతోపాటు ముందుకు సాగుతోంది. ప్రస్తుతకాలంలో పర్యావరణ పరిరక్షణ అనేది అంతర్జాతీయ సమాజం ఎదుర్కొంటున్న అత్యంత ప్రాధాన్య సమస్యగా పరిణమించింది. పర్యావరణ పరిస్థితులు దిగజారటంపై ప్రపంచవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో మేధావులు, ఉద్యమకారులు ఆందోళనలు చేస్తున్నారు. అయితే, పర్యావరణం గురించి జాతిపిత మహాత్మాగాంధీ తనదైన సిద్ధాంతాన్ని ఏనాడో ఆవిష్కరించారు. పర్యావరణం అనే మాట బాపూజీ కాలంలో వాడుకలో లేనప్పటికీ ఆయన దార్శనికత ఎంతో ముందుచూపుతో ఉండేది. అందుకే ఇప్పుడు మనం ఎదుర్కొంటున్న పరిస్థితులను అప్పట్లోనే అంచనా వేయగలిగిన ఆయన ఎంతగానో ఆందోళన వెలిబుచ్చారు. 'ప్రతి ఒక్కరి అవసరాన్నీ తీర్చగలిగినంత ప్రకృతి వనరులు ఈ భూమ్మీద ఉన్నాయి... అంతేగానీ దురాశను తీర్చగలిగినంతగా కాదు' అని గాంధీజీ విశ్వసించారు. 'స్వాస్థ్యకీ కుంజీ' అనే వ్యాసంలో పరిశుభ్రమైన గాలి గురించి ఆయన తన అభిప్రాయాలను వెల్లడించారు. ప్రతి జీవికీ గాలి, నీరు, ఆహారం మూడూ ప్రాణాధారమే అయినా, వాటిలో పరిశుభ్రమైన గాలి అత్యంత ప్రధానమైనదని నొక్కిచెప్పారు. నూలు వడికి చేనేత వస్త్రాలను ధరించాల్సిందిగా భారతీయులందరికీ ప్రబోధించారు. స్వదేశీ భావనను ప్రోత్సహించడం మాత్రమేగాక సాధారణ వ్యర్థాలతోపాటు జౌళి మిల్లుల నుంచి వెలువడే వ్యర్థాలను తగ్గించాలన్నది ఆయన ప్రబోధంలోని అంతరార్థం. గ్రామీణాభివృద్ధి విషయంలో కూడా ఆయన చూపించిన మార్గం ఇప్పటికి అనుసరణీయం. గ్రామాల సముద్ధరణ గురించి 1946లో 'హరిజన సేవక్' పత్రికలో రాసిన వ్యాసంలో–, 'గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి కళలు, హస్తకళా ప్రావీణ్య ఉండాలంటే.. వారి ఉత్పత్తులకు ఆయా గ్రామాల వెలుపల కూడా జనాదరణ ఉండాలి' అని వివరించారు. ఒకవైపు స్వాతంత్ర్యం కోసం అహింసాయుత పోరాటం కొనసాగిస్తూనే... మరోవైపు అసంఘటితంగా ఉన్న భారతీయ సమాజ నిర్మాణాన్ని సంఘటితం చేయడం కోసం వినూత్న కార్యక్రమాలకు రూపుదిద్దేవారు. మెరుగైన సమాజ నిర్మాణంలో విద్య ప్రధాన పాత్ర పోషించగలదని గాంధీజీ విశ్వసించారు. అంతేకాకుండా 1917లో చంపారన్ సత్యాగ్రహం సందర్భంగా 'బర్హర్వా లఖన్‌సేన్'లో తొలి ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేశారు. విద్యకు గల ప్రాముఖ్యాన్ని వివరిస్తూ 1937 మే 8వ తేదీన 'హరిజన్'లో ఒక వ్యాసం రాశారు. 'మానవుడంటే నిండు మేధస్సు గానీ, –స్థూలశరీరం గానీ కాదు. హృదయం లేదా ఆత్మ కాదు. ఓ సంపూర్ణ మానవ సృష్టి జరగాలంటే వీటన్నిటితో కూడిన సముచిత, సుస్థిర సమ్మేళనం అవసరం. విద్యలోని అసలైన ఉద్దేశం ఇదే' అని విశదీకరించారు.



## తెలంగాణ ఉద్యమంలో ముందున్న గాంధీ

**హైదరాబాద్,నేటిధాత్రి:**
నేటి ఆధునిక సమాజంలో గాంధీ ఉద్యమ పంథాను ఎంచుకున్న కారణంగానే ప్రత్యేక తెలంగాణ సాధ్యం అయ్యింది. దేశంలో ఎక్కడైనా ఇప్పుడు గాంధీ సూచించిన గ్రామీణ ఉద్యమాన్ని తాము ముందుకు తీసుకుని వెళుతున్నామని నేతలు కూడా ప్రకటిస్తున్నారు. ఈ మధ్య గాంధీకి తగిన గౌవరం దక్కడం లేదని కూడా అంటున్నారు. తెలంగాణ ఉద్యమం సొంతం గాంధేయ మార్గంలోనే నడిచింది. అహింసామార్గంలో కేవలం నిరసనలు, అరెస్టులతో ఉద్యమాన్ని గాంధీ అహింసామార్గంలో పయనించేలా చేయడంలో ఉద్యమకారులు కృతకృత్యులయ్యారు. అయితే ఆనాడు గాంధీకి ఎదురైన సంఘటనలు తెలంగాణ ఉద్యమంలోనూ కానవచ్చాయి. బలిదానాలు ఇందులో ప్రధానంగా చెప్పుకోవాలి. తెలంగాణ కోసం ఎలుగెత్తిన ఎందరో యువకిశోరాలు తమ జీవితాలను త్యాగం చేశారు. ఉద్యమంలో పాల్గొన్న కెసిఆర్ కావచ్చు, ప్రొఫెసర్ కోదండరామ్ కావచ్చు..యాత్ తెలంగాణ ప్రజలు గాంధీ అనుసరించిన అహింసామార్గంలోనే ముందుకు సాగారు. అందుకే ఎక్కడా హింసకు తావులేకుండా ఉద్యమం సాగి విజయం సాధించింది. ఇది ప్రపంచానికి మరోమారు గాంధీ గొప్పతనానికి నిదర్శనంగా నిలిచింది. గాంధీ పేరు ఎత్తుకున్న తర్వాత ప్రభుత్వాలు ఏమీ చేయలేక పోయాయి. పైగా ప్రజలు స్వచ్ఛందంగా, స్వేచ్ఛగా రోడ్లపైకి వచ్చి ఉద్యమించారు. ఇది మన కళ్ల ముందు జరిగిన చరిత్ర. ఈ ఉద్యమం విజయం సాధించింది. 1952 కానీ, 1969 ఉద్యమాల్లో గాంధీ సిద్ధాంత ప్రస్తావన లేదు. అందు వల్ల నాటి ప్రభుత్వాలు ఆనాటి ఉద్యమాన్ని అణిచివేయగలిగాయి. ఈ సారి ఉద్యమంలో గాంధీ ముందు వరుసలో ఉన్నారు. గాంధీ సిద్ధాంత ఆధార ఉద్యమమని ఆచరణ ద్వారా ఉద్యమ నాయకత్వం చూపించింది. అందువల్ల తెలంగాణకు పోరాటాలే తప్ప విజయాలు లేవు అనే వేదనను తొలగించిందీ గాంధీ మార్గమే. కేజీవ్రాల్ వంటి వారు రాజకీయాల్లోకి వచ్చి ముఖ్యమంత్రి అయ్యారు. ఈయనకూ స్ఫూర్తి గాంధీనే. ఆయన చేసిన ఆందోళనలు, ధర్నాలన్నీ గాంధేయ మార్గంలోనే సాగాయి. ఎక్కడ హర్తాళ్ చేసినా గాంధీనే స్ఫూర్తిగా తీసుకున్నారు. మొత్తంగా కేజీవ్రాల్ వెంట ఢిల్లీ నడిచింది. కానీ వారిని నడిపించింది గాంధీనే. అందుకే కేజ్రీవాల్ అవినీతి వ్యతిరేక ఉద్యమంలో అన్నా హజారేతో కలసి ఉద్యమించి విజయం సాధించారు. హింసను, ప్రతీకారేచ్ఛను ఆదర్శంగా చూపించే సినిమాలను ఆరాధించే జనం దృష్టిలో అహింస పెద్ద ఆదర్శం కాదు. కానీ అహింసా పద్ధతుల్లో పోరాటం నిజజీవితంలో మాత్రం హీరోజయిజంగానే నిలబడుతుందని తెలంగాణ ఉద్యమం నిరూపించింది. తెలంగాణ ఉద్యమంలో రక్తం చిందకుండా నాయతక్వం ముందుకు సాగాలన్న నిర్ణయానికి గాంధీ ఆచరణెలి ప్రేరణ.

## స్వచ్ఛత స్వయం సమృద్ధితోనే గ్రామీణ వికాసం




**హైదరాబాద్,నేటిధాత్రి:**
గ్రామాల అభివృద్ధికి దేశంలో ప్రతిపాదించిన గ్రామప్రణాళిక నమూనా లన్నీ కూడా గాంధీ స్ఫూర్తితోనే తీసుకున్నవని గుర్తించాలి. గ్రామాల అభివృద్ధితో పాటు స్వచ్ఛత సాధించడానికి ప్రజలను ఆలంబనగా చేసుకుని పాలకులు ముందుకు సాగుతున్నారు. గ్రామాల్లో ప్రజల మధ్య హింస లేకుండా ప్రశాంత వాతావరణం తీసుకుని రావాలన్న బలమైన సంకల్పం మహాత్ముడికి ఉండేది. అందుకే ఆయన విజయం సాధించారు. తొలితరం నాయకుల్లో గాంధీ ప్రభావం ఉంది. అందుకే వారు చేపట్టే కార్యక్రమాలు విజయవంతం అవుతూ వచ్చాయి. గాంధీ స్ఫూర్తితోనే అనేక గ్రా మాలు
అభివృద్ధిలో ముందుకు సాగుతున్నాయి. పల్లెలను అభివృద్ధి నమూనాలు చేయాలన్న సంకల్పం వెనక బలమైన కారణం ఇదే. ప్రజలను అభివృద్ధిలో భాగస్వామ్యం చేస్తే పనులకు ఢోకా ఉండదని మహాత్ముడిని ఆదర్శంగా తీసుకుని ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యపడుతుందని గ్రహించి దిశానిర్దేశం చేస్తున్నారు. గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రత, రైతుల అభివృద్ధి, గ్రామీణ వృత్తులకు పూర్వ వైభవం తీసుకున రావడం వంటి అనేక కార్యక్రమాలన్నీ గాంధీ స్ఫూర్తితో నడుతుస్తున్నామని ప్రధాని మోడీ పదేపేద చెబుతున్నారు. పల్లెల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక వెనక గ్రామాలు అభివృద్ధి చెందాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. పల్లె పచ్చని చెట్లతో, స్వచ్ఛంగా కళకళలాడాలంటే అందరి సహకారం అవసరం. అలాగే ప్రతి ఒక్కరూ పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాల్సి ఉంది. ఆర్థిక సంఘం, ఉపాధి నిధులు ఉపయోగించి గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళితే గాంధీ కోరుకున్న గ్రామ స్వరాజ్యం వికసిస్తుంది. ఇకపోతే అందర్నీ కలుపుకుపోయేలా కార్యాచరణ ఉండాలి. ఈ దేశంలో విద్వేషాలు రగలొద్దు.. విద్వేష రాజకీయాలను గ్రహించి యువత అప్రమత్తంగా ఉండాలి. ఈ దేశం చాలా గొప్ప దేశం. సహనశీలత దేశం. అవసరమైన సందర్భాల్లో త్యాగాలకు సిద్ధపడే దేశం. పోరాటాలతో ముందుకు పోయే దేశం. అందర్నీ కలుపుకుపోయేటటువంటి అద్భుతమైన దేశం. పూలబోకే లాంటి గొప్ప దేశం. ప్రేమతో బతికేటటువంటి ఈ దేశంలో కొద్దిమంది దుర్మార్గులు.. వాళ్ల స్వార్థ, నీచ ప్రయోజనాల కోసం విషబీజాలు నాటే ప్రయత్నాలు చేస్తున్నారు. అది ఏ రకంగా కూడా సమర్థనీయం కాదు.. ఏ రకంగా కూడా సమాజానికి మంచిది కాదు. ఈ భారతదేశం విద్యార్థులుగా, యువకులుగా ఈ దేశాన్ని గొప్ప దేశంగా తీర్చిదిద్దుకునే కర్తవ్యం యువత మీద ఉంది. విద్యతో పాటు సామాజిక విద్యను కూడా పెంపొందించుకోవాలి. పుట్టిపెరిగిన గ్రామాలను తీర్చిదిద్దుకునే బాధ్యత కూడా యువత తీసుకున్నప్పుడే గాంధీజీ ఆశయం నెరవేరగలదు.

## నేటినుంచే బతుకమ్మ సందడి

**నిజామాబాద్,నేటిధాత్రి:**
శరన్నవరాత్రులు, బతుకమ్మ పండుగ ఈ రెండు కలగలిపి రావడంతో తెలుగు రాష్ట్రాల్లో సందడి నెలకొననుంది. బెంగాల్లో దుర్గా నవరాత్రులు వైభవంగా చేస్తారు. ఎపిలో కూడా శరన్నవరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా సాగుతాయి. దీంతో అమ్మవారి ఆలయాలు ముస్తాబు అయ్యాయి. బాసర, ధర్మపురి, విజయవాడ, శ్రీశైలం ఆలయాల్లో ఉత్సవాలు వైభవంగా సాగుతాయి. బుధవారం అమావస్యతో పెతరమావాస్యగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు మొదలవుతాయి. అలాగే పెద్దలకు బియ్యం ఇవ్వడం తెలంగాణలో ఆనవాయితీ. ఇది అమావాస్యరోజు పెద్ద ఎత్తున చేపడతారు. ఇదే క్రమంలో తెలంగాణ పూల జాతర బతుకమ్మలకు కూడా ప్రత్యేకత ఉంది. తెలంగాణ ఆడబిడ్డలు ఎంతో సంబురంగా జరుపుకునే పండుగ బతుకమ్మ ఏటా 9 రోజుల పాటు అంగరంగ వైభవంగా సాగుతుంది. ప్రతీ యేటా భాద్రపద అమావాస్య మొదలు ఆశ్వీయుజ శుక్ల అష్టమి వరకు తొమ్మిది రోజులు బతుకమ్మ పండుగ జరుపుకుంటారు. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు జీవన విధానానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగ వేళ తొమ్మిది రోజుల పాటూ రాష్ట్ర వ్యాప్తంగా ఊరూ వాడా ఎక్కడ చూసినా సందడే కనిపిస్తుంది. ఈ తొమ్మిది రోజుల పాటు మహిళలు రోజుకో విధమైన బతుకమ్మను పేర్చి ఆడిపాడుతారు.
పూలతో ముచ్చటగా బతుకమ్మలు తయారు చేసి అంతా కలసి ఆడిపాడతారు. ఎంగిలి పూల బతుకమ్మతో మొదలై సద్దుల బతుకమ్మతో సంబరాలు ముగుస్తాయి. తీరొక్క పూలను అందంగా స్తూపం, శంఖం, గోపురం ఆకారంలో అమర్చుకుంటారు. బతుకమ్మను ప్రధానంగా తంగేడు పూలు, గునుగు, గుమ్మడి, మందార, బంతి, చేమంతి, అడవి చామంతి,



గోరింట, బీర పువ్వులతో పేరుస్తుంటారు. ఈ ఏడాది బతుకమ్మ పండుగ అక్టోబర్ 2 నుంచి 10 తేదీ వరకు జరుపుకోనున్నారు. ఈ యేడు విస్తారంగా కురిసి చెరువులు కుంటలు నిండడంతో ఎక్కడ చూసిన అడవి పూలు అందంగా విరబూసి పలకరిస్తున్నాయి. తొమ్మిది రోజుల పాటు అమ్మవారికి సమర్పించే నైవేద్యాలకు అనుగుణంగా బతుకమ్మ పేర్లు కూడా ఉంటాయి. సద్దుల బతుకమ్మ చివరి రోజు పోయిరా బతుకమ్మ అంటూ వాటిని నీటిలో వదిలి ఆడవాళ్ళు అమ్మవారికి నమస్కారం చేసుకుంటారు. స్కూళ్లకు కూడా 2వ తేదీ నుంచి సెలవులు ప్రకటించారు. దీంతో ప్రజలు ముఖ్యంగా ఆడబిడ్డలు పల్లెలకు తరలి వెళతారు. దీంతో పల్లెల్లో పండగ వాతావరణం నెలకొననుంది.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999